

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 191 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, అక్టోబర్, 15 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


### కెనడాలోని దౌత్యవేత్తలకు

## రక్షణ లేదు: భారత్

- కెనడా నుంచి భారత్ దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించిన కేంద్రం
- భద్రత కల్పించే విషయంలో ట్రూడో ప్రభుత్వంపై నమ్మకం లేదన్న భారత్
- హైకమిషనర్, ఇతర దౌత్యవేత్తలు,అధికారులను వెనక్కి పిలిపించిన కేంద్రం



**న్యూఢిల్లీ,అక్టోబర్,14 :** కెనడాలోని భారత హైకమిషనర్, ఇతర దౌత్యవేత్తలను, అధికారులను వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రకటించింది. కెనడాలోని తమ దౌత్యవేత్తలకు రక్షణ లేదని, అందుకే వెనక్కి పిలిపించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. తమ దౌత్యవేత్తలకు భద్రత కల్పించే విషయంలో ప్రస్తుత కెనడా ట్రూడో సర్కార్పై తమకు నమ్మకం లేదని తెలిపింది. ఈ నేపథ్యంలో హైకమిషనర్ సహా దౌత్యవేత్తలు వెనక్కి వస్తున్నారు. ఖలిస్థాని ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో ఇటీవల భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను అనుమానితులుగా కెనడా పేర్కొంది. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది.

### ఆస్పత్రిలో చేరిన మాజీ సీఎం ఉద్ధవ్



**ముంబై,అక్టోబర్,14:** గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే సోమవారం రిలయన్స్ ఆసుపత్రిలో చేరారు. గతంలోఉద్ధవ్ ఠాక్రే యాంజియోప్లాస్టీ ద్వారా రక్తనాళాల్లో బ్లాకుల్ని తొలగించుకున్నారు.తాజాగా,మరోసారి సమస్యఉత్పన్నంకావడంతో అత్యవసరచికిత్సనిమిత్తం ఆస్పత్రిలో చేరారని,డాక్టర్లువైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.ఉద్ధవ్ఠాక్రే మే2016లోలీలావతి హాస్పిటల్లో యాంజి యోగ్రఫీ ప్రక్రియచేయించుకున్నారు. అంతకుముందు జూలై20, 2012న గుండె ఎనిమిది స్టెంట్లను అమర్చారు.

### ఫాక్స్కాన్ కంపెనీకి మౌలిక

## సదుపాయాలు కల్పిస్తాం...

- ఫాక్స్కాన్ కంపెనీని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- కొంగరకలాన్లోని ఫాక్స్కాన్ కార్యాలయానికి వెళ్లిన సీఎం, మంత్రి శ్రీధర్ బాబు
- సంస్థ చైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సీఎం





**హైదరాబాద్,అక్టోబర్,14, తెలంగాణ పత్రిక:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్కాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్లోని ఫాక్స్కాన్ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు వెళ్లారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ యాంగ్ లియూతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెట్టాలన్నారు.

#### 17న ఢిల్లీకి రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 17న ఢిల్లీకి వెళ్లనున్నారు. 17న ఢిల్లీలో సీడబ్ల్యుసీ వర్కింగ్ కమిటీ సమావేశం ఉంది. ఈ సమావేశానికి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఆయనతో పాటు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పార్టీ నేత వంశీచంద్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారు.

### ప్రొఫెసర్ సాయిబాబాకు

## తుది వీడ్కోలు..

**ఉద్యమ పాటలు, డప్పు చప్పుళ్ల మధ్య అంతిమయాత్ర**





**హైదరాబాద్,అక్టోబర్,14, తెలంగాణ పత్రిక:** పౌర హక్కుల నేత, ఉద్యమకారుడు, రచయిత, విద్యావేత్త, మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాకు పౌరహక్కుల నేతలు తుది వీడ్కోలు పలికారు. సోమవారం మధ్యాహ్నం మౌలాలి నుంచి ప్రారం భమైన అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున ప్రజలు,పౌర హక్కుల నేతలు, వామపక్షల నేత లు పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, పాటలు, నినాదాలతో ఆయనకు నివాళులు అర్పించారు. రాజ్యమే తనను చంపిందని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని పౌర హక్కుల నేతలు హోరెత్తించే నినాదాలతో ర్యాలీ సాగింది. యాత్ర అనంతరం ఆయన చివరి కోరిక మేరకు కుటుంబ సభ్యులు గాంధీ మెడికల్ కాలేజీకి పార్థివ దేహాన్ని అప్పగించారు. ఇప్పటికే ఆయన కళ్లను ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి డొనేట్ చేశారు.

### స్వయం ఉపాధి కోసం

## చేయూతనిస్తాం

- త్వరలో బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ: మంత్రి సీతక్క
- దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
- ఆన్లైన్ జాబ్ పోర్టల్లో రిజిస్టర్ చేసుకుంటే అర్హత ప్రకారం ఉద్యోగాలు
- నేరుగా మాకే..మీ సమస్యలను షేర్ చేయొచ్చు
- మెసేజ్ పాస్ చేస్తే చాలు సమస్యలు పరిష్కరిస్తాం
- పెండింగ్ లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టాం
- సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు
- చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సంక్షేమ నిధుల్లో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నాం
- ప్రైవేటు జాబ్ లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నాం
- ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాల్లోనూ వారికి రిజర్వేషన్లు పాటిస్తాం
- దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బడ్జెట్లో రూ.50 కోట్లు



**హైదరాబాద్,అక్టోబర్,14, తెలంగాణ పత్రిక:** బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని.. ఆన్లైన్ జాబ్ పోర్టల్లో రిజిస్టర్ చేసుకుంటే అర్హత ప్రకారం ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. డిసబిలిటీని దృష్టిలో పెట్టుకొని వారిని ముందుకు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. అవకాశాలను బట్టి ఏరంగంమీద మక్కువగా ఉంటే ఆరంగంలోకి వెళ్ళండి.. ఈ సందర్భంగా మహిళా సెక్రటేరియట్లో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్ను ఆవిష్కరించారు. నేరుగామాకే..మీ సమస్యలను షేర్ చేయొచ్చని తెలిపారు. మెసేజ్ పాస్ చేస్తే చాలు సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామన్నారు. చాల కాలంగా పెండింగ్లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలుపెట్టామన్నారు. సంక్షేమశాఖ డైరెక్టరేట్ హెల్ప్ లైన్లో10మందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ సంక్షే మం,విద్యా,ఉద్యోగరంగంలో దివ్యాంగులకు చేయూ తనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ నిధుల్లో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నా మని.. ప్రైవేటు జాబ్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాల్లోనూ వారికి రిజర్వేషన్లు పాటిస్తామన్నారు.

## ఆలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం: కిషన్రెడ్డి



**వరంగల్,అక్టోబర్ 14, తెలంగాణ పత్రిక:** దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ఆలయాల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. భద్రాచలం, రామప్ప, జోగులాంబ, బల్కం పేట ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కిషన్రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెయ్యి స్తంభాల మండపంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. "దేశ వ్యాప్తంగా 150 దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం. దేశభక్తి, సమాజంపై బాధ్యత పెంచుకోవాలి. అంకితభావం, చిత్తశుద్ధితో దేశాభివృద్ధికి కృషి చేస్తాం. మోదీ ప్రభుత్వ హయాంలోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చింది. అని కిషన్రెడ్డి పేర్కొన్నారు.

## రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో..?

**కాంగ్రెస్ ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఎక్కడ?: హరీష్**

**హైదరాబాద్,అక్టోబర్,14, తెలంగాణ పత్రిక:** ప్రభుత్వం ఎన్నికల హామీలను గాలికి వదిలిందని బీఆర్ఎస్ నేత హరీష్ రావు మండిపడ్డారు. రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటుండగా.. మంత్రులు మాత్రం కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదని, వారికి ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తాం అని తేదీలు పొడిగిస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో.. ఎం త ఇస్తారో ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు అనిమండిపడ్డారు. ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలు హామీలు ఇచ్చారని.. వాటిని ఇప్పుడు పట్టించుకోవడమే మానేశారని అన్నారు. నిరుద్యోగులకు ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని వారిని నిండా ముంచారని, వారికి కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదని హరీష్ రావు మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన 30 వేల ఉద్యోగాలనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాము ఇచ్చినట్టు గొప్పలు చెప్పుకుంటుందని, అంతకు మించి కాంగ్రెస్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. పైగా గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, రాతపరీక్షలు నిర్వహించి అన్ని ప్రక్రియలుపూర్తి చేస్తే..నియామక పత్రాలు మాత్రం ఇచ్చి తామే ఉద్యోగాలు ఇచ్చినట్టు గర్వపడటం సిగ్గుచేటని అన్నారు.



### ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ధ్వంసం మోండా మార్కెట్ లో టెన్షన్



**హైదరాబాద్,అక్టోబర్,14, తెలంగాణ పత్రిక:** సికింద్రాబాద్ మోండా మార్కెట్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. గీరాత్రి ఆలయంలో శబ్దం రావడంతో మేల్కొన్న స్థానికులు ముగ్గురిలో ఒకరిని పట్టుకుని దేహ శుద్ధిచేశారు. అనంతరం పోలీసులకు అప్పగి ంచారు. కేసు నమోదుచేసిన పోలీసులు పరారైన వారి కోసం గాలిస్తున్నారు. ఇక విషయం తెలుసుకున్న బీజేపీ, హిందూ సంఘాల కార్యకర్తలు నేటి ఉదయం ఆలయం వద్దకు భారీగా చేరుకున్నారు.

# యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు:

:రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖరాజన్న ఆలయ అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిభక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తాం

ఆలయానికి బంగారు తాపడం, వెండితో బయట పల్లకి ఉత్సవమూర్తుల తయారీకి ప్రణాళికలురాజన్న సన్నిధిలో మంత్రి మనవడి పుట్టి వెంట్రుకల కార్యక్రమంవేములవాడ ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని కుటుంబ సభ్యుల తో దర్శించుకున్న మంత్రి కొండ సురేఖ

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , తెలంగాణ పత్రిక అక్టోబర్ -14:**యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలో పర్యటించిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ , ఎస్పీ అఖిల్ మహజన్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు వందనం సమర్పించారు. వేములవాడ రాజన్న ఆలయం అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి ఆలయంలోకి స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వాదం మధ్యలో మంత్రి స్వామివారి దర్శనం చేసుకుని కోడే మొక్కులు చెల్లించారు. రాజన్న దేవాలయం సన్నిధిలో మనవడి పుట్టి వెంట్రుకల కార్యక్రమాన్ని మంత్రి కుటుంబ సభ్యుల తో పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాటా ్లడుతూ, రాజన్న దేవాలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, త్వరలోనే రాజన్న దేవాలయ అభివృద్ధి పై సీఎం స్థాయిలో అత్యున్నత సమావేశం జరుగుతుందని, శాస్త్రాల ప్రకారం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని రకాల వసతులను కల్పిస్తూ ఆలయ అభివృద్ధికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకున్నామని, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని అన్నారు.యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, యాదాద్రి ఆలయానికి 63 కేజీల బంగారంతో తాపడం ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయం వద్ద 65 కేజీల బంగారం 5000 కిలోల వెండి అందుబాటులో ఉందని వీటిని వినియోగించుకొని వేములవాడ ఆలయానికి సైతం బంగారు తాపడం, వెండితో పల్లకీలు, ఉత్సవ విగ్రహాలు రూపొందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు.అనంతరం మంత్రి బద్ది పోచమ్మ ఆలయంలో





అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఆలయ ఈ.ఓ. వినోద్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, అర్.డి. ఓ. రాజేశ్వర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సుభాష్ మృతి తీరని లోటు

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా శాఖ సంతాపం



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక )**హనుమకొండ సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రజ్యోతి క్రైమ్ రిపోర్టర్ నాయుకవు సుభాష్ అకస్మాత్తుగా గుండె పోటుకు గురై మృతి చెందారు. సుభాష్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి. వేణు మాధవ్, హనుమకొండ జిల్లా అద్యక్షులు కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య తీవ్ర సంతాపం తెలిపారు. గడిచిన రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుగా సుభాష్ అంకిత భావంతో పని చేశారని కొనియాడారు. జర్నలిస్టు యూనియన్ నాయకునిగా కొనసాగుతూనే పాత్రికేయునిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఆయన మృతి సమాజానికి, జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు.

## పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన

శివారెడ్డి జూవెల్లర్స్ అధినేత రంగాపురం శివారెడ్డి





**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) కొల్లాపూర్ అక్టోబర్ 14 :-** రేమద్దుల గ్రామానికి చెందిన గోకం వెంకటేష్ మిత్రుడు ఆహ్వానం మేరకు వారి కూతురు మొదటి జన్మదిన వేడుకకు శివారెడ్డి జ్యువెలర్స్ వనపర్తి అధినేత రంగాపురం శివారెడ్డి హాజరై చిన్నారిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. అనంతరం ఇటీవల విడుదలైన డీఎస్సీ (ఉపాధ్యాయ) ఫలితాలలో రేమద్దుల గ్రామానికి చెందిన గోకం ప్రియాంక గారు ఎస్జిటి ఉద్యోగం సంపాదించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన సందర్భంగా వారికి రంగాపురం శివారెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్ కలెక్టరేట్, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం శివ్వారం గ్రామానికి చెందిన రాజీ అంజన్న నిరుపేద అయిన తనకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ మందిర్‌లో పూజారిగా పనిచేస్తున్న మనీష్ కుమార్ మిశ్రా తనకు ఇంటి స్థలం ఉందని తనపై ఆధారపడిన కుటుంబ సభ్యుల పోషణ, పిల్లల సంరక్షణ కొరకు నిరుపేద అయిన తనకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ తన దరఖాస్తులో బెల్లంపల్లి పట్టణంలోని స్మశాన వాటిక, బజార్ ఏరియా, పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో రహదారులకు అడ్డంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేని రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎల్తపు శంకరయ్య తనకు %ళి%గ్రామ శివారులో పట్టాభూమి ఉందని, పట్టాదారు పాస్ పుస్తకంలో భూమి విస్తీర్ణం తక్కువగా నమోదు కావడంతో పాటు ఇతరుల పేరిట తప్పుగా రికార్డు అయి ఉందని, ఈ పొరపాటును సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల (గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ తనకు %ళి%గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, తనకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా సింగరేణి సంస్థ వారు ఆధీనంలోకి తీసుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి



కార్యక్రమంలో 18 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ప్రజా పాలన? ఆర్టీసీ బస్సులో అదనంగా చార్జీల మోత

డీకే మాదిగ భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) కొల్లాపూర్ అక్టోబర్ 14 :-** దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి పండుగకు వస్తున్న ప్రయాణికుల నుంచి అదనపు చార్జీలు వసూలు చేస్తున్న ఆర్టీసీ అధికారులు! అయితే యాక్చువల్ గా కొల్లాపూర్ నుంచి ఎక్స్ప్రెస్ లో హైదరాబాద్ కు వెళ్లాలన్న మినిమం చార్జీ 260 రూపీస్ అయితే ఆర్టీసీ ఎండి సజ్జనర్ చెప్పారని కండక్టర్లు ఎక్స్ట్రా చార్జీ పండగ సీజన్ కాబట్టి 390 రూపాయలు తీసుకోవడంలో ఆర్టీసీ అధికారుల ధోరణి అర్థమవుతుందని భారత రాష్ట్ర సమితి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో ఆర్టీసీ ఎండి అవలంబిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. అదే రకంగా చూసుకుంటే డీలక్స్ బస్సులు హైదరాబాదు నుంచి కొల్లాపూర్ కు రావాలన్నా కొల్లాపూర్ నుంచి హైదరాబాద్కు వెళ్లాలన్న మినిమం చార్జీ 280 రూపాయలు ఉండగా 420 రూపాయలు వసూలు చేస్తున్న వైనం అధనంగ తీసుకుంటున్న డబ్బులు 140 రూపాయలు తీసుకుంటూ ప్రజాపాలనలో ప్రజలను ఇబ్బంది పెడుతూ దౌర్జన్యంగా మాకు మా ఎండి చెప్పారని ఈ రకంగా వసూలు చేస్తుంటే ప్రజా పాలన అనుకోవాలో లేక ప్రజలను భక్షించే పాలన అనుకోవాలో? అర్థం కావడం లేదని డీకే మాదిగ



ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టి వాళ్లతో కూడా పండగ సీజన్ పేరుతో వాళ్ళ నెత్తిపై అదనపు చార్జీల గుదిబండ మోపారని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారని! ఈ రకంగా మళ్లీ దీపావళి పండుగకు అక్రమ వసూలు చేస్తే అదనంగా చార్జీలు పెంచితే నాగర్ కర్నూల్ జిల్లాలో వున్న ప్రతి డిపో ముందు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ధర్నాకు దిగాలని భారత రాష్ట్ర సమితి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీపావళి పండగకు ఇదే రకంగా జరుగుతే కొల్లాపూర్ బస్సు డిపో ముందు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ధర్నాకు దిగుతామని డీకే మాదిగ సరైన ప్రజాపాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నిర్మాణం సరే! దుండగులను గుర్తించి శిక్షించరా...!!

- మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి

-డిబిఎఫ్ ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)**గత రెండు రోజులు క్రితం దేశాయిపేట గ్రామంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగిందని, నిన్న అదే స్థలంలో పూలే విగ్రహాన్ని స్థానిక జిల్లా పోలీస్ యంత్రాంగం పునర్నిర్మాణం చేయడం దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) హర్షిస్తుందని, నిర్మాణం సరే, మరి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.దేశాయిపేట గ్రామంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఈ దేశంలో అట్టడుగు జాతులైన ఎస్సీ, ఎస్టీ బిసి వర్గాలకు విద్యను అంకురార్పణ చేసిన పుణ్య దంపతులు మహాత్మా జ్యోతి రావ్ సావిత్రీ బాయి పూలే అన్నారు. దేశంలో ఉన్న నిమ్న జాతి వర్గలకు చదువు నేర్పించి చదువుల తల్లి సావిత్రి బాయి పూలేగా, భారత దేశ తొలి ఉపాధ్యాయురాలు గా పేరొందారన్నారు. వారి త్యాగం వెలకట్టలేనిదన్నారు



.పూలే లాంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గు చేటన్నారు.దేశ వ్యాప్తంగా మహనీయులైన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న దండగులైన మానవ మృగాలను గుర్తించి కఠినంగా శిక్షించి, మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,పోలీస్ యాత్రంగాన్ని కోరారు.ఇలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## మైనర్లతో అక్రమంగా మద్యం తరలింపు..!

**తెలంగాణ పత్రిక కన్నాయిగూడెం/ములుగు అక్టోబర్ 14:**పాఠశాలకు వెళ్లి పుస్త కాలు చేతుల పట్టుకుని చదువుకునే వయసులో మద్యం సీసాల కాటన్లను ఓ మైనర్ బాలుడితో అక్రమంగా తరలిస్తు న్నారు. వైన్స్ నిర్వాహకులు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఉన్నటువంటి వైన్స్ షాపుల్లో అక్రమంగా మద్యం తరలింపు జోరుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారు. పుస్తకా లు, పెన్నులు పట్టుకొని చదువుకోవాల్సిన వయసులో ఓ మైనర్ బాలుడుతో మద్యం సీసాల కాట్లను మోయిస్తూ అక్ర మంగా తరలించేందుకు సిద్ధం చేస్తున్నారు. ఈ మధ్య కాలం లో బెల్ట్ షాపుల్లో మద్యం జోరుగా అధిక ధరలతో సమయ పాలన లెకుండా అమ్మడం వలన యువత అంత మద్యానికి బానిసలవుతు ఉపాధి సైతం కోల్పోతున్నారు. అక్రమ మద్యా న్ని ఖండించవలసిన



సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో ఉంటూ అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఆపలేక పోతున్నారాని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎస్సి ఏబిసిడి వర్గీకరణ ను కమిటీల పేరుతో కాలయాపన చేయద్దు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక)**రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ లలో మాదిగ జర్నలిస్ట్ లకు ప్రాధాన్యత కల్పించాలనీ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం స్టేట్ కమిటీ మెంబర్ పెండ్యాల సుమన్ కోరారు. పరకాల మండల కేంద్రంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యదర్శి కోడెపాక భాస్కర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం స్టేట్ కమిటీ మెంబర్ పెండ్యాల సుమన్ పాల్గొని మాట్లాడుతూఎస్సి వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విధ%శీ%గా వెంటనే ఎస్సి ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని ,కమిటీల పేరుతో కాలయాపన చేస్తే ఊరుకోమన్నారురాష్ట్ర%శీ%లో ఒక మాదిగ మంత్రి కూడా లేకపోవడం మాదిగల పై చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం అవుతున్నదన్నారుమాదిగ వర్గానికి ఒక్క మంత్రి పదవి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేసారు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ లలో



మాదిగ జర్నలిస్ట్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడికొండ పవన్ఒంటేరు రవి చంద్ర టౌన్ నాయకులు బొచ్చు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి ఆధ్వర్యంలో అలాయి బలయి కార్యక్రమం

తెలంగాణ పత్రిక ప్రతినిధి వట్టిపల్లి అక్టోబర్(14) ఆందోల్ నియోజకవర్గం లోని తార్దాన్ పల్లి ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నియోజకవర్గం నుండి ప్రజలు తరలి వచ్చారు ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ కార్యకర్తలను ఆత్మీయ ఆలింగనం చేసుకొని బంగారం (జంబి) పెట్టి కార్యకర్తలను ఎంతో ప్రేమగా ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు ఇలా నియోజకవర్గ ప్రజల్ని కలుసుకోవడం ఇలా ప్రజల్లో మమేకమై ఉండడం ఎంతో సంతోషంగా ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ చెప్పుకొచ్చారు



## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సోమవారం రోజున సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వాటిని పరిష్కరించాలని వివరించారు. దరఖాస్తుల పరిష్కారంలో జ్యాపం వద్దని స్పష్టం చేశారు. ఆయా శాఖలకు రెవెన్యూ శాఖకు 27, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 4, ఉపాధి కల్పన శాఖకు 3, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ శాఖ, నీటి పారుదల శాఖకు రెండు చొప్పున, ఎంపీడీఓ తంగళ్లపల్లి, ఎల్లారెడ్డి పేట, సర్వే, అటవీ శాఖ, ఎల్ డీ ఎం, మున్సిపల్ సిరిసిల్ల, ఎక్సైజ్ శాఖ, డీ సీ ఎస్ ఓ, డీ ఎస్ సీ డీఓ, సెస్ శాఖలకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక

## సంపాదకీయం

### అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడులు..!

అంతరిక్ష రంగంలో ప్రైవేటు పెట్టుబడు లను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిరుడు నిర్ణయించింది. పర్యవసానంగా 2020లో 54 స్టార్టప్‌లుండగా ఇప్పుడవి 200కు చేరుకున్నాయి. మన దేశం మాత్రమే కాదు... లాభదాయకమని తేలడంతో పలు దేశాలు సైతం అంతరిక్ష రంగ పెట్టుబడులపై శ్రద్ధ పెడుతున్నాయి. ఆ రంగాన్ని విస్తరించ టానికి కృషి చేస్తున్నాయి. వచ్చే పదేళ్లలో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 18 లక్షల కోట్ల డాలర్లకు చేరవచ్చని ఆమధ్య వరల్డ్ ఎకనామిక్ ఫోరం లెక్కేసింది. పెట్టుబడుల రీత్యా మన అంతరిక్ష రంగం ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో ఉంది. అంతిమంగా అతి పెద్ద విజయం సాధించటానికి ముందు తప్పులు దొర్లటం అతి సహజమనీ, ఏ విజయానికైనా ఇలాంటి చరిత్రే ఉంటుందనీ ప్రముఖ అణు శాస్త్రవేత్త నీల్స్ బోర్ ఎప్పుడో చెప్పారు. మన అంతరిక్ష రంగం కూడా ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. 1975లో ఆర్యభట్ట ఉప గ్రహ ప్రయోగం తర్వాత మన అంతరిక్ష కార్యక్రమం పట్టాలెక్కడానికి పదేళ్లు పట్టిందంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఏ సమస్య అయినా అత్యంత క్లిష్టమైనదని చెప్పడానికి రాకెట్ సైన్స్‌తో పోలుస్తుంటారు. ఒక రాకెట్ అంతరిక్షంలోకి దూసుకుపోవాలన్నా, నిర్దిష్ట కక్ష్యలో ఉపగ్రహాన్ని ఉంచాలన్నా ఎన్నో సూక్ష్మ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. సాంకేతికంగా రాకెట్‌లోని వ్యవస్థలూ, ఉప వ్యవస్థలూ ఒకదానితో ఒకటి సమన్వయం చేసుకోవాలి. చిన్న లోపమైనా చోటుచేసుకోకూడదు. ఒక ఉపగ్రహాన్ని పంపటానికే ఇంత సంక్లిష్ట ప్రక్రియ అవసరం కాగా, ఒకేసారి బహుళ ఉపగ్రహాలను ప్రయోగించటం అంటే మాటలు కాదు. ఇస్రో ఇలాంటి విన్యాసాలను అవలీలగా పూర్తి చేయగలిగిందంటే దాని వెనకున్న దశాబ్దాల కృషి సామాన్యమైనది కాదు. పైగా అగ్రరాజ్యాలు ఉపగ్రహాలనుపంపటానికి వసూలు చేసే సొమ్ముతో పోలిస్తే ఇస్రో ధర ఎంతో చవక. అందువల్లే అనేక దేశాలు తమ ఉపగ్రహాల ప్రయోగానికి ఇస్రోను ఎన్నుకుంటున్నాయి. వేరే అంతరిక్ష ప్రయోగ సంస్థలతో పోలిస్తే ఇస్రో చేసే వ్యయం అతి తక్కువ. మన దేశం గత దశాబ్దంలో 1,300 కోట్ల డాలర్లు వ్యయం చేయగా 6,300 కోట్ల డాలర్ల ఆదాయం రావటం ఇందుకే. 2014లో ఈ ఆదాయం కేవలం 3,800 కోట్ల డాలర్లని గుర్తుపెట్టుకుంటే మనవాళ్లు సాధించిన ఘనతేమిటో అర్థమవుతుంది. అంతరిక్ష పరిజ్ఞానం మన నిత్య జీవితంతో అనేక రకాలుగా పెనవేసుకుపోయింది. టెలికాంరంగం ప్రస్తుతం 6జీ వైపుగా అడుగులేస్తున్నదంటే అది మన ఉపగ్రహాల సమర్థత వల్లనే. రిసోర్స్ శాట్, కార్టోశాట్ వంటివి పంట భూమి స్వభావం, మట్టిలో తేమ శాతం, పంటల తీరుతెన్నులు తది తర అంశాల్లో ఎప్పటికప్పుడు రైతుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నాయి. వారు తగిన ప్రణాళికలు రూపొందించుకునేందుకు, సరైన నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడి సాగు దిగుబడిని పెంచటానికి దోహదం చేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అప్రమత్తం చేయటానికి, ఏదైనా అనుకోని దుర్ఘటన సంభవిస్తే తక్షణం సహాయ సిబ్బంది రంగంలోకి దిగటానికి ఉపగ్రహాలు సమాచారమిస్తున్నాయి. నిత్యం దేశంలో 8 లక్షలమంది మత్స్యకారులు ఈ ఉపగ్రహాలు అందించే సమాచారంతో లబ్ధి పొందుతున్నారు. పట్టణప్రాంత ప్రణాళికలకూ, మౌలిక సదుపాయాల పర్య వేక్షణకూ ఇస్రో పంపిన ఉపగ్రహాల సమాచారం ఉపయోగపడుతోంది. ఇస్రో అంతరిక్ష రంగ కార్య కలాపాలను రానున్నకాలంలో మరింత విస్తృతం చేయదల్చుకుంది. ప్రపంచ అంతరిక్ష రంగ ఆర్థిక వ్యవస్థలో ఇస్రో వాటా ప్రస్తుతం 2 శాతం. దీన్ని 2034 నాటికి 10 శాతానికి పెంచాలన్నది ఇస్రో లక్ష్యం. అంతరిక్ష సాంకేతికతల్లో స్వావలంబన సాధించే దిశగా ఇప్పటికే అనేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఉపగ్రహాలకు అవసరమైన హార్డ్‌వేర్ కోసం విదేశాలపై ఆధారపడవలసి వస్తున్నది. ఆ విషయంలో సాగుతున్న పరిశోధన, అభివృద్ధి పర్యవసానంగా ఇప్పటికే ఎన్నో కొత్త సాంకేతికతలు అందుబాటులోకొచ్చాయి. అయితే అంతరిక్షంలో ఆధిపత్యాన్ని సాధించి అందరినీ శాసించేందుకు ఇప్పటికే అమెరికా తన ప్రయత్నాలు తాను చేస్తోంది. తనకు అనుకూలంగా అంతర్జాతీయ అంతరిక్ష న్యాయనిబంధనలు రూపొందేలా పావులు కదుపుతోంది. కనుక మనం అప్రమత్తంగా ఉండటం, అందుకు తగిన వ్యూహ రచన చేయటం ముఖ్యం. ఇస్రో ఏర్పడిన ఈ అర్ధ శతాబ్దపు కాలంలో ఆ సంస్థ చేసిన కృషి అసాధా రణమైనదీ, అనుపమానమైనదీ. దాన్ని మరింత విస్తృతపరుచుకుంటేనే గగనవీధుల్లో విజయపరంపర నిరంతరం సాగుతుంది. అంటే మన జీడీపీ వృద్ధిలో ఇస్రో పాత్ర ఎనలేనిదన్న మాట. ఈ రంగం నానాటికీ విస్తరిస్తోంది. అవసరాలు పెరుగుతున్న కారణంగా అవకాశాలు కూడా ఊహకందని రీతిలో విస్తరిస్తున్నాయి. మన అంతరిక్ష రంగంలో ప్రత్యక్షంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో 96,000 మంది సిబ్బంది పనిచేస్తుండగా... మొత్తంగా లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారు. రానున్న కాలంలో ప్రైవేటు రంగ పెట్టు బడులు మరింతగా పెరిగే అవకాశాలున్నాయన్న అంచనాలను గమనిస్తే మున్ముందు ఉద్యోగావ కాశాలు ఏ స్థాయిలో ఉండబోతున్నాయో ఊహించవచ్చు..!

# కుల గణనకు గ్రీన్ సిగ్నల్..!!

**-రెండు మాసాల్లో పూర్తి చేయాలని ఆదేశాలు**
**-బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీల కులగణన**
**-జనవరిలో స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)** రాష్ట్రంలో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ కుల గణన సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. దీంతో స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహులు ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నారు. దసరా పండుగ ఒక్కరోజు ముందే ప్రభుత్వం కులగణన సర్వేకు సంబంధించి జీవో నంబర్ 18 విడుదల చేయడంతో ఆశావహుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. దసరా పండుగ రోజున తమ ప్రాభవాన్ని చాటుకునేందుకు గ్రామాల్లో పెద్దఎత్తున తమ ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అందరి దృష్టిని ఆకర్షించే విధంగా దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంతేగాకుండా తమ అనుచర గణానికి దావత్‌లు ఇవ్వడంతో పాటు ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నారు. బీసీ కులగణన చేయనిదే గ్రామ పంచాయతీ ఎన్నికలను గానీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను గానీ నిర్వహించ వద్దని ప్రతిపక్ష బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీలతో పాటు బీసీ సంఘాలు సైతం పట్టుబట్టాయి. అంతేకాకుండా ఈ విషయమై బీసీ సంఘం నాయకులు హైకోర్టును సైతం ఆశ్రయించారు. హైకోర్టు కూడా బీసీ కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించింది. కోర్టు సూచనల మేరకు ప్రభుత్వం కూడా కుల గణన పూర్తయిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని భావించింది. బీసీ కుల గణనపై రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తేదీన జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టింది. అయితే బీసీ కుల గణనపై ఆయా రాష్ట్రాల్లో అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ అధికారులను పంపించింది. అధ్యయనం చేసిన వివరాలను ప్రభుత్వానికి అప్పగించడంతో కుల గణనకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రణాళిక శాఖకు బాధ్యత అప్పగింత..కుల గణన బాధ్యతను ప్రణాళిక శాఖకు అప్పగించింది. కుల గణన పూర్తయ్యే వరకు ప్రణాళికా శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనున్నది. బీసీ కుల గణనతో పాటు ఎస్సీ, ఎస్టీల, ఇతర వెనుకబడిన వర్గాల కులాల సర్వేని కూడా చేపట్టాలని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. సామాజిక, ఆర్థిక పరమైన స్థితిగతులే కాకుండా విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లోనూ సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ సర్వేను 60 రోజుల్లో పూర్తిచేయాలని ఆ జీవోలో పేర్కొంది. అయితే సర్వేకు సంబంధించిన మార్గదర్శకాలు ఇంకా విడుదల కాలేదు. ఈ సర్వేకు ప్రణాళిక సంఘం నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖల అధికార యంత్రాంగాన్ని, సిబ్బందిని వినియోగించుకోవలసి ఉంటుంది. ఒకటి, రెండు రోజుల్లో దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు వెలువడే అవకాశాలు ఉన్నాయని జిల్లా ప్రణాళిక సంఘం అధికారి గంప రవీందర్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన పూర్తయింది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల జోలికి వెళ్లలేదు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు




కొనసాగుతున్నాయి. బీసీ కుల గణన అడ్డంకిగా మారడంతో ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించలేదు. కానీ ఎన్నికల నిర్వహణకు అన్ని రకాలుగా ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే అసెంబ్లీ ఓటర్ల జాబితాలను అనుసరించి గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా గతనెల 29వ తేదీ నాటికి తుది జాబితాలను సిద్ధం చేసింది. ఈ ఎన్నికల్లో ఓటర్ జాబితాలను తయారు చేయడం ప్రధానం కావడంతో ఆ ప్రక్రియను పూర్తి చేశారు. కుల గణన సర్వే పూర్తికాగానే వాటి ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను ఖరారు చేసిన అనంతరం ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈ సర్వే ప్రక్రియ డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తికానున్నది. అప్పటివరకు ప్రభుత్వానికి ఆయా కులాల స్థితిగతులపై ఒక అవగాహన రానున్నది. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం కుల గణన సర్వేకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ సర్వే ఎప్పుడు చేపడుతారా అని ఎదురుచూస్తున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, వివిధ వర్గాల ప్రజలకు ఊరట లభించింది.

# ఎస్సీ వర్గీకరణకై కమిటీ వేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**-దండోరా సీనియర్ నాయకులు**
**ముదిగొండ ఎల్లేష్ మాదిగ**

**తెలంగాణ పత్రిక దేవరకొండ అక్టోబర్ 14**తెలంగాణ రాష్ట్రంలో 60 రోజులలో ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ కమిషన్ కమిటీ చైర్మన్ కు మరియు అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని దండోరా సీనియర్ నాయకులు ముదిగొండ ఎల్లేష్ మాదిగ అన్నారు. 60 రోజులలో వర్గీకరణ జరిగితే మాదిగ , మాదిగ ఉప కులాల భవిష్యత్తు తరాల బిడ్డలు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటారని అన్నారు. 30 ఏళ్ల పోరాటం, జైలు జీవితాలు, ఆత్మ బలిదానాలు, జీవితాలను త్యాగం చేసి పోరాడిన బిడ్డలు మాదిగ జాతి భవిష్యత్ తరాలకు అభివృద్ధిని అందించటానికి మాదిగ బిడ్డలు చేసిన పోరాటం చరిత్రలో మరువలేనిదని అన్నారు,జనాభా తమాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కులాలలో మెజార్టీ కులం మాదిగ మరియు మాదిగ ఉపకులాలు కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో మేము ఎంత జనాభా ఉన్నమో లెక్కలు తీసి మాకు అంత వాటా ఇవ్వాలని అని అన్నారు. అదేవిధంగా మాకంటే కింద ఉన్న కులాలు డక్కలి, సింధు, మాస్టి , బెడ బుడగ జంగాలు, ఇంకా ఎన్ని కులాలు ఉన్నాయో లెక్కలు తీసి వారు ఎంత జనాభా ఉంటే వాళ్లకు అంత వాటా వచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ కమిషన్ కమిటీ నిర్ణయం తీసుకోవాలని అన్నారు.ఈ ప్రక్రియ పంజాబ్ రాష్ట్రంలో జరిగింది, అదేవిదంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా అలాగే అమలు చేయాలని ముఖ్యమంత్రి ని, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ కమిషన్ కమిటీని కోరుతున్నామని అన్నారు , భారతదేశంలో నిజంగా దళిత సామాజిక వర్గంలో కొన్ని కులాలు ఆర్థికంగా రాజకీయంగా ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందలేదని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో దేశంలో పెద్ద సంఖ్యలో దళిత వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారతదేశంలో అత్యధిక లోక్ సభ స్థానాలు గెలుచుకొని మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు,పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలంటే మెజార్టీ సభ్యులు బిజెపి ఎంపీలే ఉన్నారు కాబట్టి వర్గీకరణ బిల్లు పెట్టడం చాలా సులభమైన అంశం అని అన్నారు, పార్లమెంట్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వర్గీకరణ జరిగితే రెండు రాష్ట్రాల వరకే న్యాయం



జరుగుతుందని అన్నారు, దేశంలో మిగతా రాష్ట్రాలలో దళిత సామాజిక వర్గంలో వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు, కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సభలో సమావేశాలలో ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని కోరారు, పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవ ఆమోదం జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ ,సామాజిక సమస్యలపై నిరంతరం శాసనమండలిలో ప్రస్తావిస్తాను

**- నల్లగొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**తెలంగాణ పత్రిక సూర్యాపేట అక్టోబర్ 14బీ** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం సోమవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి నల్లగొండ ఖమ్మం- వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గత ఎమ్మెల్సీగా పనిచేసిన పీరియడ్లో సామాజిక స్పృహ గల సంఘం గా యుటిఎఫ్ తో కలిసి నల్లగొండ జిల్లాలో యురేనియం తవ్వకాల గూర్చి శాసనమండలలో ప్రస్తావించానని ,పాఠశాలల్లో పరిశుభ్రత నిర్వహణకుపారిశుధ్య కార్మికుల కోసం పదేపదే ప్రస్తావించడం వలన వారి నియామకం జరిగిందని, శాసనమండలిలో క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తున్నానని ,అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక తరగతులు ప్రవేశపెట్టే విధానాన్ని కౌన్సిల్లో వ్యతిరేకించానని తెలిపారు . ఉపాధ్యాయ ఉద్యమం బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలని ,ఈ కుబేరులో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ,రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సి లో 30% పెరుగుదల లో తన కృషి ఉందని చెప్పారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే అమలుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ లను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె యాకయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్




రెడ్డి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శులు ఆర్ దామోదర్, ఎన్ నాగేశ్వరరావు, వీ రమేష్ ,సిహెచ్ రమేష్ ,డీ లాలు, కే పాండురంగ చారి , ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్ సాంబయ్య, సభ్యులు టిపి జనార్దన్ రావు ,ఆర్ శ్రీను, చందా శ్రీనివాసరావు, ఆర్ శ్రీనయ్య, శోభ, పి అభినవ్, బి ఆనంద్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):-** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం శివ్వారం గ్రామానికి చెందిన రాజశ్రీ అంజన్న నిరుపేద అయిన తనకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ మందిర్ లో పూజారిగా పనిచేస్తున్న మనీష్ కుమార్ మిశ్రా తనకు ఇంటి స్థలం ఉందని తనపై ఆధారపడిన కుటుంబ సభ్యుల పోషణ, పిల్లల సంరక్షణ కొరకు నిరుపేద అయిన తనకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ తన దరఖాస్తులో బెల్లంపల్లి పట్టణంలోని స్మశాన వాటిక, బజార్ ఏరియా, పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో రహదారులకు అడ్డంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేని రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎల్తపు శంకరయ్య తనకు గ్రామ శివారులో పట్టాభూమి ఉందని, పట్టాదారు పాస్ పుస్తకంలో భూమి విస్తీర్ణం తక్కువగా నమోదు కావడంతో పాటు ఇతరుల పేరిట తప్పుగా రికార్డు అయి ఉందని, ఈ పొరపాటును సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ తనకు గ్రామ



శివారులో పట్టా భూమి ఉందని, తనకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా సింగరేణి సంస్థ వారు ఆధీనంలోకి తీసుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగం పొందిన వారికి. ఘన సన్మానం

తెలంగాణ పత్రిక కోటగిరి కోటగిరి మండల కేంద్రంలోని డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయులుగా ఉత్తీర్ణత సాధించి హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులుగా నియామక పత్రాన్ని పొంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన పేగు జగన్ గడ్డం సాయికుమార్ నాగేశ్వరరావు అభ్యర్థులకు మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ ఏఎంసి ఉపాధ్యక్షులు అనిల్ కులకర్ణి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ శాఖలలో ఉద్యోగులను భర్తీ చేయుటకు కంకణం కట్టుకుందని వారు అన్నారు. మిగిలిన శాఖలలో భర్తీల కోసం నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు పొందే దిశగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిలు శీను విజయ్ లాలయ్య గంగారం పండు కృష్ణా శ్రీకాంత్ శివా నవీన్ సాయి సుధాకర్ అరవింద్ లాలయ్య చింటూ పోశెట్టి కిరణ్ లక్ష్మణ్ నితిన్ సాయికుమార్ అబ్బయ్య భూమయ్య తదితరులు పాల్గొన్నారు



# మల్లన్న సాగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయండి

### సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక:)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నివాసముంటున్న మల్లన్న సాగర్ నిర్వాసితుల ఆర్అండ్ఆర్ కాలనీలో కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి పేర్కొన్నారు. సోమవారం ఆయన గజ్వేల్ లోని స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఊరు, వాడ, ఎద్దు, వ్యవసాయం వదిలి ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో నిర్వాసితులకు కాలనీ ఏర్పాటు చేసి అందులో వదిలి పెట్టారని ఆయన అన్నారు. నిర్వాసితులు నివాసముంటున్న కాలనీలలో కనీస సౌకర్యాలు లేవని ఆయన చెప్పారు. ఎనిమిది గ్రామాలు, ఆరు మధిరె గ్రామాలు, పదివేల ఐదు వందల జనాభా నివాసముంటున్న మల్లన్న సాగర్ కాలనీలకు కనీసం స్మశాన వాటిక లేకపోయిందన్నారు. కాలనీలో మృతి చెందిన వారిని అక్కడున్న గుట్టల్లో దహనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక స్మశాన వాటికను కూడా ప్రభుత్వం నిర్మించకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వాసితులకు అన్ని హామీలు నెరవేస్తామని, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఏడాది కాలంగా మల్లన్న సాగర్ నిర్వాసితులను పట్టించుకోవడం లేదన్నారు. అంతే కాకుండా మల్లన్న సాగర్ నిర్వాసితులు నివాసముంటున్న గ్రామాలకు గజ్వేల్ పట్టణం నుండి బస్సులు రావడం లేదన్నారు. కాలనీలో ఎక్కడ కూడా బస్టాండ్లు నిర్మించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు, కాలినడక, ఆటోలు ద్వారా గజ్వేల్ కు చేరుకుంటున్నారని చెప్పారు. గజ్వేల్ పట్టణానికి మూడు కిలోమీటర్ల పైగా దూరంగా ఉంటుందని ఆయన అన్నారు. వెంటనే మల్లన్న సాగర్ లో బస్టాండ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎండకు, వానకు, చలికి



రోడ్డుపైనే నిలబడి ఆటోల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రి మల్లన్న సాగర్ నిర్వాసితుల కాలనీకి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యలపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి,గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ సీఎం కేసీఆర్, పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, అధికార కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ విషయంలో స్పందించాలని కోరారు. అంతేకాకుండా పూర్తి స్థాయిలో ప్యాకేజీ వచ్చే విధంగా చూడాలన్నారు. చాలామందికి ఫ్లాట్ ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. మల్లన్న సాగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక సదు పాయాలను సమకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## పిడుగుపాటుకు ఎద్దు మృతి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ (14) సంగారెడ్డి వట్టిపల్లి,:** వట్టిపల్లి మండల్ మరవెల్లి గ్రామంలో పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది చింతల గట్టు సంగమేశ్వర్ అనే రైతు యొక్క ఎద్దు పిడుగుపాటుకు గురై మృతి చెందిన సంఘటన మరవెల్లి గ్రామంలో చోటుచేసుకుంది కొడుకులా చూసుకున్న ఎద్దు పిడుగుపాటుకు మృతి చెందడంతో రైతు ఎంతో బాధ వ్యక్తం చేస్తున్నాడు వ్యవసాయంలో నాకు ఎంతో తోడుగా ఉండే ఎద్దు ఇలా పిడుగుపాటుకు మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నాను అని రైతు సంగమేశ్వర్ బాధపడుతున్నాడు ఇలా అకాల వర్షంతో పంటలు పాడవుతున్నాయి అందులోనూ ఇప్పుడు ఎద్దు మృతి చెందడంతో రైతు సంగమేశ్వర భావపు ద్రఖానికి గురయ్యాడు

# రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

### - ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి
### - సన్న రకం దాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్
### -గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి





**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించిందని, అన్నదాతలు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం అహ్మదీపూర్ లో వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగానే సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించిందని, ఈ సీజన్ నుండే బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు దాన్యాన్ని విక్రయించాలని, కేవలం వారం రోజులలోపే రైతుల ఖాతాలలో సర్కార్ ధాన్యం డబ్బులు వెయ్యనున్నట్లు చెప్పారు. గ్రేడ్ ఏ వరి ధాన్యానికి రూ.2320, సాధారణ ధాన్యం రకానికి రూ.2300 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, ఆర్ఐ సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామాగౌడ్, ఏపిఎం దుర్గాప్రసాద్, సెక్రటరీ కుమారస్వామి, సీసీ పుష్పలత, ఎఫ్పిసి రవీందర్ చారి, కరుణాకర్ నాయకులు అంజాగౌడ్, శివారెడ్డి, ప్రభాకర్, సుఖేందర్ రెడ్డి, బాలరాజు గౌడ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

### గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 16 ఫిర్యాదులు స్వీకరణ
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:** రాజన్న సిరిసిల్ల జిల్లా పట్టణంలోని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా



నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## తెలంగాణ జేఏసీ,ఈ జెఎసి తలపెట్టిన మహాధర్నాని
# విజయవంతం చేయాలంటూ వినతి పత్రం అందజేత

### - స్టేట్ జేఏసీ కో చైర్మన్ చింత ఎల్లయ్య

**తెలంగాణ పత్రిక సూర్యాపేట అక్టోబర్ 14 :** సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలం వట్టికంపాడు లో సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో 17 వ,తారీఖున వరంగల్ మహాధర్నాను విజయవంతం చేయలంటూ 400/220/132/ఏడిఈ ఖాదర్ కు వినతిపత్రం అందజేశారు. ఆర్టిజన్లు 15 నుండి 20 సంవత్సరాలు రాత్రి,పగలు తేడా లేకుండా సబ్ స్టేషన్లలో 180 ఫీట్లు లైన్స్ టవర్లు మీద సిబిడి లైన్స్ ప్రాణాలతో చెలగాటం ఆడుతూ పాములు కరిచిన తేలు కరిచిన భాదలు భరిస్తూ ఇంటికి చేరుకుంటామో లేదో తెలియని పరిస్థితి లో డ్యూటీలు చేస్తున్నాం ఈ ఒక్క అవకాశం మన బతుకులు మారాలంటే మనం ఆర్టిజన్లం అందరం వరంగల్ ఎన్పీడీసీఎల్ సీఎండి ఆఫీస్ ముట్టడి చేసి మనకు హక్కులు మనం కన్వర్షన్ సాధించుకునేంతవరకుపోరాటం చేస్తూ నాతోటి కార్మికులు అక్కాచెల్లెళ్లు అన్నా తమ్ముళ్లు కలిసి ఇట్టి వరంగల్.ఎన్పీడీసీఎల్ .సీఎండీ ఆఫీస్ వరంగల్ మహాధర్నాన్ని చివరి అవకాశం జేఏసీగా ఏర్పడి మన సమస్యలు మనం సాధించుకునే వరకు పోరాడి మహాధర్నాన్ని అత్యధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ జేఏసీ ఈ జెఎసి తలపెట్టిన మహాధర్నని కార్మికులందరూ విజయవంతం చేయాలని స్టేట్ జేఏసీ కో చైర్మన్ చింత ఎల్లయ్య, ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమం లోఎన్ .మోహన్, బి మల్లయ్య,బిశివాజీ, ఎన్ అంజయ్య,డి శ్రీను,ఎండీ . జహంగీర్,నాగరాజ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కంఠమేశ్వర బోనాల పండుగకు
# హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్

**నర్సంపేట అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి)** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం శనిగరం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కంఠమేశ్వర స్వామి బోనాల పండుగకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామంలోని గీత కార్మికులు తెల్లని దోతి, తెల్లని బనియన్, తువ్వాల ధరించి కొత్త బిందెలో పరి శుభ్రమైన నీరు పోసి తలపై ఎత్తుకొని, మహిళలు పసుపు చీర ధరించి ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో శ్రీ కంఠ మేశ్వర ఆలయానికి పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. ఆలయంలో శ్రీ కంఠమేశ్వర -సూరమాంబ, రేణుక ఎల్లమ్మ, జమదగ్ని, వనం వైనమ్మలకు భక్తులు జాలాభిషేకం నిర్వహించడంజరిగింది. అనంతరం గీత కార్మికులు కుటుంబ సభ్యులు, బంధువులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు,మాజీ ఎం పిపి. కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ ఉప సర్పంచ్ బూర కృష్ణ గౌడ్, కమిటీ సభ్యులు చిర్ర రమేష్ గౌడ్, పొన్నం రవి గౌడ్, కక్కెర్ల శ్రీ దర్ గౌడ్, కొలగాని జంపయ్య గౌడ్, ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్, అనంతుల సాంబయ్య గౌడ్, గండు చంద్ర మోహన్ గౌడ్, బూర రాజగౌడ్,, అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్, పెరుమాండ్ల శ్రీ రాం గౌడ్ , మాజీ సర్పంచ్ ఊటుకూరి లక్ష్మి -అశోక్ గౌడ్, పెరుమాండ్ల సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ అమలుకై ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయడం

### కామారెడ్డి జిల్లా రూసేగం భూమయ్య మాదిగ

**బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక (అక్టోబర్ 14)** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు కార్యదర్శి జినక స్వామి అధ్యక్షతన స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మాదిగ మాట్లాడుతూ.ఎస్సీ ల ఏబిసిడి వర్గీకరణ అమలు కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. కానీ %ాజ% వర్గీకరణ అంశం పూర్తి అయ్యేవరకు ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని నిండు అసెంబ్లీలో చెప్పి ఎన్ని అడ్డంకులు ఎదురైనా మాదిగ జాతికి అండగా ఉంటానని హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం మాదిగ,మాదిగ ఉప కులాలకు ఎలాంటి అన్యాయం జరగకుండ ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ నియామకాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా ఉన్న ఈ కమిటీ అన్ని జిల్లాలలో అధ్యయనం చేసి ఎస్సీ స్థితిగతుల పైన సమగ్ర సర్వే నిర్వహించి అన్ని %ాజ% లో వున్న అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా సభ్య కమిషన్ చొరవ తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కంతి పోచిరం మాదిగ,రాష్ట్ర మహిళా వర్కింగ్ అధ్యక్షురాలు పోసాని అక్క,నిజామాబాద్ టౌన్ అధ్యక్షులు సుధాకర్ మాదిగ,నర్సింగరావు మండల అధ్యక్షులు సర్వగల రవీందర్ మాదిగ,నిజామాబాద్ నగర అధ్యక్షురాలు సమాధాన కమిటీ అనిత గంగమని,సాయిలు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సామాజిక బాధ్యతగా నిరుద్యోగులకు శిక్షణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి, మందమర్రి అక్టోబర్ 14:** -రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు సింగరేణి యాజమాన్యం స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చు దిశగా, సామాజిక బాధ్యతగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తుందని ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రంలో సింగరేణి ఏరియా సిఎస్ఆర్, రీజనల్ డైరెక్టరేట్ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రినర్షిప్ (ఆర్డీఎస్డిఇ), హైదరాబాద్ ఆద్వర్యంలో కంప్యూటర్, డిటిపి కోర్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంప్యూటర్, డిటిపి కోర్సును ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఈ అండ్ ఎం డిజిఎం వై వెంకటరమణ, జిఎంవిటిసి మేనేజర్ శంకర్, జిఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, కంప్యూటర్ శిక్షకులు బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.




## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న
# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)** వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని కేంద్ర బొగ్గు గనుల మంత్రి గంగపురం కిషన్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి ఆలయ కార్య నిర్వహణాధికారి శేషభారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరా చార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం అమ్మవారికి ప్రదక్షణ చేసి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చకులు, వేద పండితులు మంత్రి కిషన్ రెడ్డి కి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రములు బాహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం ఈ.ఓ, సిబ్బంది అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ, గంట రవికుమార్, డాక్టర్ విజయ చందర్, డాక్టర్ కాళీప్రసాద్, కీర్తి రెడ్డి, మర్తినేని ధర్మా రావు, కొండేటి శ్రీధర్, సత్యపాల్ రెడ్డి, ప్రొఫెసర్ సీతారాం నాయక్ తదితరులు వున్నారు. ఈ రోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఐఏఎస్ అధికారులు తదితరులు ఉన్నారు.





# హరీష్ రావును కలిసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్తా

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక:)** విజయ దశమి (దసరా) పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును సోమవారం గజ్వేల్ ప్రెజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్తా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన హరీష్ రావుకు జమ్మి ఆకును అందజేసి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ గుప్తా తదితరులు ఉన్నారు.



# ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ధరణి దరఖాస్తుల పై రివ్యూ**
**నిర్వహించినహో జిల్లా కలెక్టర్**






**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-14 (తెలంగాణ పత్రిక):**ధరణి దరఖాస్తులను తహసీల్దారులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధరణి దరఖాస్తులు, ఎల్.ఆర్.ఎస్ వంటి పలు అంశాల పై అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని, మండలాలలో పెండింగ్ ధరణి దరఖాస్తుల సంఖ్య సింగల్ డిజిట్ దాటకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధరణి ద్వారా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులు క్లియర్ చేయాలని పెండింగ్ పెట్టవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఖర్చుల ప్రతిపాదనలు అందజేస్తే వెంటనే నిధులు మంజూరు చేస్తామని, ప్రభుత్వ భూములకు ఫెన్సింగ్ త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మండలాల పరిధిలో ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, త్వరితగతిన భూ క్రమబద్ధీకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, వి.హనుమ నాయక్, తహసిల్దారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు లో విచ్చలవిడిగా గంజాయి సేవనం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)** ఓరుగల్లులో యువత గంజాయి మత్తులో తేలియాడుతోంది. గంజాయి సేవానానికి అలవాటు పడిన అనేకమంది యువకులు జల్సాలకు, నేరపూరిత చర్యలకు వెనకాడటం లేదు. ఈజీ మనీ వైపు అడుగులు వేస్తున్నారు. వరంగల్, హనుమకొండ కాజీపేట పట్టణాల్లో వందలాది కాలనీలతో పాటు నగర శివారులోని గ్రామాల్లోనూ విచ్చల విడిగా గంజాయి సేవనం జరుగుతోంది. గంజాయి సేవనం ఇప్పుడు సర్వ సాధారణమై పోయిందన్న అభిప్రాయం నగర వాసుల్లో వ్యక్త మవుతోంది సాయంత్రం వేళల్లో ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, యాదవ నగర్, ఏరియా హనుమాన్ జంక్షన్, ఆరెపల్లి పైడిపల్లి, కేయూ క్రాస్ రోడ్స్ పెగడపల్లి, వంగపహాడ్, ప్రతిమ హాస్పిటల్ జంక్షన్ రింగురోడ్డు కాజీపేట సోమిడి, ఉర్సు గుట్ట దూపకుంట, ఏనుమాముల మార్కెట్ ఏరియా, బట్టుపల్లి కడిపికొండ, హైదరాబాద్ రూట్ లో జాతీయ రహదారిపై ఉన్న మడికొండ నుంచి రాంపూర్ వరకు కూడా రాత్రి వేళల్లో విచ్చల విడిగా గంజాయి సేవనం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా డెన్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. సిగరెట్ చుట్టాల్లోని పొగాకును తొలగించి ఎండు గంజాయి ఆకును నింపి సేవిస్తున్నారు. గంజాయి లభ్యత లేని సమయాల్లో వైట్నర్, ఫర్నిచర్ వార్నిష్ ను సైతం కొంతమంది వాడుతుండటం గమనార్హం. దీంతో శ్వాసకోశ సంబంధిత వ్యాధులను కోరి తెచ్చుకుంటున్నారు గంజాయి మత్తులో యువత అనేక నేరాల్లో పాల్గొంటున్నారు ఇటీవల ఉర్సు గుట్ట ప్రాంతంలో ఓ వ్యక్తిపై ఇద్దరు కలిసి విచక్షణా రహితంగా దాడి చేశారు బెదిరింపులకు దొంగతనాలకు పాల్పడటమే కాకుండా అసాంఘిక శక్తులకు ఆయుధంగా మారుతున్నారు. గంజాయి రవాణాతో పాటు సరఫరాలపై కఠిన చర్యలు చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-జడ్పీహెచ్ఎస్ భాజీపేట**
**ఎస్ ఎస్ సి 2007-2008 బ్యాచ్**




**నర్సంపేట అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**జెడ్పిహెచ్ఎస్ భాంజీపేట మండలం:నర్సంపేట నందు 2007-2008 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు మరియు అప్పటి ఉపాధ్యాయులు, విద్యకమిటీ చేసిర్మన్ గోపు మమత ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం అప్పటి ప్రధానోపాధ్యాయులు శ్రీ కోడెం ఈశ్వర మూర్తి (పీ.జీ.హెచ్ఎం ఆర్ టి డీ) అధ్యక్షతన జరిగింది. దాదాపుగా 16 సంవత్సరాల కిందట విద్యాభ్యాసాన్ని కొనసాగించి ఎస్ఎస్సి ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులంతా కలిసి వారి పూర్వజ్ఞాపకాలు వారికి పాఠశాల తో మరియు ఉపాధ్యాయుల తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.గత విద్యార్థి దశ నుంచి వారి వైవాహిక జీవితం, ఆలనా పాలనా, విద్యాభ్యాసాలు,వారి జీవితంలో నేలదొక్కుకున్న విధానం తదితర అంశాలు ఒకరినొకరు పంచుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాగిత యాకయ్య,కుంచారపు రాంరెడ్డి, మహమ్మద్ మస్తాన్ ,అంకేశ్వరపు కుమారస్వామి , రాపాల అశోక్, అంబిరరూ సోమయ్య,విద్యార్థులు రాజేందర్ ,ఆలీ ,బి. అనిల్ సుమన్, నాగరాజు, ఎం. అనిల్ ,రాజు ,సందీప్, మధుకర్, భాస్కర్, మానస ,నవత ,సునీత, కల్పన ,రజిత ,లావణ్య, సలేంద్ర, మమత, దివ్యశ్రీ, అనూష ,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పద్మ విభూషణ్ రతన్ టాటా చిత్ర పటానికి ఘనంగా నివాళులు




**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక):** ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ చైర్మన్, పద్మ విభూషణ్ రతన్ టాటా మరణం భారతదేశానికి తీరని లోటని బీజేపీ సీనియర్ నాయకులు జస్వంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ బీజేపీ పార్టీ కార్యాలయంలో రతన్ టాటా చిత్రపటానికి ఆయన పలువురు బీజేపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ పారిశ్రామిక రంగానికి, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా చేసిన సేవలు వెలకట్టలేనివి అన్నారు. పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన నేతృత్వంలో ఉప్పు మొదలుకొని, విమానయాన రంగం వరకు భారత దేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారని కొనియాడారు. ఆయన కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ సమయంలో ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. జేస్తున్నామన్నారు. రతన్ టాటా పేరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.

# డిసెంబర్ వరకు ఎన్.సి.డి స్క్రీనింగ్ పూర్తి చేసేలా కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ఎన్.సి.డి. స్క్రీనింగ్ పై రివ్యూ**
**నిర్వహించినహో జిల్లా కలెక్టర్**






పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-14 (తెలంగాణ పత్రిక):డిసెంబర్ వరకు ఎన్.సి.డి స్క్రీనింగ్ పూర్తి చేసేలా కార్యాచరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎన్.సి.డి స్క్రీనింగ్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ఎన్.సి.డి. స్క్రీనింగ్ ప్రక్రియ సమర్థవంతంగా డిసెంబర్ వరకు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ రూపొందించి రెండు రోజులలో అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో పాలేటివ్ కేర్ సంబంధించి అందిస్తున్న సేవలు వివరాలను కలెక్టర్ తెలుసుకొని వాటిని మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహం ధ్వంసం పై ప్రజా సంఘాలు నిరసన



**హుజురాబాద్ అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)**వరంగల్ జిల్లా దేశాయిపేటలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై నిరసిస్తూ హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ సందెల వెంకన్న ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాలను కూల్చడం, ధ్వంసం చేయడం వల్ల మహాత్ముల చరిత్రను చెరిపి వేయలేరని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల చైతన్యం కోసం ఎంతో పాటు పడ్డారని అన్నారు. మహాత్ముల విగ్రహాలను కూల్చి వేస్తున్న, ధ్వంసం చేస్తున్న సంఘవిద్రోహ శక్తులపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్, పసుల స్వామి, మాడుగుల ఓదెలు, ములుగు రవి, ఏనూరి అశోక్, తాళ్లపల్లి అమరేందర్, కోడూరి సమ్మయ్య, చల్లూరి రాజు, సిరికొండ సమ్మయ్య, గిరవేణి శ్రీకాంత్, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సుభాష్ భౌతికకాయాన్ని పూలమాల వేసి నివాళులర్పించి మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**గుండెపోటుతో మృతిచెందిన సీనియర్ జర్నలిస్టు నాయకపు సుభాష్ స్వగృహం భీమారం లోని వారి భౌతికకాయాన్ని సందర్శించి. పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .సీనియర్ జర్నలిస్టుగా రెండు దశాబ్దాల పాటు పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యలను పత్రికా ద్వారా ప్రపంచానికి తెలియజేస్తున్న నా ఆప్తమిత్రుడు నాయకపు సుభాష్ గుండెపోటుతో మరణించడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసింది వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను.

# ఈరోజు మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు
# తెలిపినహొటీపీసీసీ ఎన్నారై సెల్ ఖతార్ కన్వీనర్



**మెటుపల్లి, 14,సెప్టెంబర్, ( తెలంగాణ పత్రిక )**గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి జీవో విడుదల చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ను టీపీసీసీ ఎన్నారై సెల్ ఖతార్ కన్వీనర్ ఖాజా నిజాముద్దీన్ సోమవారం సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఏడి ఎన్నారై సెల్ అధికారి ఇ. చిట్టి బాబు తదితరులు ఉ న్నారు.హొగల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు, హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ప్రతి మంగళవారం, శుక్రవారం 'ప్రవాసి ప్రజావాణి' నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, కృషిచేసిన ప్రజా ప్రతినిధులు అందరికీ నిజాముద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.హొ

# వేములవాడ రాజన్న సేవలో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ ఫ్యామిలీ

**మంత్రికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికిన**
**ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ..!!**



**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ.అక్టోబర్14తెలంగాణ పత్రిక**ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్రమంత్రి కొండ సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పుష్పగుచ్చం అందించి సాదర స్వాగతం పలికారు, అనంతరం ఆలయ పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక



**రాయికల్ అక్టోబర్ 14 (తెలంగాణ ప్రతిక):**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో సోమవారం ఘనంగా జరిగాయి మహిళలు తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా ముస్తాబై తంగేడు గునుగు చామంతి గుమ్మడి పువ్వులు ఈ కాలం పూసే తీరొక్క పూలతో పేర్చి గౌరమ్మను అలంకరించి బొడ్డెమ్మలను డిజె చప్పుడుతో శ్రీ దుర్గా దేవి సేవాసమితి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ బొమ్మ నుండి చెరువు వరకు శోభయాత్రగా బతుకమ్మ బతుకమ్మ అనే పాటలతో చేరి బతుకమ్మను నీళ్లలో వదిలారు రామాజీపేట మహిళలు వండిన సంఖ్యలో పాల్గొని ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్14(తెలంగాణ పత్రిక):**దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామం,మిరుదొడ్డి మండలం ధర్మారం,తోగుట పలు మండలాలలో ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంచులు,కవర్లు,లారీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,మాజీ జెడ్పిటిసి కడతల రవీందర్ రెడ్డి,పిఎసి చైర్మన్ కైలాస్,గ్రామ మాజీ సర్పంచి పోశాద్రి, ఎంపిడిఓ భాస్కర్ శర్మ,మాజీ ఎంపిటిసి లావణ్య యాదగిరి, రైతులు,అధికారులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, గుండవెల్లి ఎల్లారెడ్డి,కొత్త కిషన్ రెడ్డి,పడాల నరేష్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ కలెక్టరేట్ ప్రజావాణి లో 52 వినతులు స్వీకరణ



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : అక్టోబర్14 (తెలంగాణ పత్రిక)** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 52 వినతులు అందాయని అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్ లు స్వీకరించారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి ఆదేశించారు.

## నిజామాబాద్ నగరంలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు బంద్




నిజామాబాద్ టౌన్ అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక )మూడు సంవత్సరాల పీజు రియెంబర్స్ మెంట్ బకాయిల కోసం ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళశాలల యాజమాన్యాలు ప్రత్యక్ష పోరుకు సిద్ధమయ్యాయి.సోమవారం నుంచి అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేసి నిరసనకు పిలుపు నిచ్చారు. 14 న ఉదయం నుంచి కళాశాలలను మూసి వేశారు. ప్రభుత్వంకు తమ సాధక బాదలు చెప్పుకున్న స్పందించకపోవడంతో ఈ నెలలో తెలంగాణ విశ్వవిద్యాలయం అకాడమీక్ అడిట్ సెల్ డైరెక్టర్ కు నిరవధికంగా కళశాలల మూసివేత నోటిస్ లను అందచేసిన యాజమాన్యాలు దసరా సెలవుల తరువాత విద్యాసంస్థలను మూసివేసి నిరసన తెలుపుతున్నాయి. తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలోని నిజామాబాద్, అధిలాబాద్ జిల్లాలో 54 డిగ్రీ, 20 పీజీ కాలేజీలు ఉన్నాయి. స్టేట్ లో రూ.1500 కోట్ల బకాయిలు ఉన్నాయని కనీసం ఒక విడతలో రూ.300 కోట్లు ఐనా ప్రభుత్వం విడుధల చేయాలని ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ మెనేజ్ మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంబోజీ హరి ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ఇది వరకు యాజమాన్యాలు ఇందిర పార్క్ వద్ద నిరసన తెలిపిన,మంత్రులకు విన్నవించిన తమ సమస్య పరిష్కరం కాకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## డంపింగ్ యార్డును తనిఖీ చేసిన: మున్సిపల్ కమీషనర్



నిజామాబాద్ టౌన్ అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక )నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్మంద మకరంధ్ సోమవారం డంపింగ్ యార్డునుతనిఖీ చేశారు.నాగారంలోని బల్దియా డంపింగ్యార్డను తనిఖీ చేసి అక్కడ చేత్త సేకరణ తరువాతజరిగే కార్యకలపాలను పరిశీలించారు.డంపింగ్యార్డులో తడి చేత్త,పోడి చేత్త వేరు చేసే ప్రక్రియనుఅడిగి తెలుసుకున్నారు. త్వరలో సిడియంఏఅధికారులు పర్యటన నేపథ్యంలో ముందుజాగ్రతగా తనిఖీ చేసినట్లు తెలిసింది.కోట్లు ఖర్చుపెట్టి చేసిన యూనిట్ సంవత్సరాల తరబడిమూలన పడి ఉండటంతో వాటి పరిశీలనకుఉన్నతాదికారులు రానుండటంతో మళ్లికార్యకలపాలు ప్రారంభించాలని అదేశించినట్లు తెలిసింది. కమీషనర్ వెంట సానిటరీ ఇన్స్ పేక్టర్లు ఉన్నారు.

## డిగ్రీ కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి

**- ఎఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇన్‌చార్జ్ ఆకాష్ నాయక్ డిమాండ్**



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి బ్యూరో తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు కూడా ఆర్థిక సమస్యలతో సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాయని ఎఐఎస్ఎఫ్ (%గూ×ూఖీ%) నాయకులు తెలిపారు.గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్ చేయాలని ప్రకటించాయని ఎఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ పేర్కొన్నారు.ప్రభుత్వం ఈ సమస్యపై మౌనం వహించడం సరికాదని, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థులు తరగతులు, సెమిస్టర్ పరీక్షల నిర్వహణలో సమస్యలు ఎదుర్కొంటారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేస్తామని చెప్పినప్పటికీ, 10 నెలలు గడిచిన తర్వాత కూడా ఈ అంశంలో ముందడుగు వేయకపోవడాన్ని తప్పుపట్టారు.ఆయన చివరిగా, ప్రభుత్వం వెంటనే డిగ్రీ కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రారంభిస్తామని హెచ్చరించారు.

## లక్ష్మీ దేవర కర్రజుల పాండవుల భక్తి శ్రద్ధాలతో పూజలతో ఘనంగా మహా జాతర, నాయక పోడు దెబ్బ



వెంకటాపురం, ( తెలంగాణ పత్రిక ) అక్టోబర్ 14 ములుగు జిల్లా వెంకటాపురం మండలం కే కొండాపురం గ్రామం నందు గతరెండు రోజులుగా లక్ష్మీ దేవర కోర్రాజుల పాండవుల జాతర గ్రామం నందులి నాయకపోడు కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తమ కులదైవాల జాతర జరుపుకుంటున్నారు .తమ కుల దైవాలైనా దేవతలను మండలంలోని పలు గ్రామాల నాయకపోడుకులస్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూర్వం నుండి ఈ గ్రామంలో లక్ష్మి దేవర, కోర్రాజుల పాండవుల గుడారం కలదు. ఇందు ప్రతి సంవత్సరం రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తరు. దసరా పండుగ రోజున పూజలు నిర్వహించి, పండగ రోజు తెల్లవారు రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ,ఆదివాసీ .నాయకుడు దెబ్బ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి పూజారి లక్ష్మీనారాయణ నాయకపోడ్, ములుగు జిల్లా నాయకపోడు దెబ్బ ఇన్చార్జి గుర్రం రామారావు నాయకపోడు మరియు వెంకటాపురం మండలం ఇంచార్జి పొలం శ్రీను నాయక పోడ్, వెంకటాపురం మండల నాయకపోడుదెబ్బ నాయకులు బానారి శ్రీను నాయకపోడు, బానారి సమ్మయ్య నాయక్ పోడ్, బానారి అరుణ నాయక పోడులు పాల్గొన్నారు. గుడారం గుడారం వద్దే: బానారి నరసయ్య నాయక పోడు ఆధ్వర్యంలో ఈ జాతర కార్యక్రమం జరిగింది .వద్దే మాట్లాడుతూ ఆనాధికాలం నుండి మా కుల దైవాలు అయిన లక్ష్మీ దేవర ,పంచపాండవులు గుడారంను నిర్మించుకొని ప్రతి సంవత్సరం జాతర జరుపుకుంటున్నామని, మాకుల ఆచార సంప్రదాయాలను పాటి స్థూ,భావితరాలకు అందిస్తామని తెలియజేశారు

## ఉడిపి హోటల్ సీజ్...



జగిత్యాల పట్టణం అక్టోబర్ 14(తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల గణేశ్భవన్ ఉడిపి హోటల్ ను సోమవారం ఫుడ్ సెఫ్టీ ఇన్స్పెక్టర్ అనూష తనిఖీ చేశారు.ఆదివారం నాడు ఈ హోటల్ నుండి టిఫిన్ పార్సిల్ తీసుకువెళ్లగా ఇడ్లిలో జెర్రి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సదరు యువతి హోటల్ ఎదుట ఆందోళనకు దిగడంతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. వారికి అందిన సమాచారం మేరకు ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేసి నిబంధనల మేరకు నిర్వాహణ తీరు లేకపోవటంతో హోటల్ను సీజ్చేశారు. అయితే హోటల్ లో తనిఖీలకు సంబంధించి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష వెల్లడించారు.

## గంగమ్మ ఒడి చేరిన దుర్గామాత



తుంగతుర్తి: అక్టోబర్ 13. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: తుంగతుర్తి మండల కేంద్రంలోని పూల గడ్డ బజార్లో దేవి శరన్న నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా దుర్గామాత నిమజ్జనం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని డీజే సౌండ్, కోలాటాలతో నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. కమిటీ సభ్యులు దేవి నవరాత్రి ఉత్సవాలకి సహకరించిన గ్రామ ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ అధ్యక్షులు మున్న లింగయ్య, ఉపాధ్యక్షులు సందీప్, కమిటీ సభ్యులు పోతరాజు సురేష్, రవి, కొండ వెంకన్న,వరుణ్, చరణ్, చింటూ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగాలు,ఇళ్ల స్థలాలు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్.**
**- క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత.**
**- సుల్తానాబాద్ లో సీఎం కప్ టార్చ్ రిలే**



సుల్తానాబాద్,అక్టోబర్-14 (తెలంగాణ పత్రిక):క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఉద్యోగాలు, ఖరీదైన ఇళ్ల స్థలాలు ఇస్తూ ప్రోత్సహిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సీఎం కప్ రిలే ర్యాలీ సోమవారం సుల్తానాబాద్ పట్టణం శాస్త్రి నగర్ నుండి ప్రారంభమై ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ లు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సైతం విద్యార్థులను క్రీడలు ఆడే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడు కావడంతో క్రీడల పట్ల మక్కువ చూపిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగాలతోపాటు నగదు పురస్కారాలు, ముఖ్య కూడళ్లలో ఖరీదైన స్థలాలు ఇస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ అంతరాయం కలవకుండా సుల్తానాబాద్ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివైఎస్ఓ సురేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, పెద్దపల్లి జిల్లా రబ్బీ అసోసియేషన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి మనోజ్ గౌడ్, పెద్దపల్లి జిల్లా పేట ప్రెసిడెంట్ వేల్పుల సురేందర్, జనరల్ సెక్రెటరీ దాసరి రమేష్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కడారి రవీందర్, మాజీ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శంకరయ్య, బైరగోని రవీందర్, అంతర్జాతీయ క్రీడాకారుడు గిల్లు మధుకర్, క్రీడా సంఘాల నాయకులు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ బొల్లి సత్యం, అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ గట్టయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, సదానందం,వెంకటేష్, హరికృష్ణ,రాజేందర్, పవన్, ఇక్బాల్, అజ్జు, శివ, సతీష్, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక /తలకొండ పల్లి రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ చౌటి సాయమ్మ (పెంటయ్య) చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, మృతుని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గోవింద్, జంగయ్య (మాజీ సర్పంచ్), చౌటి రమేష్ (మాజీ వార్డు మెంబర్), చౌటి అనిత, ఎల్లయ్య, చౌటి విజయ్ కుమార్, బండగల్ల చందు, చెవిటి మల్లేష్, చెవిటి కుమార్, చౌటి చిన్న కిష్టయ్య, చౌటి రవి, చెవిటి కుమార్, శివగల్ల నరసింహ, శివగల్ల శ్రీకాంత్, చెవిటి వెంకటయ్య, చౌటి బాషయ్య, చౌటి పురుషోత్తం, చౌటి వెంకటయ్య, చౌటి మహేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రమదానం



ధర్మసాగర్ అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీ హెచ్ సి ఆరోగ్య అధికారి డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలలో ఉన్న పిచ్చి మొక్కలను పెరికి శుభ్రం చేశారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు ఏ ఎన్ ఎం లు ఆశాలు ఆరోగ్య సహాయకులు మేల్, హెల్త్ సూపర్వైజర్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆయుష్ ఫార్మసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



చిన్న కోడూర్. అక్టోబర్. 14.( తెలంగాణ పత్రిక. తెలుగు దినపత్రిక).సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో, ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. దళారులను నమ్మి మోసపోకుండా ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమంలో భాగంగా రామంచ గ్రామంలో రైతులకు ఉపయోగపడే విధంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు ఎమ్మార్వో జయలక్ష్మి, ఎంపీడీవో జనార్ధన్, ఏపీఎం ఆంజనేయులు, ఏ ఈ ఓ సాత్విక, గ్రామ సెక్రెటరీ శేఖర్ చారి, సీసీలు, బుక్ కీపర్స్, పలు ప్రజాప్రతినిధులు,రైతులు ఐకెపి సెంటర్ సభ్యులు పలువురు మహిళా మండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా దుర్గమాత నిమ్మజనం వేడుకలు, పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 14,(తెలంగాణ పత్రిక) శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్, తారనగర్, ఆదర్శ్ నగర్ మరియు వివిధ కాలనీలలో నిర్వహించిన శరన్నవరాత్రుల్లో భాగంగా దుర్గామాత నిమర్జనం ఉత్సవం లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ముఖ్య అతిధి గా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మియాపూర్ లో ఏర్పాటు చేసిన మరో కార్యక్రమంలో పాల్గొని. యువతను ఉత్సాహపరిచేందుకు వారితో కలిసి మేళతాళాల డీజే సౌండ్ మధ్య డాన్స్ స్టెప్పులు వేసి యువతలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ లో వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన, దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమర్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అస్సిసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, కృష్ణ రెడ్డి, వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, ఆయా దుర్గా మాత కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు...

# శబరిమల పాద యాత్రను ప్రారంభించిన భక్తులు



రాయికల్ అక్టోబర్ 14(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలం వడ్డే లింగాపూర్ గ్రామానికి చెందిన యాచమనేని దీపక్ మూడోసారి అయ్యప్ప మాల ధరించాడు. భూపతిపూర్ గ్రామానికి చెందిన ముక్కెర నరేందర్ ఆరోసారి అయ్యప్పమాల ధరించాడు. రామాజీపేట్ గ్రామానికి చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ ఐదోసారి అయ్యప్ప మాల ధరించాడు.ఈ ముగ్గురు భక్తులు సోమవారం రోజు రాయికల్ పట్టణ కేంద్రంలోని అభినవ శబరిమల అయ్యప్పస్వామి దేవాలయంలో దీక్షను స్వీకరించారు. అనంతరం వారి ఇంటి నుండి శబరిమల పాదయాత్రకు బయలుదేరారు. శబరిమల శ్రీ అయప్ప స్వామిని దర్శించుకోవడానికి ఈ యాత్ర ప్రారంభించినట్లు,సంప్రదాయ రీతిలో,నియమాలను పాటిస్తూ,స్వామి అయ్యప్ప వ్రతం ఆచరిస్తూ యాత్ర కొనసాగిస్తామని వారు తెలిపారు.ప్రతి సంవత్సరం, శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం కోసం వేలాది భక్తులు పాదయాత్రలో పాల్గొంటారని, రాయికల్ మండలం నుండి పాద యాత్ర ప్రారంభించిన భక్తులు,తమ ఆధ్యాత్మిక విశ్వాసం మరియు భక్తి కోసం ఈ యాత్రను అంకితభావంతో చేస్తున్నామని తెలిపారు.

# జమ్మికుంట వాసికి డాక్టరేట్

**- అందజేసిన జవహర్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయం**

**- "నువ్వులలో జన్యుపరమైన అంచనా" అనే అంశంపై పీహెచ్ డీ**

**- యువకుడు రంజిత్ కు అభినందనల వెల్లువ**



హుజరాబాద్ అక్టోబర్ 14 (తెలంగాణపత్రిక) జమ్మికుంట పట్టణానికి చెందిన గంగిశెట్టి రంజిత్ కుమార్‌కు మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్ జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. దిగువ మధ్య తరగతి చిరు వ్యాపారి కుటుంబానికి చెందిన%జూ%రంజిత్ కుమార్.."నువ్వులలో జన్యుపరమైన అంచనా" అనే అంశంపై పీహెచ్‌డీ చేశారు.

**మట్టిలో మాణిక్యం రంజిత్...**

గంగిశెట్టి స్వరూపరాణి - రవీందర్..దంపతుల మూడో సంతానం రంజిత్ కుమార్.. చిన్నప్పటి నుంచి చదువుల్లో రాణిస్తున్నారు. పిల్లల చదువు నిమిత్తం తల్లిదండ్రులు స్వరూపారాణి రవీందర్.. తమ సొంతూరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలకేంద్రం నుంచి జమ్మికుంట పట్టణానికి తమ నివాసాన్ని మార్చుకున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని చిన్ననాటి నుంచి గమనించిన రంజిత్.. ఉన్నత చదువులు చదివి ప్రయోజకుడై లెక్చరర్‌గా ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం శ్రీకృష్ణదేవరాయల ఉద్యాన వన కాలేజీలో ఉద్యోగం చేస్తున్నారు. తాజాగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. తమ కుమారుడు డాక్టరేట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.మొగుళ్లపల్లి, జమ్మికుంట లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన రంజిత్.. ఇంటర్..వరంగల్ లో, డిగ్రీ.. హైదారాబాద్ లోని కొండా లక్ష్మణ్ ఉద్యాన వర్సిటీ, పీజీ..పశ్చిమ బెంగాల్ లోని విశ్వభారతి విశ్వ విద్యాలయంలో కంప్లీట్ చేశారు. పీ హెచ్ డీ ని..జవహార్ లాల్ నెహ్రూ కృషి

**విశ్వవిద్యాలయంలో..**

'డార్క్ బ్రౌన్ సెసామె జెనెటిక్%బ% అసెస్‌మెం ట్' అనే అంశంపై ప్రొఫెసర్ రజని బిసెన్ మార్గదర్శనంలో రంజిత్ కుమార్ తన రీసెర్చ్ కొనసాగించారు. ఇటీవల జరిగిన స్నాతకోత్సవంలో జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్(వీసీ) ప్రొఫెసర్ పీ కే మిశ్రా డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ ను తోటి స్నేహితులు, విద్యార్థులు, బంధు మిత్రులు, మొగుళ్లపల్లి గ్రామస్తులు, జమ్మికుంట పట్టణవాసులు అభినందిస్తున్నారు. డాక్టరేట్ పట్టా పొందిన ఉన్నత విద్యావంతుడైన రంజిత్ భవిష్యత్‌లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మసాగర్ మండల పరిధి గ్రామాలలో గాలికుంట వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

ధర్మసాగర్ అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక): రైతులు పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి పశు సంపదను కాపాడుకోవాలని ధర్మసాగర్ పశు వైద్యశాల వెటర్నరీ డాక్టర్ భూమయ్య పత్రిక ప్రకటనలో తెలిపారు. ధర్మసాగర్ మండల పరిధిలో గల సోమదేవర పల్లి దేవుని రాపాక పల్లి ఉనికిచెర్ల సాయి పేట కేశవ నగర్ నర్సింగరావు పల్లి ఎల్కుర్తి రామన్నగూడెం ధర్మసాగర్ ముప్పారం నారాయణగిరి మిగిలిన గ్రామాలలో అక్టోబర్ 15 వ తేదీ నుండి నవంబర్ 12 వ తేదీ వరకు పశువులకు గాలికుంట వ్యాధి నిరోధక టీకాలు తెలంగాణ పశుసంవర్ధక శాఖ ధర్మసాగర్ పశు వైద్యశాల ఆధ్వర్యంలో ఇస్తున్నామని రైతు సోదరులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పశుసంపద టీకాలు ఇప్పించి గాలికుంట వ్యాధి నుండి తమ పశువులను కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలు గ్రామాల కార్యదర్శులకు ప్రత్యేక అధికారులకు తమ గ్రామాలలోని రైతులకు ప్రకటించిన తేదీలకు ముందు రోజు డప్పు చాటింపు చేసి ప్రచారం కల్పించి పశు వైద్యులకు సిబ్బందికి సహకరించాలని విన్నపం చేశారు.

# తెలుగు సాహిత్య కళా జాతరకు వినోద్ రెడ్డి



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు అక్టోబర్ 14: ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఈనెల 19-20 తేదీల్లో నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ కళా ప్రదర్శనలకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారులు,కవి బొమ్మిడి వినోద్ రెడ్డి వెళ్లనున్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఈ మేరకు అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,కార్యదర్శి టి పార్థసారథి ల నుంచి తనకు ఆహ్వానం అందిందన్నారు. సంబంధిత సాహితీ కళా ప్రదర్శనలలో తాను అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయంతో పాటు,కవిత్వాన్నివినిపించనున్నట్లు తెలిపారు.ప్రతిభ కనబరిచిన వారు వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డును కైవసం చేసుకునే అవకాశం ఉందన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాధ్యతల స్వీకరణ



సుల్తానాబాద్,అక్టోబర్-14 (తెలంగాణ పత్రిక): కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన సత్తు మల్లయ్య పదవి బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి హాజరై శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ నాయుడుకు కన్నీటి నివాళులు...

**- నివాళులు అర్పించిన హుజూర్ నగర్ డివిజన్ ఆర్‌ఎంపీ సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ.**



హుజూర్ నగర్. అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి): సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లింగగిరిరోడ్ లో గత 20 సంవత్సరాలుగా అభయ హాస్పిటల్ నిర్వహిస్తూ హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అనేక మంది ప్రజలకు రాత్రనకా పగలనకా వైద్య సేవలు అందించిన డాక్టర్ ఎమ్. సుధాకర్ నాయుడు ఆదివారం నాడు రాత్రి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. సోమవారం నాడు హుజూర్ నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వర్యంలో హుజూర్నగర్ మండలంలోని డివిజన్లోని ఆర్‌ఎంపి, పి.ఎం.పి గ్రామీణ వైద్యులు డాక్టర్ సుదర్శన్ నాయుడు భౌతిక కాయంపై పూలమాలలు వేసి కన్నీటి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి సంతాపం తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్‌ఎంపీ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ బాబు, హుజూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శి సన్నిధి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఆత్కూరి శ్రీనివాస్, సిహెచ్ కోటేశ్వరరావు, పి బ్రహ్మం, టి రమేష్ ,జి మర్రెడ్డి ,మ షేక్ అమీనా , డి వెంకటాచారి ,షేక్ మీరా, వెంకటేశ్వర్లు, ఆర్ అంజి ఎండి రషీద్, ఆర్ మురళి ప్రసాద్, నాగుల్ మీరా, హుజూర్నగర్ మండలంలోని ఆర్‌ఎంపి, పిఎంపీలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు

# అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్**



కామారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 14.ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ సమస్యలపై దరఖాస్తు దారుల అర్జీలను సమర్పించారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులను అందజేశారు. ప్రజా వాణి అనంతరం ఇందిరమ్మ కమిటీలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్, ధాన్యం సేకరణ అంశాలపై అధికారులకు కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని తెలుపుతూ , గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డ్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. అట్టి కమిటీల వివరాలు తెలుపుతూ సంతకం చేసిన జాబితాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల మేరకు సర్వే టీమ్ లు ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే త్వరితగతిన చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలన చేయాలని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత వారం వరకు 18182 అర్జీలను రాగా వాటిని పరిశీలించి సంబంధిత అధికారులు 17,455 అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరిగిందని, మిగతా 727 అర్జీలలో 533 పెండింగులో ఉన్నాయని, 194 దరఖాస్తులు ఇతర శాఖలకు చెందినవి కాగా వాటిని ఆయా శాఖలకు బదిలీ చేశారని తెలిపారు. ఈ రోజున 49 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం సేకరణకు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికారులు పరిశీలించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సి.ఈ. ఓ. చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారి



మధిర ముదిగొండ తెలంగాణ పత్రిక న్యూస్:- ముదిగొండ మండలం లోని మదాపురం గ్రామంలో వరి పంటను సందర్శించిన నా కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, శాస్త్రవేత్త పి ఎస్ ఎమ్ ఫనీశ్రీ మరియు ముదిగొండ మండల వ్యవసాయ అధికారి సరిత రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి చాలా పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలి. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలి. తాత్కాలికంగా నత్రజని సంబంధిత ఏరువులను వేయడం ఆపాలి. పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలి. అలాగే వరిలో సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. విస్తారంగా వర్షాలు కురిసి మరియు గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ ఉధృతిని గమనించడం జరిగింది. చివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 20-25 కిలోలు మించి వేయరాదు. దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా అరగట్టాలి. ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిల్ల మరియు పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20-25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.485 మి.లీ. లేదా ఎథిప్రోల్ ం ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుందని రైతులకు వివరించారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిన బాధితులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 14 అశోక్ నగర్ 15 వ వార్డులో షార్ట్ సర్క్యూట్, జరగడంతో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి విషయం తెలిసిన వెంటనే వెళ్లి బాధితులను పరామర్శించారు. సోమవారం కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ 15 వ వార్డు లో నివాసముంటున్న మహమ్మద్ షబానా, లేట్ మహమ్మద్ నూరుద్దీన్, ఇంట్లో ఆదివారం రాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపడంతో సోమవారం తెల్లవారుజామున ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ వెంటనే స్పందించి, అధికారులతో మాట్లాడి, మా వంతు సహా సహకారాలు అందిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో.వార్డ్ కౌన్సిలర్ వనిత రామ్మోహన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ దశిమి రోజు వేద ఆశీర్వాదాం



కామారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 14.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి విజయ దశిమి సందర్భంగా శ్రీ రామ కృష్ణ వైదిక ధర్మ పీఠం వేద పాఠశాల వారు వచ్చి ఆశీర్వాదం అదించినందుకు చాలా సంతోషంగా ఉందని షబ్బీర్ అలీ అన్నారు. ఆశీర్వాదించడానికి వచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. షబ్బీర్ అలీ తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి కి వేద ఆశీర్వాదం అందించారు. అనంతరంచైర్ పర్సన్ మాట్లాడుతూ విజయ దశిమి రోజు పండిత ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్.శీర్లవంచ కృష్ణ మాచార్యులు, వేద పండితులు జోన్నోజు నాగరాజు ఆచార్యులు, పంచాల్ రవికుమార్, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ శశాంక ఇబ్రహీంపట్నం అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):-ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ శశాంక,అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (40) ఫిర్యాదులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**- బీసీ నేత ధనుంజయ నాయుడు.**



హుజూర్ నగర్. అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి):తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టాలన్న సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడుఅన్నారు.సోమవారం నాడు హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య , అంజయ్యలతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... కులగణన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 జారీ చేయడం అనేది బీసీల విజయంగా భావిస్తున్నామని, గత అనేక దశాబ్దాల కాలంగా బీసీ కుల గణన చేపట్టి జనాభా దామాషా పద్ధతుల్లో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ తో పాటు బడ్జెట్లో కూడా అంతే నిష్పత్తిలో నిధులు కేటాయించాలని ,పలు బీసీ సంఘాలు విభిన్న రూపాల్లో ఆందోళన చేసిన ఫలితంగా ఇది సాధ్యమైందని ఆయన అభిప్రాయపడ్డారు. గత సంవత్సరం జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు బీసీలంతా సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని, ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ బీసీ కుల గణన చేసేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తూ, పలు బీసీ సంఘాల తరపున ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు 1931 తర్వాత ఇప్పటివరకు జరిగిన జన గణన లన్ని ఆర్థిక, సామాజిక ఘణనలే కానీ సమగ్రంగా కులాల జనాభా ను శాస్త్రీయంగా లెక్కించలేదని, కాబట్టి ప్రజల నుండి వస్తున్న కులాల వారి జన గణన డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించి ముందుకు రావడ%శీ% అభినందనీయమని, ప్రతిపక్ష పార్టీగా బిజెపి ఉన్నప్పుడు లోక్ సభలో కుల గణన చేపట్టాలని నానా యాగి చేసిందని, అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు దాటినప్పటికీ ఏకాభిప్రాయ సాధన తో వాయిదా వేస్తూ వస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు ముందుకు వస్తే.... కుల గణన ఓ నాటకం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బాధ్యతారహిత్యగా మాట్లాడడాన్ని ఖండించారు . బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ నిమ్ సింగ్ ప్రేమి ని కలిసిన పంజాల శ్రవణ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,( తెలంగాణ పత్రిక) తెలంగాణ పర్యటనలో భాగంగా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్ నిమ్ సింగ్ ప్రేమ ని మాసబ్ ట్యాంక్ లో మర్యాద పూర్వకంగా కలిసిన పంజాల జైహింద్ గౌడ్ నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ కరోనా సమయంలో ఎంతో మందికి బాసటగా నిలిచి,పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాల పైన ప్రశ్నించే విధంగా పేద ప్రజలకు అండగా ఉండి పోరాడుతున్న అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ సభ్యులకు ధన్యవాదాలు. తెలంగాణలో నూతన కమిటీవేయడం జరిగినది. కార్యక్రమంలో అగిరప్ప కొమ్ము హెచ్ ఆర్ ఓ తెలంగాణ చైర్మన్ మొహమ్మద్ అఫ్జల్ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బీజేపీ రాష్ట్ర నాయకులు తిరునగరి రాజేష్ కుమార్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ హెచ్ ఆర్ వో కృష్ణ కాంత్ సింగ్ హెచ్ ఆర్ వో ఇండియా ప్రెసిడెంట్ రఫియా షకీల్ డైరెక్టర్ ఆఫ్ మైనారిటీ హెచ్ ఆర్ వో నితీష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజ్ పనులను ప్రారంభించిన అజయ్ యాదవ్, కార్పొరేటర్ సీస వెంకటేష్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక)సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ ద్వారకానగర్ కాలనీ లో 29 లక్షల నిధులతో డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ . ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, లావణ్య శేఖర్ రెడ్డి, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, సుమన్ నాయక్, వెంకటేష్ గుప్త, కొత్త కిషోర్ గౌడ్, పొన్నం తరుణ్ గౌడ్ మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభల సందర్బంగా,బోయినిపల్లి లో సిపిఎంజెండా ఎగరవేయడం జరిగింది



బోయినిపల్లి(రాజన్న సిరిసిల్ల జిల్లా)తెలంగాణ పత్రిక:మండల కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో వచ్చే నెల 3, 4, తేదీలలో జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని కార్మిక వర్గం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. జిల్లా మహాసభలను ఉద్దేశించి రాబోయే రోజుల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీగా సిపిఎం పార్టీ ముందంజలో ఉంటుందని తెలియజేస్తూ ఈ జిల్లా మహాసభల కార్యక్రమానికి ప్రజానీకం, బిజినెస్ దారులు, వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, ఈ మహాసభలకు తోడ్పాటానికి ఆర్థిక వనరులు సహకారం అందించాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, పార్టీ నాయకులు కడుదుల రవి, పొత్తూరి నర్సయ్య, మరియు కార్మికులు లచ్చన్న, అల్వాల అంజయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టిబిపిఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక



వెంకటాపురం, ( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 14 ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సోమవారం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టి బి ఎస్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పూణెం రామచందర్ రావు ,ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వెంకటాపురం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు ఉపాధ్యక్షులు కుడుముల నిరంజన్ ప్రధాన కార్యదర్శి కోరం ప్రసాద్ కార్యదర్శి పూనం నాగరాజ్ సహాయ కార్యదర్శి బుగ్గం క్రాంతి కుమార్ కార్యదర్శి కోశాధికారి పూనం పవన్ కుమార్ కార్యవర్గ సభ్యులు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం ఆయన నూతన మండల కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసి హక్కులు చట్టాల పరిరక్షణకై రాజులేని పోరాటం చేయాలని యువతకు పిలుపునిచ్చారు అలాగే ఆదివాసి ఉద్యమాల్లో యువత భాగస్వాములు కావాలని ఇప్పటికే భారత రాజ్యాంగంలో ఆదివాసులకు పొందుపరిచిన చట్టాలు హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆయన ఆరోపించారు ఇకనైనా ఆదివాసి ప్రజలంతా ఏకమై జాతి మనుగడకై ఉద్యమించవలసినటువంటి అవసరం ఉందని ఆయన తెలియజేశారు అలాగే నూతన ఎన్నికైన మండల కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సమావేశంలో వాసం నవీన్ కుమార్ తెల్లం చందు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# మానవ హక్కుల కార్యకర్త ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కల్వకుంట్ల తారక రామారావు , టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,( తెలంగాణ పత్రిక)భారతీయ పండితుడు, రచయిత, మానవ హక్కుల కార్యకర్త, డిల్లీ యునివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణ వార్త తెలియడంతో వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళు లర్పించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్ ), ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు బాల్క సుమన్, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

# ఘనంగా బదిలీ వీడ్కోలు, స్వాగత సన్మాన కార్యక్రమం



మధిర/ముదిగొండ, తెలంగాణ పత్రిక న్యూస్:- సోమవారం విద్యుత్ శాఖ లో బదిలీల సందర్భంగా ముదిగొండ ఏడీఈగా పనిచేస్తున్న బి.బీంసింగ్ కి పెనుబల్లి ఏడీఈగా బదిలీ కావడం జరిగింది వారి స్థానంలో వైరా ఏడీఈగా పనిచేస్తున్న బి.రామకృష్ణారావు సోమవారం విద్యుత్ శాఖ ముదిగొండ ఏడీఈగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు పలువురు వచ్చి ఏడీఈని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పూల బొకేలు ఇచ్చి వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా నూతన ఏడీఈ రామకృష్ణారావు మాట్లాడుతూ ముదిగొండ మండల ప్రజలకు,రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయాలు,సమస్యలు లేకుండ చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ బీ భీంసింగ్,కిరణ్ చక్రవర్తి, ఏఈ మేకపోతుల శ్రీనివాస్, వి.నారాయణ, కే.రామారావు మరియు ఎస్.రామారావు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీ యునివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 14,( తెలంగాణ పత్రిక)భారతీయ పండితుడు, రచయిత, మానవ హక్కుల కార్యకర్త, డిల్లీ యునివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణ వార్త తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళు లర్పించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆనంద్ కళాశాలలో ఇంగ్లిష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేసారని ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని, ఎంతోమందికి ఆదర్శంగా ఉన్నారని వారి జీవనశైలి చెప్పకనే చెబుతుందని అన్నారు. తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఒడిదుడుకులు ఎదుర్కొని ముందుకు సాగారని గుర్తు చేశారు. స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడి పదేళ్ల జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. ఎంతో ఉన్నతమైన తన తెగువ దృఢ సంకల్పం భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనను 2017లో జైలులో నిర్బంధించగా, 2024లో నిర్దోషి అని తేలడంతో విడుదల చేసారని తెలిపారు. జీఎన్ సాయిబాబా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో చేరి చికిత్స పొందుతూ మరణించారని, చాలా బాధాకరమైన విషయం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, నాయకులు నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో డిగ్రీ పీజీ కళాశాల బంద్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ. అక్టోబర్ 14తెలంగాణ పత్రికరాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ కళాశాలల బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ప్రశాంతంగా బంద్ కొనసాగుతుంది. 3 యేండ్ల పెండింగ్ ఫీజు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు నిరవధిక బంద్ చేస్తున్నామని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ డిప్లమా మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు తెలిపారు.

# బెల్లంపల్లి 13వ వార్డులో సిసి డ్రైనేజ్, పనులు ప్రారంభం



బెల్లంపల్లి అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక )13వ వార్డు కౌన్సిలర్ టి పి సి సి ఓ బి సి స్టేట్ వైస్ చైర్మన్,బండి ప్రభాకర్ యాదవ్, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, గడ్డం వినోద్, ఆదేశానుసారం 13వ వార్డు గంగారం నగర్ లో మూడు లక్షల రూపాయలతో సీసీ డ్రైయిన్ పనులకు కొబ్బరికాయ కొట్టి, పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బండి ప్రభాకర్ యాదవ్, మాట్లాడుతూ, ఎమ్మెల్యే చొరవతో, సోమవారం గంగారాం నగర్ లో డ్రైనేజీ పనులు, అలాగే సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ఆరంభించడం జరిగిందని, వారు తెలిపారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్, బెల్లంపల్లి అభివృద్ధి కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఏ ప్రభుత్వం చేయలేని పనులను మన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మన ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలి చైర్పర్సన్ శ్వేత శ్రీధర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు డి ఈ కిరణ్ , టి ఓ అశ్విత్ మున్సిపాల్ సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి

**- అభివృద్ధికి పార్టీలు అడ్డు కావొద్దు**



నిజామాబాద్ టౌన్ అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్రంలోనే నిజామాబాద్ నగరంలో గౌడ సంఘ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.ఈ మేరకు సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతంలో రేణుక గౌడ సంఘ భవనంను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ సంఘ అభివృద్ధి కోసం తన వంతు ప్రత్యేక కృషి చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో చర్చించి నిజామాబాద్ లో గౌడ సంఘం అభివృద్ధి కోసం భవనాల నిర్మాణం కోసం ప్రత్యేక నిధులువెచ్చించి మంజూరు చేయిస్తామని అన్నారు. ఇప్పటికే కొన్ని నిధులు మంజూరు అయ్యాయని మరికొంత అభివృద్ధి కోసం ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు కేటాయించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రాంతాల అభివృద్ధికి రాజకీయ పార్టీలు అడ్డుగా మారొద్దని పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం రాజకీయ పార్టీ నాయకులుముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సత్యనారాయణ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, శేఖర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ న్యాలం రాజు, డిసిసి అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నూడ చైర్మన్ కేశవేణు, గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజిరెడ్డి, మాజీ పిసిసి కార్యదర్శి నరాల రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్ వెడల్పుకై చేసిన భూసేకరణ నోటిఫికేషన్ ను ఆపండి 243 దుకాణములు వారు విజ్ఞప్తి

**- దాదాపు రెండువేల కుటుంబములు ప్రస్తుతం ప్రభుత్వంవారు ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్ వలన వీధులపాలయ్యే పమ్రాదం ఏర్పడినది.**

**- ప్రభుత్వ విప్,శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి మెయిన్ రోడ్ వెడల్పుకై చేసిన భూసేకరణ నోటిఫికేషన్ ను విరమించుకొనుట గూరించి విజ్ఞప్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ... అక్టోబర్ 14 తెలంగాణ పత్రికమా వేములవాడ దక్షిణ కాశీగా గత ఎన్నో దశాబ్దాల ప్రాచీన ప్రాంతమైనందున ప్రసిద్ధినొంది వేలాది మంది యాత్రికులు శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకుని పునీతులవుచున్నారు. వేములవాడ హరిహర క్షేత్రంగా బాసిల్లుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా పలు దేవాలయములకు ఆలవాలమైనది. ఇప్పటికి కూడా పట్టణంలోని పలు ప్రాంతాములలో భవనములనిర్మాణములు చేసినప్పుడు పలు దేవతల విగ్రహాలు అలాగే శాసనములు కూడా బయల్పడుచున్నవి. ఇట్టి ప్రాంత ప్రాశస్త్యం దృష్ట్యా పురావస్తుశాఖవారు కూడా ఈ పట్టణములోని పలు దేవాలయముల రక్షణకై గతంలో ఎన్నోమార్లు సందర్శించినారు. గతంలో మూలవాగుపై వంతెన నిర్మించినప్పుడు బండ్ల బాటగా ఉన్న ప్రస్తుతమున్న మెయిన్లు భూసేకరణ జరిపి రోడ్ మరియు విస్తరణకూడా చేపట్టనైనది. తిరిగి రోడ్ విస్తరణ చేపడతామని ప్రభుత్వం వారు నిర్ణయించినప్పుడు మెయిన్ రోడ్ లోని శ్రీ వేణుగోపాల స్వామి మరియు శ్రీ అరికాల మైసమ్మ దేవాలయములు పూర్తిగా కనుమరుగవుతాయనే ఉద్దేశ్యంతో మెయిన్రోడ్ దుకాణదారులు రెండవ బైపాస్ రోడ్డు ఏర్పాటుకై ఆర్థిక వనరులను సమకూర్చి ఈ ప్రాంత ప్రాశస్త్యం మరియు అలాగే భక్తుల మనోబావములు దెబ్బతినకుండా కాపాడడమైనది. ప్రస్తుత రెండు బైపాస్రోడ్లు వంతెనకు ఇరు వైపులా ఉండి పట్టణ, యాత్రికులు మరియు పరిసర ప్రజలకు వివిధ లింకు రోడ్ల ద్వారా పట్టణములోనికి మరియు ఇతర గ్రామాలకు పోయే వీలు ఉన్నందున మెయిన్ రోడ్డులో శివరాత్రి, శ్రీరామనవమి తదితర రోజులలో తప్ప మిగతారోజులలో రద్దీ లేకుండా ఉన్నది. అలాగే పట్టణములోని వివిధ ప్రాంతములలో వాణిజ్య దుకాణములు వెలసినందున మెయిన్రోడ్లో ఎలాంటి వ్యాపారములు నడవక ఉన్నవాటిని విడిచి పెట్టే అవకాశం లేనందున అటు దుకాణముల యజమానులు అలాగే వాటిని కిరాయిలకు తీసుకుని తమ కుటుంబములను వెళ్ళదీస్తున్న దాదాపు రెండువేల కుటుంబములు ప్రస్తుతం ప్రభుత్వంవారు ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్ వలన వీధులపాలయ్యే పమ్రాదం ఏర్పడినది. కావున తమరు వేములవాడ పట్టణం ప్రాచీన ప్రాంతమైనందున మరియు వివిధ దేవాలయములతో ప్రాశస్త్యం పొందినందున ఈ ప్రాంతమునకు పురావస్తు పట్టణంగా పరిగణిస్తూ అలాగే గతంలోనే మెయిన్రోడ్లోని దుకాణములవారు రెండవ బైపాస్రోడ్ ఏర్పాటు కొరకై ఆర్థిక వనరులను సమకూర్చినందున మరియు రోడ్ల వెడల్పు చేసినచో 243 దుకాణములు వాటిపై ఆధారపడి జీవిస్తున్న యజమానులు, కిరాయిదారులుదాదాపు రెండువేల కుటుంబములు ఆర్థికంగా దెబ్బతిని వీధులపాలయ్యే ప్రమాదమున్నందున తమరు భూసేకరణ గురించి జారీ చేసిన నోటఫికషన్ విరమించుకుంటారిని అలాగే భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా తగు చర్యలు తీసుకుంటారని ప్రార్థన

# డిఎస్సి జిల్లాలో తృతీయ స్థానం సాధించిన మౌనిక



బెల్లంపల్లి అక్టోబర్ 14: (తెలంగాణ పత్రిక) టీచర్ పోస్ట్ సాధించాలనే పట్టుదలతో చదివి డి ఎస్ సి పరీక్షలో జిల్లాలో తృతీయ స్థానం సాధించింది ఆలేటి మౌనిక. బెల్లంపల్లి హనుమాన్ బస్తీ కి చెందిన మౌనిక స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లో ఈ ఘనత సాధించింది. సింగరేణి ఉద్యోగియైన తండ్రి ఆలేటి లక్ష్మణ్, తల్లి సుజాత ప్రోత్సాహం తో కరీంనగర్ శ్రీనుస్ ఇంగ్లీష్ చాంప్స్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్నారు. మొదటి నుండి చదువులో ప్రథమంగా నిలిచిన మౌనిక కొద్ది రోజులు ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఈసారి ఎలాగైనా టీచర్ పోస్ట్ సాధించాలనే దృఢసంకల్పంతో మొదటి ప్రయత్నంలోనే టీచర్ గా ఎంపికైనారు. టీచర్ పోస్ట్ సాధించిన మౌనికను కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దసరా అలైబాలై లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మదేవేందర్ రెడ్డి

**- పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే**



మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14: తెలంగాణ పత్రిక దసరా పండగ సందర్భంగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కార్యకర్తలతో అలై బలై శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన అందరిని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా అందరిని ప్రత్యేకంగా పలకరిస్తూ పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు దసరా పండుగ శు భాకాంక్షలు తెలపడం కార్యకర్తల్లో ఎంతో సంతోషాన్ని నింపింది. అనంతరం కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని విజయ దశమి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అతిపెద్ద పండగ దసరా పర్వదినాన అందరికీ గుర్తొచ్చేది పాలపిట్ట, జమ్మిచెట్టు అన్నారు. అలయ్ బలయ్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ చిల పరిషత్ అధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్ భీమరి.కిషోర్, ఆర్కే శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ చంద్రకళ, మాయ. మల్లేశం మెదక్ నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు అంజా గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి రాజు, మెదక్ పిఏసిఏస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, నాయకులు లింగ రెడ్డి, కిష్టయ్య, సాయిలు, రాజు, మెహన్, పాపయ్య, మహమ్మద్, రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి, షేక్ రెడ్డి, సంజీవ రెడ్డి, మేకల సాయిలు, లింగం, సతీష్ రావు రాజేశ్వరరావు, సాయిలు,రాజు, శివ,కిరణ్, శ్రీకాంత్ సాగర్, వినయ్, భువన్, సుభాష్, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రావణ దహానానికి వొచ్చిన కాలనీ వాసులు లకి ధన్యవాదములు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక)హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీ లొ మొదటి సరిగా బస్టాండ్ ప్రాంగణంలో రావణ దహన జిమ్మీ చెట్టు పూజ పాలపిట్ట దర్శనం కి వచ్చిన ప్రజలకి ధన్యవాదాలు, నాకు సహకరించి అక్కడికి వచ్చిన కాలనీ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,

# ఎర్రజెండాలన్నీ ఏకం కావాలి

**- దోపిడి లేని రాపిడి లేని రాజ్యాన్ని స్థాపించాలి**



బెల్లంపల్లి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) జిల్లా కమిటీ ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని కొత్త బస్టాండ్ ఎంసిపిఐ పార్టీ కార్యాలయంలో పసులేటి వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన ఎంసిపిఐయు పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి, మాట్లాడుతూ, ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత, అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్, మాజీ ఎమ్మెల్యే 16వ వర్ధంతి సందర్భంగా 17 అక్టోబర్ 2024న ఉదయం 11 గంటలకు కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల స్థూపం వద్ద మచ్చాపురం వరంగల్ జిల్లా లో జరుగు సదస్సులను జయప్రదం చేయాలని, తెలిపారు. కామ్రేడ్ ఓంకార్ నాటి ఉమ్మడి నల్గొండ నేటి సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలం ఏపూరు గ్రామంలో జన్మించారు, తన 14వ ఏటనే గ్రామంలో భూస్వాములు నాటి నైజం పరిపాలనలో కాసిం రాజ్వీ సేనలు కొనసాగిస్తున్న దోపిడీ, వెట్టి, చాకిరీ బానిసత్వానికి మహిళలపై సాగిస్తున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభలో చేరి గొరిల్లా శిక్షణ పొందిన సభ్యుడిగా, దళ నాయకుడిగా, ఏరియా దళ కమాండర్ గా నైజాం రజాకారు, భూసాబ్ మీ శక్తుల ఆగడాలపై మడమతిప్పని పోరాటం కొనసాగించారు. ఆ పోరాటంలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పెంచడంలో ప్రముఖ పాత్ర పోషించారు. కామ్రేడ్ ఓంకార్ ఉద్యమ పోరాట కాలంలో నల్లగొండ,ఖమ్మం, కరీంనగర్,వరంగల్ జిల్లాల్లో ముఖ్యంగా గోదావరి ప్రాంత పోరాటాలలో ఆదివాసులతో మమేకమై నిర్వహించిన పోరాటపాత్ర గణనీయమైనది. పోరాట విరిన తర్వాత పార్టీ నిర్ణయం మేరకు వరంగల్ జిల్లాలో నాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ, 1964లో మారుతిష్టు పార్టీ నిర్మాణంలో, 1984 నుండి పార్టీ వ్యవస్థాపక నేతగా అమృతం పొంది వరకు ఎంసీపీఐ పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక ఓంకార్ , పోషించారు, అని తెలిపారు. ఈ పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగోనె కుమారస్వామి, ఎం సి పి ఐ యు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, ఎం సి పి ఐ యు, పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ఎం సి పి ఐ యు, కొండా శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు, ఆరెపల్లి సతీష్, ఆకాష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీనే కార్యకర్తలకు అండగా ఉంటుంది

**- మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి**



మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14: తెలంగాణ పత్రిక పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన బీఅర్ఎస్ పార్టీ కార్యకర్త బుస్సా. సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అదే విధంగా మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన మార్గం యాదగిరి ఇటీవల విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించాడు. ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ రూ. 4,00,000/- విలువ గల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను సత్తయ్య సతీమణి బుస్సా ముత్యాలుకు,యాదగిరి సతీమణి మార్గం లక్ష్మి లకు సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు. ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల చెక్కుతో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి, హవెలిఘనపూర్ ఘనపూర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, అంజ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యమ్ లావణ్య రెడ్డి. మెదక్ మాజీ వైసీపీ మార్గం అంజనేయులు శమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం,మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, నాయకులు కిష్టయ్య, రాజు, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సతీష్ రావు, రాజేశ్వర్ రావు, యువ నాయకులు వినయ్, అనిల్, హరీష్,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా దీవెన చెక్కుల పంపిణీ- ఇంటింటికి బిఎల్ఆర్

**- స్వయంగా ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థుల ఇంటికి వెళ్లనున్న ఉప్పల్ ఎమ్మెల్యే**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక) విద్య దీవెన చెక్కులను ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థుల ఇంటింటికీ విద్యార్థులను అభినందించి చెక్కులు పంపిణీ చేయనున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బాజీ కార్పొరేటర్లు మాజీ డివిజన్ అధ్యక్షులు మాజీ ప్రధాన కార్యదర్శిలు ఉద్యమకారులు మహిళా సోదరీమణులు యువత కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని బిఎల్ఆర్ అన్నారు, మంగళవారం ఉదయం 8 గంటలకు ( రామంతాపూర్) 8 గంటల 30 నిమిషాలకు వెంకట్ రెడ్డి నగర్ ( హబ్సిగూడ) 9 గంటలకు (నాచారం)9 గంటల 30 నిమిషాలకు ( మల్లాపూర్) ఎమ్మెల్యే పాల్గొనే కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు

# బాధ్యతలు స్వీకరించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్



నస్పూర్, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో సోమవారం నూతన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ గా జక్కారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన మురళీమోహన్ బదిలీపై భూపాలపల్లి ఏరియా కు వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇద్దరు సెక్యూరిటీ ఆఫీసర్లను పర్మనెంట్,ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ గార్డుల పాత్ర కీలకమైనదని, సింగరేణి ఆస్తుల రక్షణే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ లు పోగుల స్వామి, రామిరెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ సిర్ర రాజయ్య, జమ్మేదార్ లు కనకయ్య, రామ్ చందర్, నాగ మల్లేష్, కళ్యాణ్, గుర్తింపు సంఘం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఫిట్ సెక్రటరీ ఆడెపు మల్లికార్జున్, మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఆటో డ్రైవర్ పై ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పై మారణాయుధాలతో దుండగుల దాడి



బెల్లంపల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక) బెల్లంపల్లి, ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమార్ ఆటో డ్రైవర్ కంపెల లక్ష్మణ్ లపై ఆరుగురు వ్యక్తులతో దాడి చేయించిన బొప్ప అంజి అనే వ్యక్తి, యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ, చంద్రవేల్లికి సంబంధించిన లక్ష్మణ్ అనే ఆటో డ్రైవర్ ఆటోలో మద్యం మత్తులో ఆటో ఎక్కి ఆటో డ్రైవర్లు నాన ఇబ్బందులు పెడితే కొంచవెల్లి ఆటో స్టాండ్ వద్ద ఉన్న ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమారుని సంప్రదించాడు, తాగి ఆటో డ్రైవర్ల ను ఇబ్బంది పెట్టొద్దు అని ఎంత బతిమిలాడిన వినకుండా నానా బూతులు తిడుతూ, అతని కొడుకులకు ఫోన్ చేసి ఆటో డ్రైవర్లు కొడుతున్నారని వారిని పిలిపించారు. వచ్చిన వాళ్లు ఎవరితో ఏమి మాట్లాడకుండా నానా బూతులు తిడుతు ఆటో స్టాండ్ అడ్డా దగ్గర కూర్చున్న ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమారును కొంపెల లక్ష్మణ్ ను బొప్పా అంజి బొప్పా అవినాష్ ఎండి సాదిక్ కొంతమంది వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేశారు. బయపడి వెంటనే అక్కడి నుంచి కట్ట రామ్ కుమార్ తప్పించుకొని పారిపోయి పోలీస్ స్టేషన్లో సంప్రదించారని వారు తెలిపారు. పోలీసు వారు వచ్చే సమయానికే కొంపెల లక్ష్మణులు గాయపరిచారు. వీరిద్దరిపై దాడికి నిరసనగా స్వచ్ఛందంగా బెల్లంపల్లి నియోజకవర్గం ఆటో ల బందు పిలుపునివ్వడం జరిగింది . స్వచ్ఛందంగా ఆటోలో బందుకు సహకరించిన ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు ఓనర్ కు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఇక ముందు ఇలాంటి దాడులు ఆటో డ్రైవర్ల మీద ప్యాసింజర్లు జరగకుండా చూడాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కి 150 మంది ఆటో డ్రైవర్లు సంతకాలు చేసి వినతిపత్రం ఇచ్చారు. ఆటో డ్రైవర్ల పై ఎలాంటి దాడులు జరుగకుండా చూడాలని పట్టణ సీఐ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నిర్వహించిన అలాయ్ బలై కార్యక్రమం



తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ (14) సంగారెడ్డి వట్ పల్లీ అందోల్ నియోజకవర్గం మాజీ శాసనసభ సభ్యులు చంటి క్రాంతి కిరణ్ నిర్వహించిన అలై బలై కార్యక్రమానికి బయలుదేరుతున్న కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున కదిలి వెళుతున్నారు ఆందోల్ మండల్ సంగుపేట్ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆలయ బలే కార్యక్రమాన్ని బయలుదేరారు

## పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంకు విరాళం

- ఆల్ ఫోర్స్ అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి

కొడిమ్యాల ప్రతి నీది అక్టోబర్ 14.తెలంగాణ దినపత్రికకోడిమ్యాల గ్రామానికి చెందినవారు వృత్తి రీత్యా కరీంనగర్లో స్థిరపడినారు వారు కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ అధినేత డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి వనజ రెడ్డి కొడిమ్యాల గ్రామ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం లో ఉంది అని కమిటీ సభ్యుల ద్వారా తెలుసుకొని ఆలయ పునః నిర్మాణం కొరకు ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు పోచమ్మ ఆలయ నిర్మాణ కమిటీ వారికి అందజేశారు ఆల్ ఫోర్స్ అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి వనజ రెడ్డి కు కొడిమ్యాల ప్రజల తరపున పోచమ్మ ఆలయ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఊళ్లే పోచమ్మ తల్లి ఆశీర్వాదాలు మీకు ఎల్లవేళలా ఉంటాయని పట్టభద్రులుగా ఎన్నికవుతారు అని కొడిమ్యాల గ్రామం తరపున కోరుకుంటున్నాము కొడిమ్యాల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు సివి బాలమురళి, కె హెచ్ సునీల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, వయోజన విద్య, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పంచాయతీ శాఖ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని, 250 మంది జనాభా కన్నా అధికంగా గల వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి అనుసంధానమయ్యే బిటి రోడ్లు, మరమ్మత్తు వివరాలతో నిబంధనలకు లోబడి నివేదిక అందించాలని తెలిపారు. పెన్షన్, భూగర్భ జల, వంతెనలు, సెగ్రిగేషన్ షెడ్లతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇతర ప్రజా ప్రయోజనకర పనులను వేగవంతం చేయాలని తెలిపారు. సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు ఈ నెల 15 నుండి 19వ తేదీ వరకు జిల్లాలోని 4 మండలాలలో ఎంపిక చేసిన 10 గ్రామపంచాయితీలలో పర్యటిస్తారని, గ్రామాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తారని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జైపూర్ మండలంలో బెజ్జాల, గంగిపల్లి, 16వ తేదీన హాజీపూర్ మండలం వేంపల్లి, పెద్దపేట, 17వ తేదీన జైపూర్ మండలం టేకుమట్ల, హాజీపూర్ మండలం బుద్ధిపల్లి, 18న దండేపల్లి మండలం కన్నెపల్లి, ధర్మారావుపేట, 19న చెన్నూరు మండలం లింగంపల్లి, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని, ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పనుల వివరాలను వేరువేరుగా నివేదికలు రూపొందించి అందించాలని, మానిటర్స్ సభ్యులు ఆయా తేదీలలో గ్రామాలలోని ప్రజలను కలిసి అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకుంటారని తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం సంబంధించిన సర్వే ప్రక్రియను పరిశీలిస్తారని, ఇప్పటి వరకు 11 మండలాలలో సర్వే ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. మానిటర్స్ సభ్యులు గ్రామాలలో పర్యటించే సమాచారాన్ని ఆయా గ్రామాల ప్రజలకు ముందుగా తెలియజేయాలని, మండల స్థాయి అధికారులు ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని, గ్రామాలలో కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను ఫొటోగ్రాఫ్ కలిపి కేంద్రానికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకాల క్రింద గ్రామాలలో వ్యవసాయానికి సాగునీరు, త్రాగునీరు, గ్రామాలను మండల కేంద్రాలకు అనుసంధానం చేసే అంతర్గత రహదారుల ఏర్పాటుపై అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన శివారెడ్డి జెవెల్లర్స్ అధినేత రంగాపురం శివారెడ్డి



తెలంగాణ పత్రిక,: పానుగల్ మండలం రిపోర్టర్ కురుమూర్తి రేమద్దుల గ్రామానికి చెందిన గోకం వెంకటేష్ మిత్రుడు ఆహ్వానం మేరకు వారి కూతురు మొదటి జన్మదిన వేడుకకు శివారెడ్డి జ్యువెలర్స్ వనపర్తి అధినేత.. శ్రీ రంగాపురం శివారెడ్డి గారు హాజరై చిన్నారిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారఅనంతరం ఇటీవల విడుదలైన ఉపాధ్యాయ ఫలితాలలో రేమద్దుల గ్రామానికి చెందిన గోకం ప్రియాంక గారు %జా+ు% ఉద్యోగం సంపాదించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన సందర్భంగా వారికి శ్రీరంగాపురం శివారెడ్డి గారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్-14 (తెలంగాణ పత్రిక):ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, అన్నారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కోటగడ్డ గ్రామం ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు కీర్తిశేషులు

- ఎర్రం పైడి అన్న తల్లి, ఎర్రం లక్ష్మి హార్ట్ స్ట్రోక్ శేషులు తోకోటగడ్డ గ్రామంలో ఆకస్మిక మృతి చెందగా మృతి దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ,

తెలంగాణ పత్రిక అక్టోబర్ 14,(ములుగు జిల్లాప్రతినిధి) గోవిందరావుపేట మండలం యం. యస్. పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు మునగాల వెంకన్న మాదిగ చంటి భద్రయ్య మాదిగ,లతో కలసి, ఎమ్మార్పియస్ జాతీయనాయకులు ఇరుగు పైడి



మాదిగ, ఎర్రం పైడి మాదిగ అన్న, తల్లి మృత దేహానికి పూలమాల వేసి నీవల్లర్పించ్చినారు,

## అకాల వర్షంతో ఆందోళన చేస్తున్న రైతన్నలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ (14) సంగారెడ్డి వట్ పల్లీ జిల్లాలో అకాలంగా కురుస్తున్న వర్షాలకు రైతన్నలు ఆందోళన చెందుతున్నారు వాట్ పల్లి మండల్ లోని పలు గ్రామాల్లో వర్షం బీభత్సం సృష్టిస్తుంది అకాలంగా వర్షాలు కురవడం వల్ల పంటలు పాడవుతాయని మండలంలోని పలు గ్రామాల రైతన్నలు వాపోతున్నారు చేతికొచ్చిన పంట నీటి పాలవుతుంది అనే బెంగ పెట్టుకున్నారు ఇప్పుడు అన్ని పంటలన్నీ కోత కోస్తున్న సమయంలో ఇలా వర్షం పడడం తో పత్తి పంటలో కాయలు రాలిపోతున్నాయి కంది పంటలో గూడ వచ్చిన పంట నేలకొరుగుతుందని చాలా బాధగా ఉందని రైతన్నలు బాధా పడ్తున్నారు చేతికొచ్చిన పంట ఇలా వర్షం ఫాలో అవ్వడం చాలా బాధాకరమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

---



చేన్లో కంది పంట వేసిన రైతు ఇలా వర్షం పడడంతో చేతికొచ్చిన పంట నీళ్ల పాలవుతుందని బాధపడుతున్నారు ఇలా పూతకు వచ్చే సమయంలో వర్షం పడడం చాలా బాధగా ఉందని ఆందోళన చెందుతున్నాడు

- యువరైతు రాజు



15 రోజుల్లో పంట చేతుకొస్తున్న సమయంలో ఇలా వర్షం పడడంతో వరి పంట నేలకు ఒరిగిందని బాధపడుతున్న రైతు అడవి రెడ్డి కోతల సమయంలో ఇలా వర్షం పడడం చాలా బాధగా ఉంది నోటికొచ్చిన ముద్ద నీల కొరకడం అంటే ఇదేనేమో అని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు

- అడవి రెడ్డి



వర్షం పడడం ఎంతో బాధ అని బాధగా ఉందని రైతు ఆందోళన చెందుతున్నాడు పత్తి పంటలు చేతికొస్తున్న సమయంలో ఇలా వర్షం పడటం వల్ల కాయలు రాలిపోతున్నాయని విప్పిన పత్తి నల్లగా మారుతుందని ఆందోళన చెందుతున్నారు పత్తి నల్లగా మారితే గిట్టుబాటు ధర కూడా రాదని చాలా బాధపడుతున్నారు

రైతు ఎల్లయ్య

## రవీందర్ బాగున్నావా..? మీ కార్యక్రమాలు బాగున్నాయి..



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్,14,(తెలంగాణ పత్రిక) మంచి భవిష్యత్ ఉంది.. ప్రజల్లో ఉంటూ సమస్యలపై పోరాటం చేయు.భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ కు కేసీఆర్ ప్రశంసలు.జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా కేసీఆర్ ను కలిసిన రవీందర్ యాదవ్.కష్టపడిన ప్రతివారికి పార్టీలో గుర్తింపు దక్కుతుందని హామీ. భారాస అధినేత కేసీఆర్ ను శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్.. తన జన్మదినం సందర్భంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కార్యక్రమాలు చాలా బాగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. రవీందర్ యాదవ్ కు బర్త్ డే విషెస్ తెలిపి, శాలువాతో కేసీఆర్ సన్మానించారు. రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని, తెలంగాణ ఉద్యమంలో పోరాడిన విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న తీరును, శేరిలింగంపల్లిలోని పార్టీ వివరాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. సేవా కార్యక్రమాల్లో ముందు ఉండటంపై కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించినట్లుగా రవీందర్ యాదవ్ తెలిపారు. కష్టపడి పని చేసే వారికి పార్టీలో సరైన గుర్తింపు లభిస్తుందని కేసీఆర్ వెల్లడించారన్నారు. ప్రతి ఏడాది లాగే తమ అధినేత కేసీఆర్ ను కలిసి, తన జన్మదినంను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. శేరిలింగంలపల్లిలో ఎంత మంది నేతలు పార్టీని వీడిన వచ్చిన నష్టమేమి లేదని రవీందర్ యాదవ్ అన్నారు. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో పార్టీని గెలిపిస్తామని, ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. త్వరలోనే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయనున్నట్లు రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు..

## ఫారెస్ట్ ఆఫీస్‌లో లిక్కర్ పార్టీ

- ముగ్గురు అధికారులపై వేటు



జగిత్యాల పట్టణం అక్టోబర్14(తెలంగాణ పత్రిక)దసరా వేడుకలను అటవీశాఖ కార్యాలయాన్ని బార్ %డ% రెస్టారెంట్‌గా మార్చేసిన అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది ముగ్గురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.దసరాకు ఒక రోజు ముందు నుంచే కార్యాలయంలో మందు పార్టీ తో అధికారులు విందు చేసుకున్నారు. చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధుల పైనా అధికారులు చిందులు తొక్కారు మీడియా కథనాలతో అటవీ శాఖ అధికారులు స్పందించారు.విచారణ చేపట్టిన అటవీశాఖ అధికారులు జగిత్యాల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అరుణ్ కుమార్‌తో పాటు, ముత్యంపేట బీట్ ఆఫీసర్ సాయిరాంపై సస్పెన్షన్ వేటు వేసింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగి వాచర్ లక్ష్మణ్‌ను విధుల నుంచి తొలగించింది.

## ఏటీసీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

తెలంగాణ పత్రిక ప్రతినిధి, మందమర్రి అక్టోబర్ 14:- ప్రస్తుత పారిశ్రామిక సంస్థలకు నైపుణ్య మానవ వనరులను అందించడమే లక్ష్యంగా, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా టాటా టెక్నాలజీ సహకారంతో నూతనంగా నిర్మించబడిన అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ)లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని పట్టణ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ సోమవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏటీసీ కేంద్రంలో ఆరు కోర్సులు నిర్వహిస్తుండగా, అందులో మూడు కోర్సులు ఒక సంవత్సరం కాలవ్యవధి, మిగిలిన మూడు కోర్సులు రెండు సంవత్సరాల కాలవ్యవధి కలిగి ఉన్నాయని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తిగల అభ్యర్థులు అక్టోబర్ 14 నుండి అక్టోబర్ 19 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఐటిఐ వెబ్సైట్ లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అనంతరం కళాశాల పని వేళలో కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

## వేములవాడ రాజన్న సేవలో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ ఫ్యామిలీ

- మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ..



వేములవాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్రమంత్రి కొండ సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు, అనంతరం ఆలయ పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# జి న్ సాయిబాబా ఘన నివాళి



**నస్పూర్, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):** ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్,మానవ హక్కుల కార్యకర్త జి ఎన్ సాయిబాబా ని హిందుత్వ ఫాసిస్టు పాలక ప్రభుత్వం సుదీర్ఘ కాలం అక్రమంగా నిర్బంధించడంతో అనారోగ్యం బారిన పడి మరణించాడు. ఇది ముమ్మాటికీ రాజ్యం చేసిన హత్యగా భావిస్తున్నది. ప్రొఫెసర్ తన జీవిత కాలమంతా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణ డిమాండ్ ను బలపరిచారు. ఏఐపిఆర్ఎఫ్ ను ఏర్పాటు చేసి ఆ సంస్థ ఆధ్వర్యంలో 1997 డిసెంబర్ 27, 28 తేదీలలో వరంగల్ కేంద్రంలో "ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్ష బహిరంగ సభ " జరిపి "వరంగల్ డిక్లరేషన్" ప్రకటించడంలో కీలకపాత్ర పోషించారు. ఆ తర్వాత కాలంలో వరంగల్ డిక్లరేషన్ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా మారింది. అంతర్జాతీయ హక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ కార్యకలాపాలలో కూడా తన వంతు కృషి చేశారు. చిరకాల ఆదివాసీ నేస్తంగా మారినారు. సామ్రాజ్యవాద అనుకూల భారత పాలకులు దేశంలోని సహజ వనరులను, సంపదను దోచిపెట్టేందుకు భారతదేశంలో పీడిత ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కుతూ హక్కుల కార్యకర్తలను, మేధావులను, ప్రొఫెసర్లను, లాయర్లను, విద్యార్థులను తీవ్రంగా అణచివేస్తూ వారిపై అక్రమ ఉపా కేసులు నమోదు చేసి ఎలాంటి విచారణ లేకుండా ఏళ్ల తరబడి జైలలో నిర్బంధించి చంపేస్తున్నారు అనడానికి నిదర్శనం ప్రొఫెసర్ సాయిబాబా మరణం. సాయిబాబ ఆపరేషన్ గ్రీన్ హంట్ వ్యతిరేక క్యాంపెయిన్ కి నాయకత్వం వహించినందుకు 2014లో మహారాష్ట్ర పోలీసులు గడ్చిరోలి జిల్లా అహేరి ఠానాలో ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ ఉపా కేసు నమోదు చేసి 9 ఏళ్ళు అండా సెల్ లో బంధించి చిత్రహింసలు పెట్టారు. ఈ కాలంలో ప్రొఫెసర్ సాయిబాబా కు అందించాల్సిన కనీస రాజ్యాంగ హక్కులు, సౌకర్యాలు నిరాకరించారు. దీంతో కేవలం పోలియో సంబంధిత ఒకే ఒక్క వ్యాధి కలిగివున్న సాయిబాబకు గుండె జబ్బు,కిడ్నీ,నరాల వ్యాధి వంటి 17 రకాల వ్యాధులు వచ్చాయి. ఆ సమయంలో జైలు యాజమాన్యం, పాలకులు కనీసం చికిత్స అందించకుండా జైలులో చంపాలని చూసినప్పటికీ సుప్రీంకోర్టు తీర్పుతో నిరపరాధిగా 9 ఏళ్ల తర్వాత విడుదలైనాడు. ఇటీవల న్యూ ఢిల్లీ, హైదరాబాద్ లలో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ తాను, ఇతర ఖైదీలు అనుభవించిన కఠిన పరిస్థితితులను, జైలులో అమలులో ఉన్న కుల వివక్షతను బట్టబయలు చేశారు. చివరి వరకు మానవ హక్కుల కార్యకర్తగా కొనసాగుతానని స్పష్టం చేసిన జి.ఎన్ సాయిబాబ సార్ మృత్యువుతో పోరాడుతూ అమరుడైనాడు. ప్రొఫెసర్ సాయిబాబ మరణానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నాము. దేశ వ్యాప్తంగా వివిధ జైళ్ళలో సుదీర్ఘ కాలంగా ఎలాంటి విచారణ లేకుండా మగ్గుతున్న ఉపా బాధితులను, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదే సందర్భంగా మానవ హక్కులను కాలరాస్తున్న ఉపా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఉద్యమాభివందనాలు. తెలంగాణ ప్రజా ఫ్రొంట్ జిల్లా కన్వేయర్(టీ జైపాల్ సింగ్) ప్రజా కళ్ల మండలి జిల్లా కన్వేయర్ (ఆడేపు సమన్న), తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సింగరేణి కార్మికుడి మృతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):–** జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగరేణి ఏరియాలోని కాసీపేట 2 గనిలో కోల్ కట్టర్ గా విధులు నిర్వహిస్తున్న సింగరేణి కార్మికుడు కంశెట్టి కిరణ్ కుమార్ (45) మృతి చెందాడు. బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సింగరేణి కార్మికుడు కిరణ్ కుమార్ బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి వెళ్లి, తిరిగి తన స్వగ్రామమైన రామకృష్ణాపూర్ పట్టణానికి తన ద్విచక్ర వాహనంపై తిరిగి వెళుతుండగా, బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఉన్న విద్యుత్ స్తంభాన్ని అదుపుతప్పి వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా సోమవారం మృతుని కుటుంబ సభ్యులను గని సంక్షేమ అధికారి, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, నాయకులు బోనగిరి రవి, శంకర్, బాపులు పరామర్శించి, కిరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, అంత్యక్రియల నిమిత్తం కిరణ్ తండ్రికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కిరణ్ అంత్యక్రియలు వారి సొంత గ్రామమైన జమ్మికుంటలో నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎర్రజెండాలన్నీ ఏకం కావాలి, దోపిడి లేని రాపిడి లేని రాజ్యాన్ని స్థాపించాలి

**బెల్లంపల్లి అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)** మంచిర్యాల జిల్లా కమిటీ ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని కొత్త బస్టాండ్ ఎం సి పి ఐ పార్టీ ఆఫీసులో పసులేటి వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన ఎం సి పి ఐ యు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి, మాట్లాడుతూ, ఎం సిపిఐ యు వ్యవస్థాపక నేత, అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్, మాజీ ఎమ్మెల్యే 16వ వర్ధంతి సందర్భంగా 17 అక్టోబర్ 2024న ఉదయం 11 గంటలకు కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల స్థూపం వద్ద మచ్చాపురం వరంగల్ జిల్లా లో జరుగు సదస్సులను జయప్రదం చేయాలని, తెలిపారు. కామ్రేడ్ ఓంకార్ నాటి ఉమ్మడి నల్గొండ నేటి సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలం ఏపూరు గ్రామంలో జన్మించారు, తన 14వ ఏటనే గ్రామంలో భూస్వాములు నాటి నైజం పరిపాలనలో కాసిం రాజ్వీ సేనలు కొనసాగిస్తున్న దోపిడీ, వెట్టి, చాకిరీ బానిసత్వానికి మహిళలపై సాగిస్తున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభలో చేరి గొరిల్లా శిక్షణ పొందిన సభ్యుడిగా, దళ నాయకుడిగా, ఏరియా దళ కమాండర్ గా నైజాం రజాకారు, భూసాబ్ మీ శక్తుల ఆగడాలపై మడమతిప్పని పోరాటం కొనసాగించారు. ఆ పోరాటంలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పెంచడంలో ప్రముఖ పాత్ర పోషించారు. కామ్రేడ్ ఓంకార్ ఉద్యమ పోరాట కాలంలో నల్లగొండ,ఖమ్మం, కరీంనగర్,వరంగల్ జిల్లాల్లో ముఖ్యంగా గోదావరి ప్రాంత పోరాటాలలో ఆదివాసులతో మమేకమై నిర్వహించిన పోరాటపాత్ర గణనీయమైనది. పోరాట విరిన తర్వాత పార్టీ నిర్ణయం మేరకు వరంగల్ జిల్లాలో నాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ, 1964లో మారుతిష్టు పార్టీ నిర్మాణంలో, 1984 నుండి పార్టీ వ్యవస్థాపక నేతగా అమృతం పొంది వరకు ఎంసీపీఐ పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక ఓంకార్ , పోషించారు, అని తెలిపారు. ఈ పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగోనె కుమారస్వామి, ఎం సి పి ఐ యు,



ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, ఎం సి పి ఐ యు, పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ఎం సి పి ఐ యు, కొండా శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు, ఆరెపల్లి సతీష్, ఆకాష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## డి. ఎస్. సి జిల్లాలో తృతీయ స్థానం సాధించిన మౌనిక



**బెల్లంపల్లి అక్టోబర్ 14: (తెలంగాణ పత్రిక )**టీచర్ పోస్ట్ సాధించాలనే పట్టుదలతో చదివి డి. ఎస్. సి పరీక్షలో జిల్లాలో తృతీయ స్థానం సాధించింది ఆలేటి మౌనిక. బెల్లంపల్లి హనుమాన్ బస్తీ కి చెందిన మౌనిక స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లో ఈ ఘనత సాధించింది. సింగరేణి ఉద్యోగియైన తండ్రి ఆలేటి లక్ష్మణ్, తల్లి సుజాత ప్రోత్సాహం తో కరీంనగర్ శ్రీనుస్ ఇంగ్లీష్ చాంప్స్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్నారు. మొదటి నుండి చదువులో ప్రథమంగా నిలిచిన మౌనిక కొద్ది రోజులు ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఈసారి ఎలాగైనా టీచర్ పోస్ట్ సాధించాలనే దృఢసంకల్పంతో మొదటి ప్రయత్నంలోనే టీచర్ గా ఎంపికైనారు. టీచర్ పోస్ట్ సాధించిన మౌనికను కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# 43లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

### సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ 7 లక్షల రూపాయలతో నసురుల్లాబాద్ మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ







**బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక (అక్టోబర్ 14)**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రములో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న నసురుల్లాబాద్ మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,అధికారులు అభివృద్ధి,శంకుస్థాపన కార్యక్రమాల వివరాలు కోటి 43లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన 12 లక్షల రూపాయలతో నసురుల్లాబాద్ ప్రధాన రహదారి నుండి మండల కేంద్రము వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ 7 లక్షల రూపాయలతో నసురుల్లాబాద్ మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ అనంతరం నసురుల్లాబాద్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదు అని రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వాన కాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ,ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం దాన్యాన్నికి ప్రోత్సహకంగా క్వింటాలుకు 500/– బోనస్ ఇవ్వడం జరుగుతుంది, కావున రైతులు సద్వినియోగ పరచుకోవాలని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదు అని ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/– రూపాయలకు,కామన్ గ్రేడ్ 2300/– రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా,తేమ 17% లోపు ఉండేల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు.

## గ్రామాలలో శునకాల వలన భయం భయం



**తెలంగాణ దినపత్రిక, శంషాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14.**.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ గడ్డ కాలనీ, బృందావన్ టౌన్ షిప్,సంజయ్ వాడ రోడ్లపై వీధి కుక్కల గుంపులు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఈ ప్రాంతంలో నుండి పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లల తల్లిదండ్రులు, వారి భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రద్దీగా ఉండే రోడ్లపై కుక్కల సంచారం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముంది. వీధి కుక్కల సంఖ్య పెరగడంతో, స్థానికులు పట్టణ పాలకులను వెంటనే చర్యలు తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# బెల్లంపల్లి ఆటో డ్రైవర్ పై ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పై మారణాయుధాలతో దుండగుల దాడి

**బెల్లంపల్లి, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)** బెల్లంపల్లి, ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమార్ ఆటో డ్రైవర్ కంపెల లక్ష్మణ్ లా పై ఆరుగురు వ్యక్తులతో దాడి చేయించిన బొప్ప అంజి అనే వ్యక్తి, యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ, చంద్రవెల్లికి సంబంధించిన లక్ష్మణ్ అనే ఆటో డ్రైవర్ ఆటోలో మద్యం మత్తులో ఆటో ఎక్కి ఆటో డ్రైవర్లు నాన్న ఇబ్బందులు పెడితే కొంచవెల్లి ఆటో స్టాండ్ వద్ద ఉన్న ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమారుని సంప్రదించాడు, తాగి ఆటో డ్రైవర్ల ను ఇబ్బంది పెట్టొద్దు అని ఎంత బతిమిలాడిన వినకుండా నానా బూతులు తిడుతూ, అతని కొడుకులకు ఫోన్ చేసి ఆటో డ్రైవర్లు కొడుతున్నారు అని వారిని పిలిపించారు.వచ్చిన వాళ్లు ఎవరితో ఏమి మాట్లాడకుండా నానా బూతులు తిడుతు ఆటో స్టాండ్ అడ్డా దగ్గర కూర్చున్న ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమారును కొంపెల లక్ష్మణ్ ను బొప్పా అంజి బొప్పా అవినాష్ ఎండి సాదిక్ కొంతమంది వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేశారు. బయపడి వెంటనే అక్కడి నుంచి కట్ట రామ్ కుమార్ తప్పించుకొని పారిపోయి పోలీస్ స్టేషన్లో సంప్రదించారు. అని వారు తెలిపారు. పోలీసు వారు వచ్చే సమయానికే కొంపెల లక్ష్మణులు గాయపరిచారు, వీరిద్దరిపై దాడికి నిరసనగా స్వచ్ఛందంగా బెల్లంపల్లి నియోజకవర్గం ఆటో ల బందు పిలుపునివ్వడం జరిగింది . స్వచ్ఛందంగా ఆటోలో బందుకు సహకరించిన ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు ఓనర్ కు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఇక ముందు ఇలాంటి దాడులు ఆటో డ్రైవర్ల మీద ప్యాసింజర్లు జరగకుండా చూడాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కి 150 మంది ఆటో డ్రైవర్లు సంతకాలు చేసి వినతిపత్రం



ఇచ్చారు. ఆటో డ్రైవర్ల పై ఎలాంటి దాడులు జరుగకుండా చూడాలని పట్టణ సీఐ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి

**తెలంగాణ దినపత్రిక, శంషాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 14.**.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలంటూ బిజెపి నాయకులు రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ను కలిసి దరఖాస్తును అందజేశారు. గగన్ పహాడ్ లో రోడ్లు సరిగ్గా లేవని ఎటు చూసినా గుంతల రోడ్లు ఏర్పడ్డాయని రహదారి నుండి గ్రామాలకు వెళ్లే దారి మొత్తం గుంతల మయంగా మారిపోయిందని తెలిపారు.రోడ్లన్నీ ఇంత అధ్వానంగా మారినా జిహెచ్ఎంసి అధికారులు పట్టి పట్టినట్టు ఎందుకు వ్యవహరిస్తున్నారని సూరెడ్డి వినయ్ రెడ్డి ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చలేదని ఈ సందర్భంగా సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. ఎటు చూసినా గుంతల రోడ్లు డ్రైనేజీ నీరు రోడ్డు మీద ప్రవహించడంతో పాదచారులకు వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా ఉందని అన్నారు. చిన్నపిల్లలు వ్యాధిన బారిన పడుతున్నారని తీవ్రంగా నాయకులపై మండిపడ్డారు. ఒకసారి వచ్చి



నాయకులు చూస్తే వారికి అర్థమవుతుందని అన్నారు వెంటనే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైనటువంటి రోడ్డు,డ్రైనేజీ వ్యవస్థను వెంటనే పట్టించుకోని సరి చేయవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాగాన్ని శివకుమార్ సామ రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ కాయిల్స్ చోరీ

**తెలంగాణ పత్రిక కోటగిరి.నిజామాబాద్ జిల్లా.**పోతంగల్ మండలంలోని సబ్ స్టేషన్ పరిధిలోని జల్లాపల్లి, లింగపూర్ గ్రామాల శివారులో వ్యవసాయ క్షేత్రాలలో ట్రాన్స్ఫార్మర్ల నుండీ కాపర్ కాయిల్స్ ను రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు సోమవారం ఏఈ నర్సరెడ్డి తెలిపారు. జల్లాపల్లి శివారులో ఒకటి, లింగాపూర్ శివారులో రెండు వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లను కిందపడేసి అందులోంచి కాపర్ కాయిల్స్ లను దొంగిలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# క్రీడాకారులకు చేయూతనిస్తాం

### -మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మిరాజమల్లు

**సుల్తానాబాద్,అక్టోబర్–14 (తెలంగాణ పత్రిక):**క్రీడాకారులకు చేయూతనిస్తామని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మిరాజమల్లు అన్నారు.యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సీఎం కప్ టార్చ్ ర్యాలీని సోమవారం పెద్దపల్లి లో జెండా ఊపి ప్రారంభించిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు. వారితో కలిసి ర్యాలీలో పాల్గొన్న సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు.ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి సుల్తానాబాద్ శాస్త్రినగర్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరామణారావు మాట్లాడుతూ,ప్రభుత్వం చదువుతో పాటు



విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేందుకు ఎంతో ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతోందని, యువత ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు.

## పట్టణ పోలీసులకు

# దడ పుట్టిస్తున్న దొంగ...

### పట్టణంలో ఆగని దొంగతనాలు పట్టించుకోని పోలీసులు - భయాందోళనలో పట్టణ ప్రజలు..



**జగిత్యాల పట్టణ ప్రతినిధి అక్టోబర్11(తెలంగాణ పత్రిక):** మన దేశంలో పోలీస్ వ్యవస్థ ఎంత వెనకబడి ఉందో, నేరస్థులు ఎంత అడ్వాన్స్‌గా ఉంటున్నారో చెప్పేఘటన ఇది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లాకేంద్రమైన జగిత్యాల పట్టణంలో వరుస దొంగతనాలు ఆగడం లేదు. తాళం వేసి ఉన్న ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. నగదు ఆభరణాలు ఎత్తుకెళ్తున్నారు. రెచ్చిపోతున్నదొంగలను నియంత్రించేందుకు పట్టణ పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని పట్టణ ప్రజల నుండి ఆందోళన వ్యక్తం అవుతుంది. పండగ పూట ఇంటికి తాళంవేసి ఊరెళితే చాలు దొంగలు ఇళ్ళలో చొరబడి బీభత్సం సృష్టిస్తున్నారు. అయితే గడచిన రెండు నెలల్లో జగిత్యాల పట్టణంలోని గోవిందుపల్లె, వెంకటాద్రి నగర్, శంకులపల్లి, శివాజీ వాడ లోని ఇళ్లలో వేరు వేరు రోజుల్లో దొంగతనాలు జరిగిన పట్టణ పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

శంకులపల్లిలో ఒక ఇంట్లో, గోవిందు పల్లెలో మూడిళ్లలో.. దొంగతనాలు జరిగాయి. ఈ దొంగతనాలపై ఇక్కడి ప్రజలు తేరుకోక ముందే ఇదే ప్రాంతంలోని శివాజీ వాడలో తాళం వేసిన ఇంటిలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. అయితే గత ఆరు ఇళ్లలో దొంగతనాలు జరిగినప్పటికి, టెక్నాలజీ పెరిగిన సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పోలీసులు దొంగను పట్టుకోకపోవడంపై పట్టణ ప్రజలలో అసంతృప్తి చెందుతున్నారు. అంతేకాకుండా పోలీస్ దర్యాప్తు లేకపోగా,అస్తుల రికవరీలో నిర్లక్ష్యం ప్రదర్శించడంపై భాదితుల నుండి పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొంటున్నారు. పట్టణ శివారు కాలనీలనే టార్గెట్ చేసుకొని విజృంభిస్తున్న దొంగల నియంత్రణకు శివారు ప్రాంతాలపై పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో దొంగలు విజృంభిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించిదొంగల నియంత్రణకు గట్టినిఘా ఏర్పాటు చేయాలని గోవిందు పల్లి, వెంకటాద్రి నగర్, శంకులపల్లి,ఎస్.కె.ఎన్.ఆర్ డిగ్రీ కాలేజ్ ఏరియా కాలనీల ప్రజలు కోరుతున్నారు.



## కొలొస్ట్రమ్.. గొప్ప ఫుడ్ సప్లిమెంట్!



కొలొస్ట్రమ్ పేరు మనకు అంతగా పరిచయం లేకపోవచ్చు. కానీ, ఆవు ముర్రుపాలు లేదా జున్నుపాలనే ఇంగ్లీష్‌లో కొలొస్ట్రమ్ అంటారు. దూడకు జన్మనిచ్చిన తర్వాత ఆవు పొదుగు నుంచి కొన్ని రోజులపాటు విడుదలయ్యే ముర్రుపాలను 'ద్రవరూప బంగారం' (లిక్విడ్ గోల్డ్)గా భావిస్తారు. ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, యాంటిబాడీస్ పుష్కలంగా ఉండే ఆవు ముర్రుపాలు మన శరీర కణాల మరమ్మతు, గాయాలు మాన్పడం, రోగ నిరోధక వ్యవస్థ, పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయని వివిధ అధ్యయనాల్లో వెల్లడైంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ముర్రుపాలను భారతదేశంలో వేల సంవత్సరాల కిందటే ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించారు. వీటిపై శాస్త్రీయ అధ్యయనం 1799లో క్రిస్టఫ్ విల్‌హెల్మ్ హూఫ్‌లాండ్ నిర్వహించాడు. మన ఆరోగ్యానికి అండగా నిలిచే ఆవు ముర్రుపాలు ఇప్పుడు పొడి, ట్యాబ్లెట్ల రూపంలో సప్లిమెంట్లుగా దొరుకుతున్నాయి. వీటి మేలు గురించి తెలుసుకుందాం.

అథ్లెట్ల ప్రదర్శన మెరుగుపడటానికి, వాళ్లు గాయాల నుంచి త్వరగా కోలుకోవడానికి కొలొస్ట్రమ్ సాయపడుతుంది. కొలొస్ట్రమ్‌లో ఇమ్యునోగ్లోబ్యులిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన రోగ నిరోధక వ్యవస్థకు గొప్పశక్తినిస్తాయి. దీంతో మనం ఇన్ఫెక్షన్ల బారినపడే ముప్పు తగ్గుతుంది. రోజుకు ఒకటి చొప్పున కొలొస్ట్రమ్ సప్లిమెంట్ తీసుకునే 79 శాతం మంది లాలాజలంలో యాంటి బాడీస్ మోతాదు పెరిగినట్టు పరిశోధకులు గుర్తించారు. అలా ఈ సప్లిమెంట్లు మన శ్వాసనాళాన్ని ఇన్ఫెక్షన్ల బారినపడకుండా నివారిస్తాయట. అంతేకాదు.. కొలొస్ట్రమ్‌లో లాక్టోఫెరిన్, లైసోజైమ్ అనే యాంటిమైక్రోబియల్ (సూక్ష్మజీవి నిరోధక) ప్రొటీన్లు ఉంటాయి. ఇవి ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్ల నుంచి మనకు రక్షణను ఇస్తాయి. అయితే కొలొస్ట్రమ్ సప్లిమెంట్లను పాలంటే అలర్జీ ఉన్నవాళ్లు కొంచెం ఆలోచించి తీసుకోవాల్సి ఉంటుంది. పైగా వీటికి అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) నుంచి అనుమతులు కూడా రాలేదు. ఇక ఈ సప్లిమెంట్లు మోతాదు మించితే కడుపు ఉబ్బరం, డయేరియా లాంటి జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. చిన్నపిల్లలు, బాలింతలు వీటిని తీసుకోకూడదు. ఎవరైనా సరే డాక్టర్ల సలహా మేరకే సప్లిమెంట్లను తీసుకోవాలి. కొలొస్ట్రమ్‌కు ఇదే నియమం వర్తిస్తుంది.

## కట్లకుంట గ్రామ మంత్రగాళ్లు..

# తస్మాత్ జాగ్రత్త...?

### మంత్ర గాళ్లను ఒక్కొక్కరిని చంపబోతున్నాం..?

**మేడిపల్లి మండలం అక్టోబర్14(తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని చాకలి అయిలమ్మ విగ్రహం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు వాల్ పోస్టర్ ను అతికించడం జరిగింది. ఆవాల్ పోస్టర్ లోని సారాంశం ఇలా ఉంది.గ్రామ మంత్రగాళ్లు తస్మాత్ జాగ్రత్త,మా సంస్థకు అందిన అనేక ఫిర్యాదుల ఆధారంగా మంత్రగాళ్లను ఒక్కొక్కరిని చంపబోతున్నాం... ఆ పని గచ్చునూతి దగ్గర ఉన్న ఇద్దరి మంత్రగాళ్లతో మొదలుపెడతాము. ఆతరువాత గుండ్ల వాడ కట్టు,గొల్లోల్ల వాడ కట్టు,గౌండ్లోల్లు, పాల కేంద్రం చుట్టూ పక్కల,మాల మాదిగల వాడ కట్టులో వున్న మంత్రగాళ్లు అందరినీ చంపుతాం. ఎవరిని ఎప్పుడు ఎలా చంపుతామో మాకే తెలియదు. గ్రామ ప్రజలకు మనవి ఇప్పటి వరకు మీరు చూస్తూ ఎలా వున్నారో అలాగే వుండండి అలా కాకుండా మంత్ర



గాళ్ళకు సపోర్ట్ చేశారో మీకు కూడా ప్రాణ అపాయం వుండొచ్చు. అనేక మంది అనేక బాధలు పడుతూనే వున్నారు ఈ మంత్ర గాల్లా వల్ల అని ఆ లేఖలో పేర్కొన్నారు.

## సందీప్ వంగా.. జూనియర్ ఎన్టీఆర్.. ఏంటి మ్యాటర్?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ దేవర మూవీ ట్రైలర్ రిలీజ్ కోసం ముంబై వెళ్లారు. అక్కడ ట్రైలర్ ఈవెంట్ జరగబోతోంది. ఈ ఈవెంట్ భారీగానే ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ట్రైలర్ రిలీజ్ కి ముందు స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా జూనియర్ ఎన్టీఆర్ మీట్ అయ్యారు. ఎన్టీఆర్ స్టే చేస్తున్న హొటల్ కి సందీప్ రెడ్డి వంగా వెళ్లి కలిసినట్లు తెలుస్తోంది. ఇద్దరు కొద్దిసేపు మాట్లాడుకున్నారంట అయితే వీరిద్దరూ ఏం మాట్లాడుకున్నారు అనేది మాత్రం బయటకి రాలేదు. దేవర మూవీ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి సందీప్ రెడ్డి వంగా కూడా హాజరయ్యే అవకాశం ఉందనే టాక్ అయితే బిటౌన్ లో వినిపిస్తోంది. సందీప్ రెడ్డి వంగా అర్జున్ రెడ్డి మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ వెళ్లిపోయారు. చాలా కాలంగా ముంబైలోనే ఉంటున్నారు. అర్జున్ రెడ్డి సినిమాని హిందీలో కబీర్ సింగ్ గా రీమేక్ చేసి సూపర్ హిట్ అందుకున్నారు. గత ఏడాది రణబీర్ కపూర్ తో యానిమల్ సినిమా తో ప్రేక్షకుల ముందుకొచ్చారు.

## మెగాస్టార్ 'విశ్వంభర' సినిమాకు

# ఓటీటీ సమస్య..?




ప్రస్తుతం సినిమాలకు థియేట్రికల్ హక్కుల బిజినెస్‌తో సమానంగా జరుగుతుంది ఓటీటీ వ్యాపారం. ఓ సినిమా నిర్మాణంలో ఖర్చుపెట్టిన వ్యయంలో దాదాపు అరవై శాతం పైగా ఓటీటీ హక్కుల రూపంలో వస్తుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అయితే ఇది ఆ సినిమాలో నటీనటులు, దర్శకుడు ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. చిన్న సినిమాల ఓటీటీ హక్కులు తీసుకోవడంలో కాస్త బెట్టు చేసినా ఓటీటీ సంస్థలు ముఖ్యంగా అగ్రతారలు నటించే సినిమాల హక్కులు కొనడంలో పోటీ పడుతుంటాయి. అయితే ఇప్పుడు అగ్రతారల విషయంలో కూడా హక్కులను కొనే ధర విషయంలో ఓటీటీ సంస్థలు అచితూచి అడుగులేస్తున్నాయట. ఇప్పుడు విశ్వంభర ఓటీటీ హక్కుల విషయంలో నిర్మాతలు కోట్ చేసిన అమౌంట్‌ను ఇవ్వడానికి ఓటీటీ సంస్థలు ఆలోచనలో పడ్డారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. సినిమా నిర్మాణ వ్యయం పెరగడంతో విశ్వంభర హక్కుల కోసం పోటీపడుతున్న ఓటీటీ సంస్థలకు నిర్మాతలు అత్యధిక అమౌంట్‌ను కోట్ చేశారు. అయితే నిర్మాతలు ఆశిస్తున్న దానిలో సగం ధరకే ఓటీటీ సంస్థలు విశ్వంభర హక్కులు తీసుకోవడానికి మొగ్గు చూపు తున్నారని సమాచారం.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ప్రజావాణి లో 32 ధరఖాస్తులు స్వీకరణ

**ధాన్యం, ప్రత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి**

**మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేయాలి**

**గ్రామాలలో, మున్సిపాల్టీలలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి** ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రతి మండలంలో సన్న రకం వడ్లకి, దొడ్డు రకం వడ్లకి విడివిడిగా ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని 15 రోజులలో అన్ని కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.జిల్లా లో ప్రత్తి కొనుగోలు చేయుటకు ఏడు మిల్లులు ఏర్పాటు చేయటం జరిగిందని అన్ని మిల్లులకి సూచనలు ఇవ్వటం జరిగిందని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయటానికి అధికారులు చూడాలని తెలిపారు.జిల్లా లో ఎక్కువ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని ఏమైనా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ ఆదేశించారు.తేమ కొలిచే యంత్రాలు, పాడి క్లీనర్స్ లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో కనీస మౌళిక వసతులు, టార్పలిన్ పట్టాలు ఏర్పాటు చేయాలని డి ఆర్ డి ఎ పిడి కి సూచించారు.మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలకి సంబందించి క్షేత్ర స్థాయి లో పర్యటన లు చేస్తూ మండల స్థాయి బృందాలతో కలిసి ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు అందించాలని తెలిపారు.అలాగే ప్రత్యేక అధికారులు మండలాలలో, గ్రామాలలో వారం లో రెండు రోజులు పర్యటనలు చేస్తూ అభివృద్ధి పనులు,శానిటేషన్, హెల్త్,పాఠశాలలు కి సంబందించిన పనులపై నివేదికలు అందించాలని తెలిపారు.ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ లు ఏర్పాటు చేయుటకు జి ఓ విడుదల చేసిందని గ్రామాలలో, మున్సిపాల్టీ లలో త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకి సూచించారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కింద నియోజకవర్గానికి ఒక్క గ్రామం, ఒక్క వార్డు సర్వే పూర్తి చేసి ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయటం జరుగుతుందని మిగిలిన గ్రామాలలో కూడా త్వరలో సర్వే జరుగుతుంది కాబట్టి అధికారులు జిల్లా మొత్తానికి సర్వే కి సంబంధించి ప్రణాళికలు యుద్ధప్రతిపాదికన సిద్ధం చేయాలని సూచించారు.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేస్తూ పరిష్కరించాలని అన్నారు.తహసీల్దార్ లు అందరు ఎస్ ఎస్ ఆర్, స్పెషల్ క్యాంపెనింగ్ డే స్ నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.దసరా పండుగ సెలవులు పూర్తి అయి మరల రెసిడెన్సీయల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ప్రారంభం అవుతాయి కాబట్టి జిల్లా సంక్షేమ అధికారులు పరిశీలించి రెసిడెన్సీ యల్ పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంబానికి సిద్ధం చేయాలని తెలిపారు.నేటి ప్రజావాణి లో భూ సమస్య లకి సంబదించి 9 ధరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి 6,డి ఆర్ డి ఎ కి 3 ధరఖాస్తులు, వ్యవసాయ శాఖ కి 3 ధరఖాస్తులు,డి డబ్ల్యూ ఓ కి 2 ధరఖాస్తులు,ఇతర శాఖలకి సంబంధించి 9 ధరఖాస్తులు, మొత్తం 32 ధరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఆర్ డిఏ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,డియంహెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డిసిఓ పద్మ, డిఎఓ శ్రీధర్ రెడ్డి,సంక్షేమ అధికారులు శంకర్, లత,జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద పోలీసుల స్పెషల్ డ్రైవ్





**బోయినిపల్లి( రాజన్న సిరిసిల్ల జిల్లా).తెలంగాణ పత్రిక:** బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ స్టేజ్ వద్ద ఎస్.ఐ పృద్విధర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలు , డ్రంక్ అండ్ డ్రైవ్,వాహనాల తనిఖీ అని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పృద్విధర్ గౌడ్ మాట్లాడుతూ: వాహనాల సరైన ధృవ పత్రాలు ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినచో జరిమానాతో పాటు కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు,వాహనదారులు సరైన ధ్రువపత్రాలు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.స్పెషల్ డ్రైవ్ లో, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య, కానిస్టేబుల్ రమేష్, హెరీంగార్డ్ సాయిలు, తదితరులు ఉన్నారు.

## "చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కాపూర్ గ్రామంలో"" గ్రామంలో ఉన్న కుల పెద్దలతో మరియు గ్రామ ప్రజలతో ప్రజా ప్రతినిధులతో శాంతి సమావేశం/ పీస్ కమిటీ నిర్వహించిన

**సిద్దిపేట ఏసిపి మధు, సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను**

**భిన్నత్వంలో ఏకత్వంలో అందరూ కలసి కలసిమెలసి ఉండాలి**

**గ్రామంలో ఐక్యమత్యం గా ఉంటే గ్రామ అభివృద్ధికి బాగా తోడ్పాటు నిస్తుంది**

**చిన్నకోడూరు, తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:**సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని సోమవారం రోజున జక్కాపూర్ గ్రామంలోనికుల మతాలతో కాదు అభివృద్ధితో పోటీపడాలి మాట్లాడుతూ ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు, మాట్లాడుతూ జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న సంఘటన జరిగినప్పుడు అందరూ కలసి ఐక్యమత్యంగా ఉంటూ సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎవరో చెప్పుడు మాటలువిని ఐక్యమత్యాన్ని చెడగొట్ట వద్దని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం తప్పకుండా ఉంటుందన్నారు. అనుకోకుండా అకస్మాత్తుగా ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు.ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు.యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. యువత ఉన్నతనమైన ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రంచివేయాలని తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్




మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, గ్రామ పెద్దలు ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల పెద్దలు నాయకులు తదితరులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 13వ వార్డులో సిసి డ్రైనేజ్, పనులు ప్రారంభం




**బెల్లంపల్లి అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక )**13వ వార్డు కౌన్సిలర్ టి పి సి సి ఓ బి సి స్టేట్ వైస్ చైర్మన్,బండి ప్రభాకర్ యాదవ్, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, గడ్డం వినోద్, ఆదేశానుసారం 13వ వార్డు గంగారం నగర్ లో మూడు లక్షల రూపాయలతో సీసీ డ్రైయిన్ పనులకు కొబ్బరికాయ కొట్టి, పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బండి ప్రభాకర్ యాదవ్, మాట్లాడుతూ, ఎమ్మెల్యే చొరవతో, సోమవారం గంగారాం నగర్ లో డ్రైనేజీ పనులు, అలాగే సీసీ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ఆరంభించడం జరిగిందని, వారు తెలిపారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్, బెల్లంపల్లి అభివృద్ధి కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, ఏ ప్రభుత్వం చేయలేని పనులను మన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మన ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలి చైర్పర్సన్ శ్వేత శ్రీధర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు డి ఈ కిరణ్ , టి ఓ అశ్విత్ మున్సిపాల్ సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక:)**రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు అందరూ సద్వినియోగం చేసువాలని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని రాంపల్లి గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఆరబెట్టిన ధాన్యాన్ని శుద్ధిచేసి కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలని కోరారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320, కామన్ గ్రేడ్ కి రూ. 2300, రైతులు సన్న రకం ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే ప్రభుత్వం నుండి ఐదు వందల రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే ముందు రైతులు రైతు బ్యాంకు ఖాతా పాస్ బుక్



జిరాక్స్, ఆధార్ కార్డు, సాగు ధ్రువీకరణ పత్రము ఏఈఓతో ధృవీకరించబడిన పత్రాలను కొనుగోలు కమిటీ కేంద్ర నిర్వాహకులకు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి, ఏపిఎం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, రైతులు, సీసీ గ్రామ సంఘం మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కప్ -2024 లో భాగంగా టార్చ్ రిలే ర్యాలీ

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 14**కొత్తగూడెం కలెక్టరేట్:ముఖ్యమంత్రి కప్పు 2024 లో భాగంగా ఎల్బీ స్టేడియం హైదరాబాద్ నుండి టార్చ్ రిలే ర్యాలీ అక్టోబర్ 03 వ తేదీ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ ర్యాలీ 33 జిల్లాలలో పర్యటిస్తూ ములుగు జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ఇవ్వాళ అనగా మంగళవారం అక్టోబర్ 15 న ప్రవేశించడం జరుగుతుంది.ఈ టార్చ్ ర్యాలీకి ఆహ్వానం పలుకుతూ మంగళవారం రోజున ఉదయం 6 గంటలకు కొత్తగూడెం సెంట్రల్ పార్క్ నుండి ప్రకాశం స్టేడియం వరకు టార్చ్ రిలే ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా లోని అధికారులు, పీఈటీలు, పీడీలు, అన్ని క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థులు, యువజన



సంఘాలు, ఎన్సిసి/ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**ప్రజావాణికి 43 ఫిర్యాదులు**

**అదనపు కలెక్టర్ రెవిన్యూ కె సీతారామారావు**

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 14 :-** నాగర్ కర్నూల్ జిల్లాలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కి వివిధ శాఖలకు చెందిన 43 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు తెలిపారు.జిల్లాకు చెందిన ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారానికి ఎంతో నమ్మకంతో ప్రజావాణి కి వచ్చి తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో మనకు తెలియచెప్పుతారని అందుకు జిల్లాలో ఉన్న ప్రతి అధికారి స్పందించి వారి యొక్క సమస్యలను పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రజల యొక్క సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కె సీతారామారావు



అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో ధరణి సమస్యలపై 20 ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు సంబంధించి 13 ఫిర్యాదులు, జిల్లా వ్యవసాయ శాఖకు సంబంధించి 3 ఫిర్యాదులు ,జిల్లా విద్యాశాఖకు సంబంధించి 2 ఫిర్యాదులు, ఏ డి ఎస్ ఎల్ ఆర్,ఎలక్ట్రిసిటీ, ఎల్ డి ఎం, డి డబ్ల్యు ఓ, ఐటీడీఏ శాఖలకు సంబంధించి ఒక్కొక్క ఫిర్యాదులు అందాయి.

## రవికుమార్ సార్.! మీరు ఆదర్శం..

**కొత్త ఉపాధ్యాయునికి జేఎంఎం ఘన సన్మానం..**

**( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు అక్టోబర్ 14:** రవికుమార్ సార్ మీరు మాకు ఆదర్శం..ఎన్ని అవాంతరాలు ఎదురైనా పట్టు వదలని విక్రమార్కుడిలా చదువుకొని ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారంటూ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని నైనాల గ్రామానికి చెందిన బొడ్డు రవికుమార్ సార్ ను ఘనంగా సన్మానించారు.ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో తెలుగు పండిట్ గా ఎంపికైన రవికుమార్ ను జాతీయ మాల మహానాడు నైనాల గ్రామ అధ్యక్షులు బొడ్డు రమేష్ ఆధ్వర్యంలో మాల కాలనీలో దుశాల్వ తో ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం రవికుమార్ మాట్లాడుతూ..టీచర్ కావాలనే స్వప్నం నెరవేరినందుకు సంతోషంగా ఉందన్నారు.మా తండ్రిగారైన రిటైర్డ్ హెచ్ఎం బొడ్డు వెంకటయ్య ను ఆదర్శంగా తీసుకొని చదువుకున్నానని తెలిపారు.సహకరించిన ప్రతి ఒక్కరిని మర్చిపోనన్నారు. సన్మానించిన వారిలో జేఎంఎం నాయకులు



మయ్య వీరయ్య బొడ్డు నాగయ్య మయ్య సాయిలు సిలువేరు శ్రీనివాస్ బొడ్డు సహదేవుడు పూర్ణచందర్ సురేష్ నవనీత్ మయ్య నాగరాజు ప్రశాంత్ రాజ్ కుమార్ పీర్నాక ఉమా మమత తదితరులు ఉన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ రైస్ పట్టివేత

**కామారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 14.**పాల్వంచ మండల కేంద్రంలో అక్రమంగా ఒక షట్టర్లో పిడిఎస్ రైస్ నిల్వ ఉంచారని సమాచారం మేరకు వెళ్లి తనిఖీలు నిర్వహించగా నంగు నూరు శ్రీనివాస్ అనే వ్యక్తి అక్రమంగా నిల్వ ఉంచిన 11 క్వింటాళ్ల 10 కిలోల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై అనిల్ తెలిపారు.



## ప్రజావాణిలో ఎస్పీ కార్యాలయానికి 14 ఫిర్యాదులు

**నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 14 :-** నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 14 ఫిర్యాదులు అందాయి అని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. వాటిలో భూతగాతకు సంబంధించిన పది ఫిర్యాదులు ,
తగు న్యాయం కోసం మూడు ఫిర్యాదులు, భార్యాభర్తలకు సంబంధించిన ఒక ఫిర్యాదు అందిందని ఆయన వెల్లడించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచిన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ , వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధికరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

## -జిల్లాలో 4 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు
## - జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 :** పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో భాగంగా జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం లో 01 పోలింగ్ కేంద్రం, హుజూర్ నగర్ నియోజకవర్గం లో 3 నూతన పోలింగ్ కేంద్రాలు మొత్తం 4 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలమేరకు ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. 89-హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా నూతనంగా మేళ్లచెర్వు మండలం దుబ్బాతండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కోరకు, చింతలపాలెం మండలం వజీనేపల్లి లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కోరకు, గరిడేపల్లి మండలం లో చిన్న గారకుంట తండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని అలాగే రెండు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు చేయటం కోరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతూాందనిద తెలిపారు. 90-కోదాడ అసెంబ్లీ నియోజకవర్గం లో గతం లో ఉన్న 296 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి నూతన, మార్పులు చేర్పులు జరగలేదని అన్నారు. 91-సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో ఉన్న 271 పోలింగ్ కేంద్రాలలో నాలుగు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు కోరకు అలాగే 2 పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పులు కొరకు ప్రపోజల్పంపడంజరిందన్నారు. 96-తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉండగా మద్దిరాల మండలం గుట్టకాని తండా లో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు కొరకు, ఒక పోలింగ్ కేంద్రం లోకేషన్ మార్పు చేయటం కొరకు ప్రతిపాదనలు పంపడంజరిగిందన్నారు. 1 జనవరి 2025 నాటికీ 18 ఏండ్లు వయస్సు నిండే వారు నూతన ఓటు కి దరఖాస్తు చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలని అధికారులకు, రాజకీయ పార్టీ ప్రతినిధులకి అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ లు శ్రీనివాస్



లు, వేణు మాధవ్, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాస రాజు, సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కోదాడ తహసీల్దార్ వాజీద్, హుజూర్ నగర్ తహసీల్దార్ నాగేందర్ , తుంగతుర్తి తహసీల్దార్ దయానందం ,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బి ఆర్ ఎస్ ప్రతినిధి సత్యనారాయణ, బి జే పి నుండి హబీద్, బి ఎస్ పి నుండి స్టాలిన్, వై ఎస్ ఆర్ సి పి నుండి రమేష్, ఎలక్షన్ డి టి వేణు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవ్వగుడలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



**తెలంగాణ దినపత్రిక, శంషాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 14**..శంషాబాద్ మండలంలోని కవగుడ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు సంధర్భంగా కవ్వ గూడ గ్రామం లో తొమ్మిది రోజుల పూజలందుకున్న అమ్మవారి నిమజ్జనం లో ఎంతో ప్రత్యేకమైన చీరల వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో కవ్వ గూడ మాజీ ఎంపీటీసీ రొడ్డ నగేష్ కుమారుడు రొడ్డ క్రాంతి కుమార్ 12000 పన్నెండు వేల రూపాయలకి తన కుటుంబం కైసవం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, డిప్యూటీ సర్పంచ్ పద్మావతి సుదర్శన్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కి వినతి పత్రం

## సేవాలాల్ సేన జాతీయ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్, ధరావత్ ప్రేమ్చంద్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి తెలంగాణ పత్రిక అక్టోబర్ 14**కొత్తగూడెం : నిన్న సోమవారం జరగవలసిన ఎస్పీ ఆఫీసు ముట్టడి నీ, విరమించుకొని ఎస్పీ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, భూక్యా సాగర్ నాయక్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, సాగర్ నాయక్ భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏదైతే భూక్య సాగర్ నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీ యాక్ట్ కేసు పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార



ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడు రమేష్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపవట్ సీతారాం నాయక్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరం సోత్ పవన్ కళ్యాణ్ నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక గ్రంథాలయం ప్రారంభం





**మేడిపల్లి, భీమారం. అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక (గ్రంథాలయం) గ్రామం నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికైన సంపతి రాజ్ కుమార్, గౌరీ అనుప్రియ, దొడ్డి రవీనా, సందెల గణేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. దాతల సహకారంతో మనఊరు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలతో అందుబాటులోకి రావడంతో రాబోయే రోజులలో మరింత మంది ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి తోడ్పడుతుందని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గ్రామం నుండి వివిధ రంగాలలో ఉద్యోగాలు చేస్తున్న వారిని సత్కరించడం జరిగింది. అలాగే నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆనంద్, మన ఊరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెల్మ నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ సమత, మాజీ ఎంపీటీసీ నాయిని మమత రవి, కార్యదర్శి ప్రవీణ్, గ్రామంలోని అన్ని యూత్ ల సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 14**:రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డీ కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది మానవజాతి మనుగడకు మూలం చెట్లు పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారు చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ ఇంటి ముందర పెంచుకోవాలని ప్లాస్టిక్ కవర్లను వాడకం ఆరోగ్యానికి హానికరమని బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని మన సిరిసిల్లా జిల్లా నుండి తరిమి వేయాలని అలాగే వర్షకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని తగుజాగ్రతలు తీసుకోవాలని మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగాఉంచుకోవాలని స్వచ్ఛత పాటించి ఈగలు దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,




ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం స్వచ్ఛ ధనం పై గ్రామ ప్రజలకు పాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్య క్రమములో సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి, కళాకారులు శ్రీరాముల రామచంద్రం ,గడ్డం శ్రీనివాస్ ,గుగ్గిల్ల పర్శ రాములు ,వంతడుపుల గణేశ్ ,పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# కట్లకుంట గ్రామ మంత్రగాళ్లు తస్మాత్ జాగ్రత్త...?

## మంత్ర గాళ్లను ఒక్కొక్కరిని చంపబోతున్నాం ...?

**మేడిపల్లి, భీమారం. అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక)** మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని సాకలి అయిలమ్మ విగ్రహం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు వాల్ పోస్టర్ ను అతికించడం జరిగింది. ఆ వాల్ పోస్టర్ లోని సారాంశం ఇలా ఉంది. గ్రామ మంత్రగాళ్లు తస్మాత్ జాగ్రత్త...మా సంస్థకు అందిన అనేక ఫిర్యాదుల ఆధారంగా మంత్రగాళ్లను ఒక్కొక్కరిని చంపబోతున్నాం.ఆ పని గచ్చునూతి దగ్గర ఉన్న ఇద్దరి మంత్రగాళ్లతో మొదలుపెడతాము. ఆ తరువాత గుండ్ల వాడ కట్టు, గొలోల్ల వాడ కట్టు, గౌండ్లోల్లు, పాల కేంద్రం చుట్టూ పక్కల మరియు మాల మాదిగల వాడ కట్టులో వున్న మంత్రగాళ్లు అందరినీ చంపుతాం.. ఎవరిని ఎప్పుడు ఎలా చంపుతామో మాకే తెలియదు.గ్రామ ప్రజలకు మనవి ఇప్పటి వరకు మీరు చూస్తూ ఎలా వున్నారో అలాగే వుండండి అలా కాకుండా మంత్ర గాళ్ళకు


గ్రామ మంత్ర గాళ్లక తస్మాత్ జాగ్రత్త... మా సంస్థ కు అందిన అనేక ఫిర్యాదుల ఆధారంగా మంత్ర గాళ్లను ఒక్కొక్కరిని చంపబోతున్నం.
ఆ పని గచ్చు నూతి దగ్గర ఉన్న ఇద్దరి మంత్ర గాల్ల తో మొదలుపెడతాము ఆ తరువాత గుండ్ల వాడ కట్టు, గొలొల్ల వాడ కట్టు, గౌండ్లోల్లు, పాల కేంద్రం చుట్టూ పక్కల మరియు మాల మాదిగల వాడ కట్టులో వున్న మంత్రగాళ్లు అందరినీ చంపుతం.. ఎవరు ఎప్పుడు ఎలా చేస్తారో మాకే తెలియదు.

గ్రామ ప్రజలకు మనవి ఇప్పటి వరకు మీరు చూస్తూ ఎలా వున్నారో అలాగే వుండండి అలా కాకుండా మంత్ర గాళ్ళకు సపోర్ట్ చేశారో మీకు కూడా ప్రాణ పాయం వుండొచ్చు. అనేక మంది అనేక బాధలు పడుతూనే వున్నారు ఈ మంత్ర గాల్లా వల్ల.

ఇట్లు
ప్రజల మంచి కోరే సంస్థ

సపోర్ట్ చేశారో మీకు కూడా ప్రాణ పాయం వుండొచ్చు. అనేక మంది అనేక బాధలు పడుతూనే వున్నారు ఈ మంత్ర గాల్లా వల్ల.ఇట్లు ప్రజల మంచి కోరే సంస్థ

# పెద్ద కొత్త పల్లి మండల కేంద్రం లో వాలీ బాల్ టౌర్ణ మెంట్ ను ప్రారంభించిన

## -డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) పెద్దకోత్తపల్లి అక్టోబర్ 14 :-** పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన తాల్లా సాయి బాబుస్మార కార్థం పెద్దకొత్త పల్లి గ్రామంలో వారి స్నేహితులు నిర్వహిస్తున్న గ్రామ స్థాయి వాలీ బాల్ టౌర్ణ మెంట్ ను నేడు కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా నిర్వాహకులకు బహుమతులకు సంబంధించిన నగదును అందజేసి వారు మాట్లాడారు క్రీడలు మానసిక ఒత్తిడి ని దూరం చేసి ఉల్లాసాన్ని కలిగించి మీలో ఉన్న క్రీడా నైపుణ్యాలు బయటకు వస్తాయి క్రీడాకారులు కూడా క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని క్రీడాకారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో టౌర్ణ మెంట్ నిర్వాహకులు పెద్ద కొత్త పల్లి గ్రామ యువకులు పాల్గొన్నారు.





# సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నన్ కు తైక్వాండో లో బ్లాక్ బెల్ట్

**వేములవాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 14**:రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల పట్టణంలోని సోమవారం రోజున హైదరాబాద్ లో జరన టైక్వాండో కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో వేములవాడకు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నన్ ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్టు ను కైవసం చేసుకొని,టైక్వాండో కరాటే అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ కు బ్లాక్ బెల్టును అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ గత 30




సంవత్సరాల నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మాస్టర్ మన్నన్ వందలాదిమంది బాల బాలికలకు శిక్షణ ఇస్తూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి , ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో మెడల్స్ సాధిస్తున్నారని కొనియాడారు. తైక్వాండో కరాటే క్రీడాను జిల్లాలో బలోపేతం చేస్తానని కృషి చేస్తానని అన్నారు. ప్రతిరోజు వేములవాడలో సినారె కళామందిర్ లో సాయంత్రం 5.30 గంటలకు కరాటే, టైక్వాండో శిక్షణ ఇస్తున్నట్టు ఆయన తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, వైస్ చెర్మన్ డైరెక్టర్స్ కు సన్మానం

**ధర్మపురి తెలంగాణ పత్రిక %ూషీ 14%**ధర్మపురి మండలంలో ఈరోజు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో చెర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ వైస్ చెర్మన్ సంఘాపు నరసింహులు డైరెక్టర్స్ మెరుగు పరుశురాం తొట్ల రాజన్న కు సన్మానం చేసిన నేరెళ్ల గోవిందపల్లె కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో నేరెళ్ల కాంగ్రెస్ అధ్యక్షులు కాసారపు బాల గౌడ్ గోవిందపల్లె అధ్యక్షులు పురాంశెట్టి మల్లేశం సింగల్ విండో వైస్ చెర్మన్ శేర్ల రాజేశం మాజీ ఎంపీటీసీ రాజరాపు రాజేశం మాజీ సర్పంచ్ పలిగిరి సత్యం నాయకులు రాజరాపు సత్తన్న మడిశెట్టి లక్ష్మణ్ పాదం శంకర్ నేరెళ్ల గోవిందపల్లె కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు





# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన మల్చలం లింగమయ్య శ్రేణులు



**తెలంగాణ దినపత్రిక, శంషాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 14**..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ ను సోమవారం నాడు నర్కుడ చౌదరిగుడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు మల్చలం లింగమయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలివెళ్లి గడ్డం శేఖర్ యాదవ్ కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో జరుపుకునే అతిపెద్ద పండుగ దసరా పండుగ ప్రజలందరి జీవితాలలో సుఖసంతోషాలు నింపాలని తన మనస్ఫూర్తిగా



కోరుకుంటున్నా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌదరిగుడ గ్రామానికి చెందిన మల్చలం లింగం అతని అనుచరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం...

## - ఎస్ ఎస్ సి .89-90 బ్యాచ్ మిత్ర బృందం

**కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 14. తెలంగాణ దిన పత్రిక.**కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన పురుషోత్తం శ్రీనివాస్ గౌడ్ గత కొద్ది రోజుల క్రితం తన వృత్తిలో భాగంగా ఈత చెట్టు గీయడానికి నిచ్చెన సహాయంతో ఎక్కే క్రమంలో చెట్టుపై నుంచి జారి కింద పడడంతో నడుము వెన్నెముక శస్త్ర చికిత్స జరగగా శ్రీనివాస్ గౌడ్ పరిస్థితి గమనించిన కలిసి చదువుకున్న మిత్రులు ఎస్ఎస్సి 89-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్ర బృందం అందరూ కలిసి తోచినంత జమ చేయరా12 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.



# శంషాబాద్ ఎమ్మార్వో ను కలిసిన పెద్దగోల్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ దిన పత్రిక , శంషాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14**రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన పలువురు నాయకులు సోమవారం నాడు ఉదయం శంషాబాద్ మండల ఎం.ఆర్.ఓ కే రవీందర్ దత్తు ని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అనేగౌని శ్రీధర్ గౌడ్,ఎం.బోజి రెడ్డి,అనేగౌని శ్రీకాంత్ గౌడ్,చర్ల బాయి చిరంజీవి,బి.శ్రీశైలం ముదిరాజ్,సి. శ్రీనివాస్,దేవేందర్,రాజశేఖర్ రెడ్డి,మధు ముదిరాజ్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ముధోల్ కాంగ్రెస్ లో కాక రేపుతున్న గ్రూపు రాజకీయాలు...

- కొత్తగా పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే వర్గీయులపై బగ్గుమంటున్న పాత క్యాడర్
- చిచ్చు పెడుతున్న ఇందిరమ్మ కమిటీలు
- పెత్తనం కోసం పాకులాడుతున్న విట్టల్ రెడ్డి వర్గం, సోషల్ మీడియా వేదికగా సవాళ్లు
- జీర్ణించుకోలేకపోతున్న నారాయణ పటేల్ వర్గం
- గతంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారిని పార్టీలో చేర్చుకోవటంతో మొదలైన వర్గ పోరు
- గోడ మీద పిల్లిలా విట్టల్ రెడ్డి వ్యవహార శైలి

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం తెలంగాణ పత్రిక :** ముధోల్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు కాక రేపుతుంది. గతంలో పార్టీ కి వెన్నుపోటు పొడిచిన వారిని మళ్ళీ పార్టీ లో చేర్చుకోవటంతో వర్గ పోరు మొదలైంది. కొత్తగా పార్టీలో చేరిన ఆ మాజీ ఎమ్మెల్యే పై పాత కాంగ్రెస్ క్యాడర్ ఎందుకంత బగ్గుమంటుందో తెలుసుకుందాం...రాష్ట్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న విట్టల్ రెడ్డి 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ ఆశించారు. పార్టీ టికెట్ కేటాయించక పోవటంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీ తరుపున పోటీ చేసి 183 ఓట్ల తేడాతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేణుగోపాల చారి చేతిలో ఓటమి చెందారు. అప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావటం తో తిరిగి వెంటనే కాంగ్రెస్లో చేరి మళ్ళీ మార్కెట్ కమిటీ పదవి చేపట్టారు. ఇక తెలంగాణ ఏర్పడిన అనంతరం నిర్వహించిన 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఒకే ఒక్క ఎమ్మెల్యే అభ్యర్థి గా విట్టల్ రెడ్డి నిలిచారు. అయితే అప్పుడు టీఆర్ఎస్ అధికారంలోకి రావటంతో విట్టల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి టీఆర్ఎస్లో చేరారు. ఇక 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీ చేసి మళ్ళీ విజయం సాధించారు. ఇలా పదేండ్ల పాటు అధికార ధర్పం అనుభవించినా నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయక ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్నారు. ఇక 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్(బీఆర్ఎస్ ) నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్ చేతిలో ఘోరంగా ఓటమి చెందారు. ఇదే సమయంలో రాష్టంలో బారాసా అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో బారాసా పార్టీలోని ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకులంతా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి భోస్లే నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం మొదలయింది. రోజు రోజుకు తన క్యాడర్ ను కోల్పోతున్న తరుణంలో చేసేది ఏమీ లేక విట్టల్ రెడ్డి సైతం లోకసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా విట్టల్ రెడ్డి గోడ మీద పిల్లిలా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి రాజకీయాలు చేస్తుండటంతో కష్ట కాలంలో పార్టీనే అంటి పెట్టుకుని ఉన్న నాయకులకు మింగుడు పడటం లేదనేది జగమెరిగిన సత్యం. నియోజక వర్గంలో ఈ కొత్త ఒరవడికి విట్టల్ రెడ్డి తెర లేపారు అనటంలో సందేహం లేదు. గుర్రుగా నారాయణ రావు పటేల్ వర్గం ఇక అప్పటి వరకూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న నియోజకవర్గ ఇంచార్జి నారాయణ రావు పటేల్ తో పాటు ఆయన వర్గీయులు కాంగ్రెస్ లో విట్టల్ రెడ్డి చేరికతో అసహనానికి లోనయ్యారు. గుర్రుగా ఉన్న పటేల్ వర్గీయులను జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క చొరువ తీసుకొని సర్ది చెప్పటంతో విట్టల్ రెడ్డి చేరికను వ్యతిరేకించకుండా మౌనంగా ఉన్నారు. చిచ్చు పెట్టిన ఇందిరమ్మ కమిటీలుఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలనీ నిర్ణంచటంతో నియోజక వర్గంలో ఒక్కసారిగా గ్రూపు రాజకీయాలు తెరలేచాయి. ఇందిరమ్మ కమిటీల్లో స్థానం కోసం మా వర్గం వారంటే మా వర్గం వారంటూ పోటీ నెలకొనటంతో రాజకీయం రసవత్తరంగా మారింది. పెత్తనం కోసం పాకులాట, సోషల్ మీడియాలో సవాళు ..ఇక పార్టీలో చేరిన కొన్నాళ్ళు స్థబ్దుగా ఉన్న విట్టల్ రెడ్డి ఇప్పుడు



పైరవీలు చేయటం మొదలు పెట్టటం ఆయన వర్గీయునిగా కొనసాగుతున్న లోకేశ్వరం మండలానికి చెందిన ఒక మాజీ ఎంపీటీసీ తన పెత్తనం కోసం వేరే గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీల విషయంలో జోక్యం చేసుకోవటంతో పటేల్ వర్గీయులు అగ్గి మీద గుగ్గిళం అవుతున్నారు. ఇలా కొత్తగా పార్టీలో చేరిన వారు పెత్తనం కోసం పాకులాడటంతో ముందు నుంచీ పార్టీలో ఉన్నవారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆగకుండా సోషల్ మీడియా వేదికగా ఒకరి పై ఒకరు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటూ గ్రూపు రాజకీయాలకు తెర లేపారు. ఇకనైనా అదిష్టానం కలగజేసుకొని ఈ గ్రూపు రాజకీయాలకు తెర దించుతుందో లేదో చూడాలి మరి.

# ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

## డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 14 :-** ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటుని ఆయన మరణానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ పేర్కొన్నారు.సోమవారం తాడూరు మండలం అంతారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కొమ్ము భరత్ మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా సేవలు అమోఘం అన్నారు. దళిత, గిరిజన, వికలాంగుల ఉద్యమాలకు, పౌర హక్కుల ఉద్యమాలకు అనేక రకాల సేవలు సాయిబాబా అందించారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా ఆయనపై ఉప చట్టం మోపి తొమ్మిది సంవత్సరాలు జైలుకు పంపి కనీసం ఆయన అనారోగ్యంలో ఉన్న వైద్య సేవలు అందించకుండా దారుణంగా వ్యవహరించడం జరిగిందన్నారు. కేంద్రం ఒత్తిడితో ఆయనను జైలు అధికారులు అనేక చిత్రహింసలు నరకయాతన గురి చేశారు కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వకుండా వైద్యం అందించకుండా హింసించారని అన్నారు. ఆయన 90 శాతం అంగవైకల్యంతో వీల్ చైర్ కి పరిమితమైన మానవత్వం లేకుండా కేంద్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది అన్నారు. ఆయన పశ్చిమగోదావరి జిల్లా అమలాపురంలో ఒక పేద కుటుంబంలో పుట్టి ప్రొఫెసర్ గా ఎదిగిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా అన్నారు. చిన్న వయసులోనే పోలియో సోకి 90 శాతం అంగవైకల్యంతో ఉన్న పట్టుదలతో చదివి ప్రొఫెసర్ గా ఎదిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జవహర్లాల్ యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ గా పని చేశారు. ప్రజా ఉద్యమాలకు కుల, మత విద్వేషాలకు వ్యతిరేకంగా పౌర హక్కుల కోసం అలాగే దళిత, గిరిజన, వికలాంగుల హక్కుల కోసం గొంతు విప్పిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా అని కొనియాడారు. మహారాష్ట్రలో ఉన్నప్పుడు అక్కడి ప్రభుత్వం కేంద్రం సహకారంతో ఉపాచట్టం కింద ఆయనను అరెస్టు చేసి నాగపూర్ లోని అండా సెల్లో వేసి కనీసం వైద్యం అందించాలని ఆరోగ్యం సహకరిస్తే లేదని పలుమార్లు ఆయన అర్జీ పెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదు. 9 సంవత్సరాల పాటు చేయని నేరానికి అర్బన్ నక్సలైట్ ముద్ర వేసి ఆయనను 3588 రోజులపాటు చిత్రహింసలకు గురి చేశారు. ఒక సందర్భంలో జైలు అధికారులు నేరం ఒప్పుకుంటావా లేదా చస్తావా అని బెదిరిస్తే ఆయన నేను చావు నిరాకరిస్తున్న అంటూ కవిత్వం రాసి ప్రజలపై, పోరాటాలపై ఉన్న నిబద్ధతను చాటుకున్నారు. 90 శాతం అంగవైకల్యం ఉన్న సాయిబాబాగాని మోడీ షా ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించి చిత్రహింసలకు గురిచేసింది అన్నారు. వేధింపుల వల్ల అనారోగ్యానికి గురయినాడని, ఆ చిత్రహింసతో ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చాయని. చివరకు సరైన సాక్షాదారాలు లేక సుప్రీంకోర్టు కేసు కొట్టి వేసి ఆయనను విడుదల చేయడం జరిగిందన్నాడు. చిత్రహింసల వల్ల, 90 శాతం అంగవైకల్యం ఉన్న అన్యాయంగా అరెస్టు చేసి కేంద్రం



ఆయనను చిత్రహింసలు చేయడం వల్లనే అనారోగ్యానికి గురై ఆయన హాస్పిటల్ లో చేరి చనిపోవడం ఉద్యమాలకు తీరని లోటని ఇది ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ హత్య కేంద్రమే ఆయన మరణానికి బాధ్యత వహించాలి. అని ఆయన డిమాండ్ చేశారు. ఆయన మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వాలు ఉద్యమకారులను మేధావులను జైల్లో వేస్తే ఉద్యమాలు ఆగవు సమస్యలకు పరిష్కారం చెబితేనే అది సరైన నిర్ణయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు కృష్ణయ్య, రాము, వెంకటయ్య, లక్ష్మణ్, అర్జున్, నాగరాజు, రాజు, గోపాల్, అనిల్, నాని, బాలయ్య, మాసన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహక బహుమతికి ఎంపికైన

# కొండపాక ఉన్నత పాఠశాల విద్యార్థి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 14, (తెలంగాణ పత్రిక): రెండు తెలుగు రాష్ట్రాలలో మాచిరాజు బాల సాహిత్య పీఠం వారు రెండు పిల్లలకు కథల పోటీలలో భాగంగా నిర్వహించిన పోటీలో కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి జి హర్షవర్ధన్ ప్రోత్సాహ బహుమతికి ఎంపికయ్యారు.



విజేతలకు ప్రకటించిన నగదు బహుమతితో పాటు, తెలుగు పిల్లల కథల పుస్తకం (రూ.400) రూపాయల బహుమతి, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో తేదీ. 03.11.2024 రోజున రవీంద్రభారతిలో నిర్వహించే సన్మాన కార్యక్రమంలో జి హర్షవర్ధన్ కు సన్మానం జరగనున్నది. ఈ విషయాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కొండపాక ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్, ఉపాధ్యాయులు హర్షవర్ధన్ ను అభినందిస్తూ ప్రోత్సహించారు.

# కాలువలో పడి వ్యక్తి మృతి



**మందమరి )టౌన్ సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)**కాల్వలో పడి మృతి చెందిన సంఘటన మందమర్రి పట్టణంలోని రెండో జూన్లో గల భాగ్యనగర్ కాలనీలో జరిగింది. సోమవారం స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం సిఐ ఎస్ఐ సిబ్బందితో వచ్చి పంచ నామ నిర్వహించారు. స్థానికులు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మార్త కుమారస్వామి, గా గుర్తించమని తెలిపారు. భాగ్యనగర్ కాలనీ అద్దెకు ఉంటున్నాడని తెలిపారు. ఆదివారం పండుగ సందర్భంగా మద్యం మత్తులో కాలువలో పడి మృతి చెంది ఉంటారని అనుమానాన్ని వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా స్పందించలేదని, మంచిర్యాల్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించామని తెలిపారు. ఇతనికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారని తెలిపారు.

# నిజామాబాద్ జిల్లాకు త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల...

- మ్యానిఫెస్టోలో లేని హామీలను కూడా అమలు చేస్తున్నాం
- అధికారంలోకి వచ్చిన పది నెలల్లో ఉద్యోగాలు భర్తీ చేసాం
- జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం
- టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ టౌన్ అక్టోబర్ 14 ( తెలంగాణ పత్రిక )**దసరా కానుకగా జిల్లాకు త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు.. మ్యానిఫెస్టోలో లేని హామీలను కూడా ఇస్తున్నామని అన్నారు. నీళ్ళు, నిధులు,నియామకాల కోసం యూపీయే తెలంగాణ ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50 వేల వరకు ఉద్యోగాలు కల్పించామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. రుణ మాఫీ విషయంలో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో బి అర్ ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత, కాంగ్రెస్ 9 నెలల్లో ఇచ్చిన రుణ మాఫీ ఎంత గమనించాలని సూచించారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విచ్చిన్నం చేసి ఇచ్చారని



పేర్కొన్నారు. అయినా అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.సోషల్ మీడియాని సోషల్ సెన్స్ లేకుండావాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చిఅబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ఇది తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బిఆర్ ఎస్ కు నష్టం జరుగుతుందని అన్నారు. జిల్లా పారిశ్రామిక అభివృద్ధి పై త్వరలో సిఎం తోచర్చిస్తామని తెలిపారు. ప్రాణహిత 20,21 వ ప్యాకేజీపనులు వేగవంతం చేయిస్తామని పేర్కొన్నారు.జిల్లాకు మెడికల్ కళాశాల ఆవశ్యకత ఉందన్నారు.జిల్లాలో మంచి స్టేడియం నిర్మాణానికి ప్రయత్నంచేస్తున్నామని తెలిపారు. బిజెపి, బి అర్ ఎస్ లు ప్రజలను మభ్యపెడుతున్నాయని అన్నారు.అర్ వో బి విషయం లో కేంద్రం నిర్లక్షంవ్యవహరిస్తుందని తెలిపారు. నిజామాబాద్ స్మార్ట్సిటీ రావల్సిన అవసరం ఉందని, ఎంపి అరవింద్ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. వీలైనంతత్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని తెలిపారు.బంగారు తెలంగాణను అప్పుల రాష్టంగా మార్చినఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అనిఅన్నారు. వారి పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసిందిశూన్యమని అన్నారు. తాము అధికారంలోకి వచ్చినపది నెలల్లో ఉద్యోగాలు భర్తీ చేసామని తెలిపారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ పార్టీ లక్ష్యంమని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, పిసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశవేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈరోజు వాలీబాల్ అసోసియేషన్

## నూతన కార్యవర్గ సమావేశం

**బోయినపల్లి(రాజన్న సిరిసిల్ల జిల్లా)తెలంగాణ పత్రిక:**ఉమ్మడి కరీంనగర్ జిల్లాజాయింట్ సెక్రటరీగా నర్సింగాపూర్ గ్రామనికి చెందిన లాల్ చంద్రయ్య(చందు) ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో కన్న రమేష్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు,ఉమ్మడి



కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు అసంపల్లి శ్రీనివాస్,కరీంనగర్ జిల్లాఅధ్యక్షులు పడాల అజయ్ గౌడ్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుతిరుమల రావు,మరియు కస్తూరి లక్ష్మారెడ్డి హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ చైర్మన్ పాల్గొన్నారు

# రోడ్డుపై ధాన్యం ఆరబోసిన యజమాని పై కేసు నమోదు:సిరిసిల్ల పట్టణ సి.ఐ కృష్ణ

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 14:**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సి.ఐ మాట్లాడుతూ....సిరిసిల్ల పట్టణంలోని వెంకటాపూర్ నుండి రగుడు వరకు గల బైపాస్ రోడ్డుపై రైతులు వరి ధాన్యం కుప్పలను పోయడం వలన బైపాస్ రోడ్డు వెంట వెళ్ళు వాహనదారులు ఇబ్బందులకుగురవుతున్నాయని,నిన్నటి రోజున రాత్రి సమయంలో వేముల రాజశేఖర్ %ం/శీ% గణేష్,27 సంవత్సరాలు %తీ/శీ% చంద్రంపేట అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై పెద్దూరు నుండి బైపాస్ రోడ్డుపై చంద్రంపేటకు వస్తుండగా పెద్ద బోనాల చిన్న బోనాల మధ్యలో బైపాస్ రోడ్డుపై పోసిన వరిధాన్యం కుప్పను ఢీకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని అతని అన్న వేముల రమేశ్ ఫిర్యాదు మేరకు రోడ్డుపై వరి ధాన్యము కుప్పం పోసిన సరుగు భాస్కర్ %ం/శీ% రాజయ్య %తీ/శీ% చిన్న బోనాల అనునతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.కొందరు పండించిన ధాన్యాన్ని రోడ్లపై పోసి నూర్పిడి చేయడం,ఆరబెట్టుకోవడం వంటివి చేస్తుంటారు.అయితే నిత్యం వాహనాలు తిరిగే రోడ్లపై ధాన్యాన్ని నూర్పిడిచేయడం వల్ల రాత్రి సమయాల్లో వాటిని గ్రహించలేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి, కాబట్టి రైతులేవ్వరు రోడ్డుపై వరి ధాన్యాన్ని అరోబోసి ప్రమాదాలకు



కారణం కావద్దని కోరారు.రోడ్డుపై ఆరబెట్టినా ధాన్యం కారణంగా ప్రమాధాలు జరిగి వాహనదారులు మరణించిన,గాయపడిన అట్టి యజమాని పై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# గీత కార్మికులకు "కాటమయ్య రక్షణ కవచాలు" అందచేసిన ఎమ్మెల్యే...

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం తెలంగాణ పత్రిక:** సోమవారం లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు వారి సంక్షేమ నిమిత్తం కాటమయ్య రక్షణ కవచం(సేఫ్టీ కిట్స్) అందిస్తుండటంతో అర్హులైన గీత కార్మికులకు స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక మంది కల్లు గీత కార్మికులు చెట్ల పై నుంచి జారిపడి మృత్యువాత పడుతున్నారు. చాలా మంది వికలాంగులు అవుతున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కాటమయ్య రక్షణ కవచం రూపొందించినట్లు చెప్పారు. ఈ కవచం ధరించడం వలన ప్రమాదవశాత్తు గీత కార్మికులు చెట్టు పై నుండి జారిన క్రింద పడే అవకాశం ఉండదనీ,ప్రాణ హాని కూడా ఉండదన్నారు. ఈ కిట్లు గీత కార్మికులకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని అన్నారు. వీటిని ధరించి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో బీసీ వెల్ఫేర్,



ఆబ్కారీ శాఖా అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# ఆందోళనలో పత్తిరైతులు

**తుంగతుర్తి : అక్టోబర్ 14.( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి :** నాగారం మండలంలోని పనిగిరి గ్రామంలో పత్తి చేనులు వరుస వర్షాలతో చేనులోనే కారిపోతున్న పత్తిభూమిలో తేమ అధికమై ఎర్రబారుతున్న చేళ్లు నాగారం : రైతులు ఆరుగాలం కష్టించి సాగుచేసిన పత్తిపంటలు తీర చేతికొస్తున్న సమయంలో వరుసగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పత్తి ఇప్పుడిప్పుడే ఎరుతుండటంతో వర్షాలకు పత్తి తడిసి నల్లభారీ చేనులోనే కారిపోతుంది. గత ఏడాది పత్తిసాగు మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈ ఏడాదికూడా రైతులు అధిక సంఖ్యలో పత్తిసాగుకే మొగ్గు చూపారు. కానీ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో పత్తి సాగుచేసిన రైతుల పరిస్థితి మూలిగేనక్కపై తాటిపండు పడ్డ చందంగా మారింది. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో పత్తి చేళ్లు దెబ్బతిని పత్తి పూత, కాయ రాలిపోతుంది. దీనికిదిగుబడి కష్టమే...వేల రూపాయాలు పెట్టుబడిపెట్టి సాగుచేస్తున్న పత్తి పంటలు పెట్టుబడి సైతం వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి విత్తినప్పటి నుంచి చేనులో కలుపు, పండి, ఎరువులు, మందులు పిచికారి చేయడం తదితర వాటికి ఒక్కో రైతు ఎకరాకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఇదిలా ఉంటే కౌలు రైతులు ఎకరాకు కౌలు రూ.15వేల నుంచి రూ.20వేల చొప్పున చెల్లించి పెట్టుబడులు పెట్టారు. దీంతో వారికి ఎకరాకు రూ.45వేల వరకు ఖర్చయింది. పత్తిసాగులో సహాజంగా ఎర్రనేలల్లో అయితే ఎకరాకు 8 నుంచి 10క్వింటాలు, నల్లరేగడి భూమిలో ఎకరాకు సుమారు 15 క్వింటాలు దిగుబడి వస్తుంది. వరుణుడి దెబ్బకు ఎకరాకు 5 క్వింటాల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. చిత్తలూరి రాములు, రైతు, ప నిగిరి ఈ ఏడాది పత్తి ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని నాలుగు ఎకరాల్లో పత్తిపంటను సాగుచేశాను. కానీ వరుసగా కురుస్తున్న వర్షాలతో పత్తిచేనులో నీరు నిలిచి సుమారు 2 ఎకరాల పత్తిపంట పూర్తిగా దెబ్బతింది. చేనులో నీరు నిలిచి ఉండటంతో పత్తిమొక్కలు ఎర్రబారి పూత, కాయలు(గూడ)రాలిపోతుందిసస్యరక్షణ చర్యలు చేపట్టాలి....కృష్ణకాంత్, మండల వ్యవసాయశాఖ అధికారి, నాగారం. వర్షాల కారణంగా పత్తిపంటలకు నష్టం వాటిల్లితుంది. రైతులు పత్తిచేళ్లల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పత్తిచేళ్లల్లో నీరు ఎక్కువగా నిలిచి ఉంటే చిన్న, చిన్న కాలువలు ఏర్పాటు చేసి నీటిని తొలగించాలి. పత్తిలో రసంపీల్చే పురుగులైన తెల్లదోమ, పచ్చదోవల నివారణకు వ్యవసాయశాఖ అధికారులు సలహాల, సూచనల మేరకు రైతులు మందులను పిచికారి చేసుకోవాలి.





## ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు



**బాన్సువాడ ఆర్ సి తెలంగాణ పత్రిక అక్టోబర్ 14**కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఈఎంఆర్ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108 వాహనాల నిర్వహణ యస్ సి ఎం హెడ్ సత్యనారాయణ బాన్సువాడలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఇందులో భాగంగా వాహనాల యొక్క పనితీరు మరియు సిబ్బంది రికార్డుల పరిశీలన చేయడం జరిగింది. ప్రజలకు నిరంతరంగా సేవలు అందించడానికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ రోజు 108,102,1962 ఎఫ్ హెచ్ ఎస్ వాహనాలను తనిఖీ చేశారు. కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ తిరుపతి 108 సిబ్బంది లక్ష్మణ్, నరేందర్ 102,1962,%ఖీఙూ% సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## తమ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి, మందమర్రి అక్టోబర్ 14:**–పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి లోని తమ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని, తమ భూమిని తమకే ఇప్పించాలని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన సేదం నరసయ్య, సేదం మల్లేష్ , సేదం లక్ష్మీ లు కోరారు. సోమవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఊరు మందమర్రి గ్రామంలోని సర్వే నెంబర్ 346లో 4 ఎకరాల భూమిని తమ తాతల నుండి తమకు వచ్చిందని, వారసత్వంగా వచ్చిన భూమిని ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి కబ్జా చేశారని, భూమి విషయమై పలుమార్లు భూమి వద్దకు వెళ్తే, తమపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై రెవెన్యూ, పోలీస్ అధికారులను సంప్రదించినప్పటికీ తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి పట్టా పూర్తిగా సేదం నరసయ్య, మల్లేష్, రాజ్ కుమార్ ల పైనే ఉన్నాయని తెలిపారు. 2013 నుండి కబ్జా అయిన భూమి కోసం ప్రయత్నిస్తున్నప్పుడు కబ్జాదారుడు తమరిని బెదిరిస్తున్నాడని, తమ వద్ద పట్టా పాస్ పుస్తకాలు ఉన్నప్పటికీ, ఎలాంటి



ఆధారాలు లేని వ్యక్తి కోర్టులో కేసు వేసి, మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు స్పందించి, ఎస్టి నాయక్ పోడు సామాజిక వర్గానికి చెందిన తమ భూమిని, ఓసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నుండి విడిపించి, తమకు న్యాయం చేసి, తమ భూమిని తమకే ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రకాష్, లక్ష్మీ నరసింహస్వామి, లక్ష్మణ్ ప్రసాద్, ఏదుల మల్లు, వంశీ, విష్ణు, రమాదేవి, మల్లక్క, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్కిల్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోండి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (తెలంగాణ పత్రిక):**–రాష్ట్ర ప్రభుత్వంచే స్థాపించబడిన నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసి), ఈజీఎంఎం సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువకులకు ఉచిత స్కిల్ శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఏసి అసిస్టెంట్ డైరెక్టర్ నాగేందర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లంబింగ్ శానిటేషన్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని, కోర్సుకు అవసరమయ్యే పుస్తకాలు, యూనిఫామ్, షూస్, హెల్మెట్, ట్రైనింగ్ కోర్స్ మెటీరియల్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కోర్సు పూర్తి చేసిన వారికి ఎన్ఏసి సర్టిఫికెట్ తో పాటు ప్రైవేటు కంపెనీలో ఉపాధి అవకాశం చూపించడం జరుగుతుందన్నారు. పదో తరగతి చదివి, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని శిక్షణ కేంద్రంలో అక్టోబర్ 16 నుండి మూడు నెలల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 8328507232, 8790414049 నెంబర్లను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అజయ్ యాదవ్

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అచ్చంపేట అక్టోబర్ 14 :-** అచ్చంపేట పట్టణంలో ఆదివారం రాత్రి రెండు ప్రమాదంలో గాయపడ్డ బద్దుల అజయ్ యాదవ్ విషయం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పూర్తి బాధ్యత తీసుకొని తన యొక్క కుమారుడు డాక్టర్ యశ్వంత్ కి ఫోన్ చేసి అజయ్ కి ఆక్సిడెంట్ జరిగిందని మనం పూర్తి బాధ్యత తీసుకుని ట్రీట్మెంట్ చేయించాలని తెలిపిన వెంటనే తండ్రికి తగ్గ తనయుడు ఉస్మానియా ఆసుపత్రిలో స్పెషల్ బెడ్ ఏర్పాటు చేసి విఐపి ట్రీట్మెంట్ చేయించి దగ్గరుండి ఎక్స్రేలు తీయించి రాత్రి 12 గంటల వరకు అజయ్ దగ్గర్నే ఉండి సొంత ఇంటి మనిషి లాగా చూసుకున్నారు. కష్టకాలంలో పనిచేసిన అజయ్ యాదవ్ ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన ఉందని తెలిపి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి పూర్తి బాధ్యత మీద వేసుకున్నా డాక్టర్ యశ్వంత్కి అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ తరపునతరపున మరియు అచ్చంపేట తాలూకా యాదవుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## అధికారుల పెత్తనం ఏమిటి- బిఎస్పీ





**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 14 :-** పేదల కులాన్ని అవమానిస్తూ అవహేళనగా మాట్లాడిన ఆంధ్ర ప్రాంతానికి చెందిన విద్యుత్ అధికారి నీ వెంటనే సస్పెండ్ చేయాలని నాగర్ కర్నూల్ బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ డిమాండ్ చేశారు. రోజు బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కరెంట్ డి ఈ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ మాట్లాడుతూ అవినీతి, ఆంధ్ర అధికారి ఐనా ఏయి గోపాల్ రెడ్డినీ వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఒక బాధ్యత యుతమైన ప్రభుత్వ అధికారి చందుబట్ల గ్రామానికి చెందిన కిష్టమ్మ కు సంబంధించిన కరెంట్ బిల్లు విషయంలో, పేదల కులాన్ని అవమానించేలా మాట్లాడటం తగదని హెచ్చరించారు. అది అతని వృత్తి ధర్మం కూడా కాదని అన్నారు. శాఖ పరమైన చర్యలు తీసుకోకపోతే డి.ఈ ఆఫీస్ ముందు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అట్లాగే అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ ఆంధ్రోళ్ల పాలన వొద్దు అనే తెలంగాణ తెచ్చుకుంటే, వచ్చిన తెలంగాణలో కూడా ఆంధ్ర ఉద్యోగుల పెత్తనం ఇంకా సాగడం దుర్మార్గమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆంధ్ర ఉద్యోగులను తెచ్చి నాగర్ కర్నూల్ లో నియమించుకున్నడనీ, ప్రస్తుత ఎమ్మెల్యే ఐనా ఆంధ్ర ఉద్యోగులను తిరిగి వెనక్కి పంపాలని కోరారు. తెలంగాణ వచ్చి 10 ఏండ్లు పూర్తి ఐనా సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కూడా వెనక్కి పంపుతున్నారని గుర్తు చేశారు. మధ్యాన్నం వేళలు అవుతున్న కరెంట్ ఆఫీస్ జిల్లా అధికారులైన ఏ డి ఈ .డి ఈ లు ఆఫీస్ కు రాకపోవడం శోచనీయం అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాల్లోనే ఇలాంటి పరిస్థితి ఉంటే, మిగిలిన జిల్లాల్లో పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తక్షణమే నాగర్ కర్నూల్ కరెంట్ ఏఈ నీ సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఇ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, అసెంబ్లీ కమిటీ నాయకులు మదుపు నాగేష్, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాల నాగులు, తిమ్మాజీపేట్ మండల అధ్యక్షులు రాజు, నాయకులు శేషు, గుడిపల్లి శ్రీకాంత్, విష్ణు, నాగరాజు లతో పాటు బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, బీవీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ లు పాల్గొన్నారు.

## అక్రమముగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్

### గిర్ధవార్ మంగళ కరుణాకర్

**కొడిమ్యాల ప్రతినిధి అక్టోబర్ 14. తెలంగాణ దిన పత్రిక.** కొడిమ్యాల మండల కేంద్రంలో 14-10-2024 వ రోజున ఉదయం సుమారు 10.30 గంటల ప్రాంతములో వంగల. కరుణాకర్, వృత్తి. గిర్దావర్, కొడిమ్యాల,ఎం ఆర్ ఓ.కార్యాలయం మరియు అతని సిబ్బంది కలిసి గ్రామ సర్వే చేయడానికి వెళ్ళుచుండగా, మార్గమధ్యములో కొడిమ్యాల శివారు కు చేరోకోగా, ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను అట్టి గిర్దావర్ ఆపి పట్టుకొని, ట్రాక్టర్ తో యుక్తముగా స్థానిక కొడిమ్యాల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,ఎస్. ఐ, కొడిమ్యాల కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించానైనది. అలాగే ఇకపై ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా ఇసుకను తరలిస్తున్నట్లయితే అట్టి వాహనములను సిజు చేసి సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తిసుకోబడును.

## అమ్మకానికి వన్య ప్రాణులు

వరంగల్,: తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అడవులు ఎక్కువ. ఈ అడవుల్లో అంతరించిపోతున్న జాతులకు చెందిన జంతువులు ఉన్నాయి. వాటిని వేటాడి.. కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందాలో రాజకీయ నాయకులు ఉండటం గమనార్హం.తెలంగాణలోని గోదావరి తీరం వెంట దట్టమైన అడవి ఉంది. ఆ ఆకుపచ్చని అడవులు జంతువుల ఆవాసానికి అనుకూలంగా ఉంటాయి. కానీ.. ఇటీవల వేటగాళ్లతో అడవి జంతువులకు ముప్పు తప్పట్లేదు. గుట్టుగా వాటిని వేటాడి గోళ్లు, మాంసం, చర్మంతో వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా.. వేట ఆగడం లేదు.వరంగల్ జిల్లాలో ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అడవుల్లో ఉండే అరుదైన జంతువులను.. ఏకంగా ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టారు. తాజాగా.. అలుగు (పాంగోలిన్)ను అమ్మేందుకు రెడీ అయ్యారు. కానీ.. వారికి చెక్ పెట్టారు. వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బోర్డు సభ్యులుపులి, చిరుతపులి, అలుగు, నక్షత్ర తాబేలు, రెండు తలల పాము, ఏనుగు దంతాలకు భారీగా డిమాండ్ ఉంటుంది. దీంతో ఈ జంతువులను వేటాడేందుకు ముఠాలు తిరుగుతున్నాయి. ఆ ముఠాకు ప్రత్యేకంగా ఓ వాట్సాప్ గ్రూప్ ఉంది. ఆ గ్రూపులో వారికి చిక్కిన అరుదైన జంతువు వివరాలను పోస్టు చేస్తారు. ఎంత ధరకు అమ్ముతారో చెబుతారు. కావాల్సిన వారు.. ముఠా దగ్గరకు వచ్చి.. డబ్బులు ఇచ్చి తీసుకెళ్తుంటారు. తాజాగా.. వరంగల్ జిల్లాకు చెందిన ఓ ముఠాకు.. అలుగు చిక్కింది. దాన్ని ఒకరు రూ.30 వేలకు కొన్నారు. అలుగు పొలుసులకు డిమాండ్ ఉండటంతో.. అది కాస్త చేతులు మారి రూ.3 లక్షల ధర పలికింది. ఈ విషయం చెన్నై కేంద్రంగా నడిచే వైల్డ్ లైఫ్ క్రైమ్ కంట్రోల్ బోర్డు గుర్తించింది. ఆ వాట్సాప్ గ్రూప్‌లో బ్యూరో సభ్యులు కొనుగోలుదారులుగా సంప్రదింపులు చేశారు. ఇద్దరు సభ్యులు ఆ నెంబర్ల ఆధారంగా చాట్ చేసుకుంటూ వరంగల్ వచ్చారు. భూపాలపల్లి, కాటారం ప్రాంతాలకు వెళ్లారు. అలుగును, ముగ్గురు నిందితులను పట్టుకున్నారు.పాంగోలిన్ అమ్మకానికి సంబంధించి.. ముగ్గురిని పట్టుకున్నారు. దీని వెనుక 8 మంది ఉన్నట్టు అనుమానిస్తున్నారు. భూపాలపల్లి, కాటారం, మహాముత్తారం మండలాలకు చెందిన వారు ఉన్నారని తెలుస్తోంది. వీరిలో ఓ రాజకీయ పార్టీ నేత కూడా ఉన్నారని సమాచారం.అలుగు వంటి అరుదైన వన్యప్రాణుల అమ్మకాలకు పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు తెలుస్తోంది. పురాతన వస్తువుల పేరిట దేశవ్యాప్త నెట్‌వర్క్‌తో ఓ వాట్సాప్ గ్రూపు నడుపుతున్నారు. ఇందులో భూపాలపల్లి జిల్లాకు చెందిన కొందరు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వారే అలుగు ఫొటోలను అప్‌లోడ్ చేసి అమ్మకానికి పెట్టినట్టు సమాచారం.

## మూడు రోజుల పోలీస్ కస్టడీకి తహసీల్దార్ వజ్రాల జయశ్రీ

### -తహసిల్దార్ జయశ్రీ , ధరణి ఆపరేటర్ జగదీష్ బెయిల్ పిటిషన్లు డిస్మిస్

**హుజూర్ నగర్. అక్టోబర్ 14( తెలంగాణ పత్రిక ప్రతినిధి):**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలో చోటు చేసుకున్న ప్రభుత్వ భూ కుంభకోణంలో గత హుజూర్ నగర్ తహసీల్దార్ వజ్రాల జయశ్రీ , ధరణి ఆపరేటర్ వత్సవాయి జగదీష్ ఇరువురు కలిసి 36.23 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర వ్యక్తుల పేర్లపై అక్రమంగా మార్పిడి చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడి , అట్టి భూములపై వచ్చిన రైతుబంధు సొమ్మును కాజేసిన కేసులో అక్టోబర్ 8న అరెస్టయి స్థానిక సబ్ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. స్థానిక పబ్లిక్ ప్రాసిక్యూటర్ షకీల్ అహ్మద్ అన్సారి తెలిపిన వివరాల ప్రకారం...తహశీల్దార్ జయశ్రీని తదుపరి విచారణకై పోలీస్ కస్టడీకి కోరుతూ స్థానిక సీఐ చరమందరాజు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి ఒకరోజు కస్టడీకి అనుమతించారని, హుజూర్ నగర్ న్యాయమూర్తి సెలవులో ఉన్నందున తిరిగి సోమవారం స్థానిక సీఐ చరమందరాజు తహశీల్దార్ ను మూడు రోజుల కస్టడీకి కి ఇవ్వమని కోరుతూ కోదాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం జయశ్రీని మూడు రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేశారు.కాగా జయశ్రీకి బెయిల్ మంజూరి చేయాలంటూ దాఖలైన బెయిల్ పిటిషన్ ను న్యాయమూర్తి కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## కాగిత రహిత సేవలకు శ్రీకారం



కొత్తగూడెం:పర్యావరణ హితానికి సింగరేణి పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఉపరితల గనుల కోసం అడవులను తొలగిస్తూ, భూగర్భంలో ఉత్పత్తిని వెలికితీస్తూ అనివార్యంగా పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తున్న ఆ సంస్థ.. మరోవైపు సాధ్యమైనంత మేర పచ్చదనం పెంపు, కాలుష్య నివా రణ చర్యలు చేపడుతోంది. మురుగు నీటిశుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసింది. పర్యావరణ హిత చర్యల్లో భాగంగా 'కాగిత రహిత సేవలకు' తాజా గా నాంది పలికింది. ఇందులో భాగంగా త్రీఇంక్లైన్‌లో ఏర్పాటైన ఏరియా జీఎం కార్యాలయంలో తొలిసారిగా ఈ సేవలను ప్రవేశపెట్టేందుకు నిర్ణయించింది. ప్రత్యేకంగా 'శాప్' తదితర సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధిపరుస్తున్న యాజమాన్యం ఉద్యోగులకు శిక్షణ ఇస్తోంది. కొత్తగూడెంలో రూ.2 కోట్లతో కొత్తగా ఏరియా జీఎం కార్యాలయం నిర్మించారు. ఏరియా పరిధిలోని అన్ని కార్యాలయాలు, గనులు దీనికి అనుసంధానమై ఉంటాయి. ఎలాంటి సమాచార లోపం లేకుండా పనులు కొనసాగించే ఉద్దేశంతో డిజిటలైజ్డ్ కార్యాలయంగా తీర్చిదిద్దుతున్నారు. ఉద్యోగుల హాజరు నుంచి జీఎం స్థాయి అధికారి వరకు జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇక ఆన్‌లైన్‌లో.. కాగితం ముక్కతో పని లేకుండా నిర్వహిస్తారు. దీంతో ఎక్కడేం జరుగు తుందో జీఎం కార్యాలయం నుంచి క్షణాల్లో పర్యవేక్షించే వెసులుబాటు ఏర్పడుతుంది. సమాచార జాప్యం, లోపం వంటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పలు మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాల్లో ఈ విధానాన్ని ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తోంది. సింగరేణిలో మాత్రం ఈ ఘనతను ఏరియా జీఎం కార్యాలయం తొలిసారి దక్కించుకోనుంది. మరికొద్ది రోజుల్లోనే ఈ కార్యాలయం అందుబాటులోకి రానుంది. కార్యాలయానికి వచ్చే ఉత్తర్వులు, సర్క్యులర్లు, నోట్ఫైల్స్ ఇక్కడి నుంచి ఇతర కార్యాలయాలు, అధికారులకు వెళ్లే ప్రతిపాదనలు, అభ్యర్థనలు వివిధ విభాగాలకు ఇకపై కాగితపు ఫైల్స్ రావు. టేబుల్స్‌పై దస్త్రాలు కనిపించవు. కేవలం ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతా యి.

## విద్యుత్ ప్రమాదంలో మేక మృతి

**చిన్నకోడూర్.అక్టోబర్.14.( తెలంగాణ పత్రిక).** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ఉన్న డైరెక్ట్ ఎర్తింగ్ పేస్ తో రైతుకు చెందిన మేక మృతి.వివరాల్లోకి వెళితే స్థానిక చిన్నకోడూరు మండలం అయిన. చిన్నకోడూరు కు చెందిన పేద రైతుకు చెందిన మేక ఎటువంటి ప్రమాద సూచికలు లేని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ ఘాతానికి గురై చామంతుల పోచయ్య కు చెందిన మేక మృతి ఆందోళనలో రైతు కుటుంబం ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురైన మేకకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించాలని వేడుకుంటున్న రైతు కుటుంబం.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి భవిష్యత్తులో ప్రాణ నష్టాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను వేడుకుంటున్న చిన్నకోడూరు ప్రజలు

